వాహోరీ పోరుకు తెర లేచింది. ఇప్పుడు దేశంలో అందరిదృష్టి కర్ణాటకపైనే. గతవారం ఎన్నికల సంఘం కన్నడ అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూలును ప్రకటించడంతో అన్ని పార్టీలు ఒక్కసారిగా కదనరంగంలోకి దుకాయి. అవి ఎదురు చూస్తున్నది కూడా ఇసి నుంచి రావలసిన ఆ ప్రకటన కోసమే. మే నెలలో కర్ణాటక ఎన్నికలు జరుగు తాయని బిజెపి అధిష్ఠానం పలు సందర్భాలలో అంటున్నప్పటికీ, ప్రధాని కర్ణాటక పర్యటనలు ఇటీవల ముమ్మరం చేసినప్పటికీ, కచ్చితమైన తేదీలు తెలియక పార్టీలు డోలాయమానంలో ఉన్నాయి. ఇప్పుడు ఇసి తాంబూలాలిచ్చేయడంతో ఇక తన్నుకోవలసిన అవసరం పార్టీలపై పడింది. అయితే బిజెపి తిరిగి అధికారంలోకి రాగలదా? లేక కాంగ్రెస్ అధికారాన్ని తన చేతుల్లోకి తీసుకోగలుగుతుందా? అన్నదే ప్రధాన ప్రశ్న. ఎన్ని పార్టీలు బరిలోకి దిగినా, ప్రధానమైన పోటీ ఈ రెండు పార్టీల మధ్యనే కనిపిస్తోంది. మరో ముఖ్యమైన పార్టీ జెడి(ఎస్) కూడా ఉన్నా, దాని ప్రభావం అంతంత మాత్రమేనని పరిశీలకులు అంటున్నారు. జెడిఎస్ నేత, మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామికి కూడా తిరిగి అధికారం చేపట్టాలనే కాంక్ష ఉన్నా, అందుకు ఉపయోగించే పరిస్థితులు ఆయనకు పరిమితంగానే కనిపిస్తున్నాయి. ఏదో మేజిక్ జరిగితేనే ఆయనను సిఎం పదవి వరించవచ్చు. ఏవిధంగానైనా అధికారం నిలబెట్టుకోవాలని బిజెపి ఎలాగైనా అధికారంలోకి రావాలని కాంగ్రెస్ అందుకే తమ పోరును ఉధృతం చేశాయి. ఎవరిది గెలుపు? ఈ ప్రశ్న సమాధానం చివరికి ఓటరు తీర్పుపైనే ఆధారపడి ఉన్నా, పార్టీల తీరును బట్టి ముందుగా కొంత అంచనా వేయవచ్చు. ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపికి దానిని నిలబెట్టుకోవలసిన అవసరం చాలా ఉంది. ఏ కారణంగానైనా విఫలమైతే, అతి త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు ముందు దక్షిణాదిని చేజార్చుకున్నట్లవుతుంది. దక్షిణాదిలో ఒక్క కర్ణాటకలోనే ఆ పార్టీ ప్రస్తుతం అధికారంలో ఉంది. మిగిలిన నాలుగు రాష్ట్రాలు, పుదుచ్చేరిలో బిజెపి పరిస్థితి అంతంత మాత్రమే. కుదిరితే కొన్ని సీట్లు పెంచుకోగలదు కానీ హఠాత్తుగా అధికారంలోకి వచ్చే అవకాశాలు మిగిలిన నాలుగు రాష్ట్రాలలో చాలా తక్కువ. ఈ పరిస్థితిలో కర్ణాటకలో అధికారాన్ని నిలబెట్టుకోవడం ఆపార్టీకి చాలా అవసరం. దక్షిణాదిలో ఎక్కడా అధికారంలో లేకపోతే, లోక్‌సభ ఎన్నికలపై దానిప్రభావం తప్పక పడుతుందనిపిస్తుంది. బసవరాజ్ బొమ్మయ్ నాయకత్వంలోని ప్రస్తుత బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేక పవనాలు బలంగానే వీస్తున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. రిజర్వేషన్ల విధానం విషయంలో బొమ్మయ్ ప్రభుత్వం ఇటీవల తీసుకొన్న కొన్ని చర్యల ప్రభావం కూడా అసెంబ్లీ ఎన్నికలపై పడుతుందనే చెప్పాలి.



కర్ణాటక

4శాతం ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేయడం, లింగాయత్, వక్కళిగలకు సమానంగా పంచడం ఇటీవల చాలా వివాదాస్పదమైంది.ఒబిసి కోటాలో ముస్లింలకు లభిస్తున్న నాలుగు శాతం రిజర్వేషన్లను రద్దుచేస్తూ ఓ పది రోజుల క్రితమే ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. ఆ నాలుగు శాతాన్ని బిజెపికి గట్టిఓటు బ్యాంకులైన లింగాయత్‌లు, వక్కళిగలకు సమానంగా పంచడంపై ప్రస్తుతం దుమారం చెలరేగుతోంది. మతప్రాతిపదికపై రిజర్వేషన్లు హేతుబద్ధం కాదనేవాదం సమంజసమే అయినా, ఎన్నికలు సమీపిస్తున్నవేళ తీసుకొన్న నిర్ణయం కావడంతో ఎన్నికలపై దాని ప్రభావం కూడా కనిపించే అవకాశం ఉంది.ముస్లింల నుంచి తీసివేసిన రిజర్వేషన్‌లను పంచడంతో వక్కళిగలకు 4 నుంచి 6 శాతానికి, లింగాయత్‌లకు 5నుంచి ఏడు శాతానికి రిజర్వేషన్లు పెరిగాయి. రాష్ట్రంలోని 224 అసెంబ్లీ సీట్లలో 100 సీట్లుపైగా లింగాయత్‌ల ప్రాబల్యం ఉండడంతో ఈ కొత్త రిజర్వేషన్ల విధానం బిజెపికి అనుకూలించ వచ్చని ఆ పార్టీనేతలు చెబు తున్నా, మిగిలిన వర్గాలలో ఉన్న అసంతృప్తి ప్రతి కూల ప్రభావం చూపవచ్చని భావిస్తున్నారు. ఈ రిజర్వేషన్ల విధానాన్ని తనకు అనుకూలంగా ఉపయోగించుకొనడానికి కాంగ్రెస్ అన్ని ప్రయత్నాలు ప్రారంభించింది. తాము అధికారంలోకి వస్తే రిజర్వేషన్ల పాతవిధానాన్ని పునరుద్ధరిస్తామంటూ కాంగ్రెస్ నేతలు ఇప్పటికే ప్రచారం ప్రారంభించారు. ప్రస్తుతం కాంగ్రెస్‌కు జాతీయ అధ్యక్షుడుగా ఉన్న మల్లికార్జున ఖర్గే సొంతరాష్ట్రం కర్ణాటక కావడంతో ఇక్కడ తమ పార్టీని గెలుపించుకోవలసిన బాధ్యత ఆయనపై ఎక్కువగా ఉందనే చెప్పాలి. ఎందుకంటే ఇక్కడ కాంగ్రెస్ ఈసారి అధికారంలోకి రాలేకపోతే, సార్వత్రిక ఎన్నికలలో దాని ప్రభావం తప్పకపడుతుంది. ప్రస్తుతం దక్షిణాదిలో కాంగ్రెస్ ఎక్కడా అధికారంలోలేదు. తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రలో కూడా పార్టీ పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది. ఏమాత్రమైనా అవకాశం ఉంటే అది కర్ణాటకలోనే. ఎన్నికల షెడ్యూలును ఇసి ప్రకటించడానికి ముందు కాంగ్రెస్ 124 మంది అభ్యర్థులతో తొలి జాబితాను ప్రకటించడాన్ని బట్టిచూస్తే విజయంపై ఆపార్టీ ఎటువంటి ఆశలతో ఉన్నదో అర్థమవుతుంది. ప్రస్తుత అసెంబ్లీలో కాంగ్రెస్‌కు 75సీట్లు ఉండగా, మరో ముఖ్యపార్టీ జెడిఎస్‌కు 28 మాత్రమేఉన్నాయి. ఆ పార్టీకి మైసూరు,మరికొన్ని ప్రాంతాలలో మాత్రమే ఆధిక్యత ఉండడంతో, అధికారంలోకి రావాలంటే బిజెపి, కాంగ్రెస్ కంటె చాలా ఎక్కువ కష్టపడవలసి ఉంటుంది. దేశంలో బలమైన ప్రత్యా మ్నాయంగా ఎదుగుతున్న ఆప్ కూడా కర్ణాటక బరిలోకి దిగుతుండడంతో పోటీ మరింత ఆసక్తిదాయకంగా మారుతుందనే అనిపిస్తుంది. అయితే బలా బాలాలు తేల్చుకోవాలని బరిలోకి దిగుతున్న పార్టీ బిజెపి, కాంగ్రెస్ కావడంతో ఓటర్లు ఎవరికి పట్టం కడతారో చూడాలి. ఆ రెండు పార్టీలకు ఈ ఎన్నికలు చావో, రేవో తేల్చుకోవలసిన పరిస్థితిని తెచ్చాయనే చెప్పాలి. ●

# 'లైంగిక'ఉచ్చులో డొనాల్డ్‌ట్రంప్!

**గన్ని మోహన్**

అమెరికా

అమెరికా ఆవిర్భవించిన 235 సంవత్సరాల చరిత్రలో మొదటిసారి ఒక మాజీ అధ్యక్షుడు లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. పైగా ఆయన ఈ కేసులో కోర్టుకు కూడా హాజరయ్యేంతగా ఆయనపై అభియోగాలు నమోదయ్యాయి. అమెరికా మాజీ అధ్యక్షుడు రిపబ్లికన్ నేత డొనాల్డ్‌ట్రంప్‌పై ఈ అభియోగాలు నమోదయ్యాయి. 2016 ఎన్నికల సమయంలో తనతో లైంగికవాంఛలు తీర్చుకున్న ట్రంప్ ఈ సమాచారం బయటపెట్టకుండా ఉండేందుకుగాను తనకు 1.30 లక్షల డాలర్లు చెల్లించారని ఆమె స్వీయకథనం వెలువరించడంతో ఈ వ్యవహారం ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. అంతే కాకుండా పోర్న్‌స్టార్‌తో ఒప్పందం కూడా ట్రంప్‌తరపు న్యాయవాదులు చేసుకున్నారని చెప్పిన ఆమె ఈ ఒప్పందాన్ని రద్దుచేయాలని కోరుతూ రెండేళ్లక్రితమే అమెరికా కోర్టులో దావావేసింది. అధ్యక్ష పదవిలో ఉండటంతో ఆనాడు కేసు నమోదు చేసిన దర్యాప్తు సంస్థలు విచారణచేపట్టాయి. విచారణకేవలం ఆయన చేసిన చెల్లింపులపైనే జరగడం గమనార్హం. స్టోమీ డేనియల్స్ అనే పోర్న్‌స్టార్ వేసిన ఈ దావా ఇపుడు ట్రంప్‌కు రానున్న అధ్యక్ష ఎన్నికల్లో ప్రతిబంధకంగా మారుతోంది. ఈసంబంధం బయటపడకుండా ఉండేందుకే తనతో అనైతిక ఒప్పందం చేసుకున్నారని ఆమె వాదిస్తోంది. ఈకేసుకు సంబంధించి ఇపుడు ట్రంప్ లొంగిపోతారా లేకఆయన్ను అరెస్టుచేస్తారా మరే విధంగా అయినా కోర్టు విచారణతో సరిపెడతారా అన్నది తేలాల్సి ఉంది. అధ్యక్షపదవిలో ఉండగానే రిపబ్లికన్ నేతగా రెండుసార్లు అభిశంసన తీర్మానం, యుఎస్ పార్లమెంటు భవనంపై దాడిఘటన అధ్యక్ష భవనం శ్వేతసౌధంలో ఉన్నపుడు కీలకమైన పత్రాలను ధ్వంసం చేసారన్న ఆరోపణలు మాజీ అధ్యక్షుడిపై ఉన్నాయి.ఈ కేసులో ట్రంప్ స్వయంగా లొంగిపోవాలనుకుంటే వెసులుబాటును కల్పించేందుకు మన్హట్టన్ జిల్లా అటార్నీ కూడా ఆయన తరపు న్యాయవాదులతో చర్చలు జరిపింది. మాజీ అధ్యక్షుడిని అరెస్టుచేయడానికి నిర్దిష్టమైన ప్రోటోకాల్ పాటిస్తారు. ఫ్లోరిడాలోని మార్‌ఎలాగో వద్ద ఉన్న తన ఇంటినుంచి ట్రంప్ న్యూయార్క్ సిటీకోర్టుకు రావాల్సి ఉంటుంది. ఆయన ఫోటోలు, వేలిముద్రలు తీసుకుంటారు. కేసు నమోదైతే జడ్జిని ఎంపికచేస్తారు. నిందితుడి విచారణ సమయం, ప్రయాణ ఆంక్షలు, బెయిల్ వంటివి తర్వాత వెల్లడిస్తారు. అయితే ట్రంప్‌గోప్యత కాపాడేందుకు ప్రైవేటు మార్గంలోకూడా కోర్టుకు హాజరయ్యే విధంగా అనుమతించవచ్చు. నిజంగా ట్రంప్ ఈ శృంగారంలో పాల్గొన్నారా లేక ఆయన్ను బ్లాక్‌మెయిల్‌చేసేందుకు ఈ పోర్న్‌స్టార్ ఇలా ప్రకటిస్తున్నదా అన్నది ఇపుడు నిర్ధారణ కావాల్సి ఉంది.



డొనాల్డ్‌ట్రంప్

ఫుల్ డిస్‌క్లోజర్‌పేరిట ఆమె రాసుకున్న స్వీయచరిత్రలోనే ఆమె ఈ విషయాలను స్పష్టంగా పొందుపరిచింది. 2006లో నెవాడా గోల్ఫ్ కోర్స్‌లో తాము కలుసుకున్నామని అక్కడే ఇరువురూ కలిసి ఒక పోర్న్‌స్టూడియో బూత్‌లో ఫోటోలకు ఫోజులిచ్చినట్లు కూడా ఆమె చెపుతోంది. ట్రంప్‌కి 60ఏళ్ల వయసులో 27ఏళ్ల తనతో శృంగారంలో పాల్గొన్నట్లు నిస్సిగ్గుగా వెల్లడించింది. ఈ ఆరోపణలన్నింటినీ ట్రంప్ కొట్టిపారేసారు. డెమొక్రాట్లు తనను అడ్డుకునేందుకే ఈ విధమైన దాడికి దిగారని, 2024 అధ్యక్ష ఎన్నికల్లో తనకు గెలుపు ఖాయం అన్న సమాచారంతోనే డెమొక్రాట్లు తనను అప్రతిష్టపాలుచేసి తద్వారా రాజకీయ లబ్ధిపొందేందుకు ఇలాంటి కార్యాచరణలకు దిగుతున్నారని కూడా ఆయన వెల్లడించారు. అయితే ఏది ఎలాఉన్నా ఇపుడు న్యాయస్థానమే ఆయన అభియోగాలపై విచారణ చేస్తున్నపుడు ఆయన ఇపుడు స్వయంగా కోర్టుకు హాజరుకావాల్సిన పరిస్థితి ఎదురవుతున్నది. అయితే ట్రంప్‌కు ఈ కేసుపరంగా రిపబ్లికన్ల నుంచి భారీమద్దతు లభిస్తోంది. ట్రంప్‌పై ఆరోపణలు చేసిన ఈమె అసలుపేరు స్టెఫానీ క్లిఫర్డ్. 1979లో లూసియానాలో జన్మించిన ఆమె అనేక అడల్ట్ సినిమాల్లో నటించింది. తర్వాత డైరెక్టర్, రచయితగా కూడా మారారు. అసలు ఈ పోర్న్‌స్టార్ ఎవరు ఆమెకు ట్రంప్‌తో ఉన్న సంబంధం ఏమిటి? నిజంగా కలయిక జరిగిందా?ఆనాటి ట్రంప్ సెక్యూరిటీ అధికారులకు ఈ సమాచారం తెలియదా? ఒకవేళ అభియోగాలు విచారణవరకూ వస్తేట్రంప్ అరెస్టు అయినపక్షంలో ఆయన రాజకీయభవిష్యత్తుపై చెరగని మచ్చపడుతుంది.సుప్రసిద్ధ వ్యాపార సామ్రాజ్యంనుంచి రాజకీయాల్లోకి ప్రవేశించి అమెరికాఫస్ట్ నినాదంతో అధికార పగ్గాలు చేపట్టిన ట్రంప్ తన హయాంలో వివాదాల మార్గంలోనే పయనించాల్సి వచ్చింది. ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్‌జాంగ్‌ఉన్‌తో మూడు పర్యాయాలుభేటీ కావడం అయినా చర్చలు సఫలం కాకపోవడం, అఫ్ఘానిస్థాన్ నుంచి సంకీర్ణ సేనలను ఉపసంహరింపచేయడం వంటి నిర్ణయాలు కొంత ఆయనకు చేటుతెచ్చాయి. ఆయన వ్యక్తిగత జీవితంలోకూడా ఈ పోర్న్‌స్టార్ ఆరోపణలు కొంత సమస్యలు తెచ్చాయన్నది నిర్వివాదాంశం. తనను మరోవారంలో అరెస్టు చేయవచ్చని స్వయంగా ట్రంప్ ప్రకటించిన అంశాన్ని ఇపుడు డెమొక్రాట్లు లేవనెత్తుతూ తన ప్రమేయంలేని పక్షంలో అరెస్టుకు భయం దేనికి అన్న కొత్తవాదం తెరపైకి తెచ్చారు. ఏనాడో 2006లో జరిగిందని చెపుతున్న ఈ సంఘటనను ఇపుడు కొత్తగా తెరపైకి తీసుకురావడం వెనుక రాజకీయ కుట్ర ఉందని,ఇది ఖచ్చితంగా డెమొక్రాట్లపనేనని చెపుతున్న రిపబ్లికన్లు ఇపుడు ట్రంప్‌ను ఈ కేసు నుంచి బయటపడేసే మార్గాలు అన్వేషించడంలో ఇపుడు తలమునకలవుతున్నారు. ట్రంప్ మాత్రం రాజకీయంగాను, న్యాయపరంగానూ పోరాడతామని చెపుతున్నారు. మొత్తంగా చూస్తే అమెరికా చరిత్రలో మొట్టమొదటిసారి ఒక మాజీ అధ్యక్షుడు లైంగిక ఆరోపణలపై కోర్టు విచారణ వరకూ వచ్చిన మొట్టమొదటి నేతగా డొనాల్డ్ ట్రంప్ నిలిచారన్నది నిర్వివాదాంశం. ●

# మహిళలపై హింసను అరికట్టడంలో సఖివన్‌స్టాప్ సెంటర్లు!



డాక్టర్ నీలం సంపత్

రెండువేల పన్నెండువ సంవత్సరంలో దేశ రాజధాని ఢిల్లీ మహానగరం నడిబొడ్డున జరిగిన నిర్భయపై జరిగిన సామూహిక లైంగిక దాడి, అమానవీయ హత్యను నిరసిస్తూ యావత్ దేశంలో నిరసనలు వెల్లువెత్తడంతోపాటు ప్రపంచ మీడియా సైతం సదరు హేయమైన గ్యాంగ్ రేప్‌పై తీవ్ర ఆందోళనను ప్రకటించింది. మహిళలపై మళ్లీ అలాంటి హేయమైన లైంగిక దాడులు, హింసతో ప్రపంచ వేదికపై దేశంలో మహిళలకు రక్షణలేదనే అపప్రథ నెదుర్కోవాల్సి రాకుండా ఉండడం కోసం కేంద్ర ప్రభుత్వం నిర్భయ చట్టాన్ని జారీ చేయడంతోపాటు మహిళలపై వివిధ రూపాల్లో జరుగుతున్న హింసను అరికట్టడానికి కృషి చేస్తున్న సంస్థలన్నింటినీ సఖి వన్ స్టాప్ సెంటర్ల ఏర్పాటు పేరుతో ఒకే గొడుగు కిందకు తెస్తూ తీసుకున్న నిర్ణయం అభినందనీయమే. నిజానికి నేషనల్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్,ఇందిరాగాంధీ మాతృత్వ సహాయోగ్ యోజనకు ఈ పథకం ఓ ఉపపథకంగా ఏర్పాటు చేయడం జరిగింది. సఖి ఓ.యస్.సిల నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వం 20 వేల కోట్ల రూపాయలతో నిర్భయ ఫండ్‌ని ఏర్పాటు చేయడం గమనార్హం.దేశంలో 29 రాష్ట్రాలు 8 కేంద్రపాలిత ప్రాంతాలలో 704ల సఖివన్ స్టాప్ సెంటర్ల ఏర్పాటు జరగగా మనరాష్ట్రంలో 33 సఖి సెంటర్ల ఏర్పాటు జరిగింది. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయి సామాజిక పరిశోధనా కేంద్రం హోదాలో దేశంలోని సఖి వన్‌స్టాప్ సెంటర్లన్నింటికీ మేధోభాగస్వామిగా టిఐఎస్ ఎంపిక అభినందనీయమే. తెలంగాణ రాష్ట్రమే కాదు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తోపాటు ఈ దేశంలోని అన్ని ప్రాంతాలలో వేళ్లూనుకున్న అనేక సామాజిక రుగ్మతలూ, సమస్యలను లోతుగా అధ్యయనంచేసి ప్రభావపూరితమైన పరిష్కారాల్ని సూచించిన ఘన చరిత్ర టిస్‌దే. ఈ సామాజిక అధ్యయన వేదిక ఓ ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థగా ఈ దేశంలో మహిళలపై వేధింపులు, గృహహింస, లైంగిక దాడులను అరికట్టి మహిళాలోకానికి ఓ శాంతియుతమైన జీవితాన్ని ప్రసాదించడం కోసం సమీకృత కృషిని చేపట్టబోయే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మహిళా శిశుసంక్షేమ, అభివృద్ధి మంత్రిత్వశాఖలు, స్థానిక యన్.జి.ఓ.ల చర్యలను సమన్వయం చేస్తూ కార్యాచరణ ప్రణాళికను రూపొందించడంతోపాటు దాని అమలుకు అవసరమైన విధానాల పరికల్పనతో ఓ చుక్కాని లాగా పనిచేస్తుంది.విధానాలు, ప్రణాళిక ఎంత గొప్పవైనా క్షేత్రస్థాయిలో వాటిని అమలు పరిచే సిబ్బంది ఎంపికతోపాటు వారి అర్హతలూ,నైపుణ్యాలే కాదు అంకితభావంతో కూడిన వారి విధినిర్వహణపైనేఆశించిన ఫలితాలు సాధించడానికి వీలుంటుందనే సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు.భారతశిషుసంక్షేమ, అభివృద్ధి మంత్రిత్వశాఖ మార్గదర్శకాలనుసరించి నిర్భయ ఫండ్ నిధులతో తెలంగాణ రాష్ట్రంలో 33జిల్లాల్లో ఆయా జిల్లాల కలెక్టర్లు ఛైర్మన్‌లుగా జిల్లాల మహిళా శిషుసంక్షేమ అభివృద్ధి అధికారులతో సమన్వయంతో సఖిసెంటర్లలో ఉద్యోగుల నియామకం, నిర్వహణ కోసం యన్.జి.ఓల ఎంపిక జరుగుతోంది. నేడు మెజారిటీ యన్.జి.ఓలు వ్యాపారసంస్థలుగా వ్యవహరిస్తున్నాయనే ఆరోపణల నేపథ్యంలో సేవాభావంతో పనిచేస్తున్న యన్.జి.ఓలను గుర్తించి వాటికి సఖి సెంటర్లను అప్పగించాల్సిన అవసరం ఎంతైనాఉంది.రాష్ట్రంలో మహిళల రక్షణకోసం పనిచేస్తున్న ఉమెన్‌హెల్ప్‌లైన్స్, హెల్ప్‌డెస్క్‌లు, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ వింగ్‌లు, ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, జిల్లాల న్యాయసేవా అధికార సంస్థలు సఖి వన్‌స్టాప్ సెంటర్లే వేదికగా సింగిల్ విండోగా ఏర్పడి మహిళలు, బాలికలను వివిధ రకాల హింసల బారినుండి కాపాడడం కోసం కృషి చేస్తాయి. అందులో భాగంగా గృహహింసకు, లైంగిక దాడులకు, వేధింపులకూ గురవుతున్న బాధిత మహిళలు, బాలికలకు తక్షణ అత్యవసర సహాయాన్ని అందించడంతోపాటు వైద్యసహాయాన్ని సమకూర్చడం,అవసరమైతే యఫ్.ఐ.ఆర్ నమోదుతో పోలీసుశాఖ తోడ్పాటుకు కృషి చేయడం ఒక ఎత్తైతే సైకో సోషల్ కౌన్సిలింగ్ ద్వారా మహిళలపై వేధింపుల సమస్యలను పరిష్కరించడమే పరమావధిగా ముందుకు సాగడం. ఇది వీలు కానప్పుడు న్యాయస్థానాలను ఆశ్రయించడానికి అవసర





మైన ఉచిత న్యాయసహాయాన్ని అందించడంకూడా సఖి సెంటర్ల బాధ్యతగానే ప్రకటించడం గమనార్హం.చివరిగా ఈ ప్రక్రియ సాగుతున్న కాలంలో బాధితులకు అవసరమైతే సెంటర్లో పూర్తి భద్రతతో అన్నిసౌకర్యాలతో ఆశ్రయాన్ని కల్పించడం విధానంలోభాగమే. పురుషులతోసహా మహిళలకు సమానమైన హోదాతో జీవించే హక్కుని ప్రసాదించి రాజ్యాంగ నిబంధనలకు తిలోదకాలిస్తూ మనుధర్మస్మృతి పునాదులపై నిర్మించబడ్డ పురుషాధిక్య సమాజం మహిళలను ఇంకా పిల్లలనుకనే యంత్రాలుగా,వంటింటి కుందేళ్లుగా, ద్వితీయ శ్రేణి పౌరులుగా పరిగణిస్తూ వారిపై అనేకరకాల హింసలకు, లైంగికదాడులకు, పాల్పడుతున్న నేపథ్యంలో ఇంటా, బయటా బాలికలు,మహిళలు అనేక రకాల వేధింపులు, హింసకు గురవుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది.కుటుంబంలో పురుషులే రాక్షసులుగా మారి బాలికలు, మహిళలపై లైంగికదాడులకు పాల్పడుతున్న వైనం కంచే చేను మేస్తే కాపాడే వారెవరుంటారనే సామెతను గుర్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో సింగిల్ విండోగా మారిన సఖివన్ స్టాప్ సెంటర్లద్వారా తమకు ఆశించిన న్యాయం లభిస్తుందని బాధిత మహిళాలోకం కోటి ఆశలతో ఎదురుచూస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో సఖిసెంటర్ల పనితీరుని విశ్లేషించినప్పుడు ఆయా సెంటర్లలో యన్.జి.ఓల ఎంపికతోపాటు అందులో పనిచేసే సిబ్బంది నియామకాల్లో రాజకీయ ఒత్తిళ్లు కొంతమేరకు పనిచేసినందునే సమర్థుల ఎంపిక జరగడం లేదేమోననే ప్రచారం కూడా లేకపోలేదు. ఫలితంగా ఎంపికైన సిబ్బందికి విషయ పరిజ్ఞానం ఉంటే ఉండవచ్చు గాని అత్యంత సంక్లిష్టమైన కుటుంబ వివాదాలను, మానవ సంబంధాలను అధ్యయనం చేసి వాటి మూలాల్లోకి వెళ్లిమారుతున్న మానవ ప్రవృత్తిని అర్థం చేసుకుని అమానవీయ హింసబారి నుండి బాధిత మహిళలు బాలికలను రక్షించేనిర్ణయాలు తీసుకునే అనుభవం లేకపోవడం ఓసమస్యగా మారుతుందని మనోవిజ్ఞానవేత్తలంటున్నారు. దీనికితోడు రాజకీయ జోక్యంతో గతంలో జరిగిన పల్లె పంచాయతీల లాగే ఈ సెంటర్లలోనూ దుడ్డువున్న వాడిదే బర్రె అనే రీతిలో కేసుల పరిష్కార తంతు కొనసాగుతుందని బాధితులు వాపోతుండడం శోచనీయం. కొంతమంది యన్.జి.ఓల అధినాయకులు నిబంధనలకు విరుద్ధంగా రాత్రివేళల్లో సఖి సెంటర్లలోనే నిద్రిస్తున్నారనే ఆరోపణలు బాధిత మహిళలు, బాలికల భద్రతకు భంగం కలిగించేవే. సైకో సోషయాలాజికల్ కౌన్సిలింగ్‌తో వివాదాలను పరిష్కరించి హింసను అరికట్టాల్సిన విధానానికి అధిక ప్రాధాన్యతను ఇవ్వకుండా మెజారిటీ వివాదాలను యఫ్.ఐ.ఆర్‌ల నమోదుతోపోలీసు స్టేషన్లవైపు మళ్లిస్తున్నారనే వాదన కూడా ప్రస్ఫుటంగానే వినపడుతోంది. ఫలితంగా కౌన్సిలింగ్ కాగితాలకే పరిమితమై బాధితులంతా పోలీసు స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులేర్పడుతుండడం బాధాకరం. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మహిళా శిశుసంక్షేమ, అభివృద్ధిశాఖల సమన్వయంతో స్థానిక యన్.జి.ఓల నేతృత్వంలో మహిళల రక్షణ కోసం పనిచేయాల్సిన తరుణంలో కేంద్రం సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తున్నందునే నిధుల కేటాయింపు జరగక నెలలతరబడి సంస్థ ఉద్యోగులకు జీతాలు చెల్లించలేకపోతున్నామనే ప్రాధికార యన్.జి.ఓలతోపాటు రాష్ట్రప్రభుత్వం ఆరోపిస్తోంది. అయితే ఈ వాదనకు భిన్నంగా కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకోవడంలోనూ రాష్ట్రం విఫలమవుతున్నందనే ఆశించిన ఫలితాలను అందుకోలేకపోతున్నామనే కేంద్ర ప్రభుత్వ ప్రత్యారోపణలతో సఖిసెంటర్ల నిర్వహణ అగమ్యగోచరంగామారుతుండడం శోచనీయమే.సఖివన్‌టైమ్ సిబ్బంది తమ ఆదేశాలను పాటించడంలేదనే అక్కసుతో యన్.జి.ఓలను తప్పించి రాష్ట్ర ప్రభుత్వ మహిళా శిశుసంక్షేమ అభివృద్ధిశాఖద్వారానే సఖి సెంటర్లను నిర్వర్తించాలనే ఆలోచనకు ప్రభుత్వం వచ్చిందనే పుకార్లు షికార్లు చేస్తున్నాయి. మహిళల రక్షణ కోసం, సంక్షేమం కోసం ఎన్ని చట్టాలను జారీ చేసినా, నేరస్తులకు ఉరిశిక్షలను విధించినా మహిళల భద్రతలో ప్రపంచంలో 136వ స్థానంలో ఉండడం 64 శాతం మహిళలపై నేరాలు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో సఖివన్ స్టాప్ సెంటర్లలో ఉద్యోగుల నియామక ప్రక్రియను తదనంతర నిర్వహణనూ పారదర్శకంగా నిర్వహించడంకోసంఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా సేవాదృక్పథంలో పనిచేస్తున్న యన్.జి.ఓలకే సఖి సెంటర్లను కేటాయించాలి.అవసరమైన అర్హతలూ, అనుభవం కలిగిన వ్యక్తులనే ఉద్యోగులుగా నియామకం చేయాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సఖివన్ స్టాప్ సెంటర్లను రాజకీయ వేదికలుగా మార్చకుండా సమాజంలో సగభాగమైన మహిళల రక్షణ కోసం ఈ నాలుగంచెల విధానాన్ని పూర్తి సమన్వయంతో త్రికరణశుద్ధిగా అమలుపరచాల్సిందే.ఓ ఉపన్యాయ వ్యవస్థ రూపంలో బాధితులకు ఆశించిన న్యాయాన్ని చేకూర్చాలే తప్ప రక్షణకోసం తమను ఆశ్రయించిన బాధితులందరినీ కట్టగట్టి పోలీసులు న్యాయస్థానాల వద్దకు చేర్చేమధ్యవర్తులుగా పనిచేయరాదనే సామాజికవేత్తల అభిప్రాయాన్ని గౌరవించాల్సిందే. ●



మాజీ మంత్రి. విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు శనివారం గుంటూరులో కన్నా లక్ష్మీనారాయణను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర ప్రస్తుత పరిస్థితి రాజకీయ పరిణామాలు గురించి చర్చించారు.
(విశాఖపట్నం-ప్రభాతవార్త)



# రాష్ట్రంలో రహదారులకు మహర్దశ

**ఎంపీ విజయసాయిరెడ్డి**



విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

ఏపీలో జాతీయ రహదారుల అభివృద్ధికి వరుసగా నాలుగో ఏడాది కూడా కేంద్రం నుంచి రికార్డు స్థాయిలో నిధులను వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం సాధించిందని రాజ్యసభ సభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నాయకుడు విజయసాయిరెడ్డి తెలిపారు. సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్పష్టమైన ప్రణాళికతో రాష్ట్రంలో జాతీయ రహదరాల అభివృద్ధికి నాలుగు ఏళ్ళ కాలంలో రూ. 23,471.92 కోట్లు కేంద్రం నుంచి నిధులు సాధించగా గత టిడిపి ఐదేళ్ల కాలంలో 10,660 కోట్లు మాత్రమే సాధించిందని ఆయన చెప్పారు.

**భూముల రీసర్వే అత్యంత ప్రాధాన్యం:**

వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు భూరక్ష పధకానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని వెల్లడించారు. ఇతర రాష్ట్రాలకన్నా మిన్నగా పెద్ద స్థాయిలో భూముల రీసర్వే కార్యక్రమం జరుగుతుందని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎవరూ టాంపర్ చేయని విధంగా భూ హక్కు పత్రాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. 2030 నాటికి మన ఎగుమతులను రెండు ట్రిలియన్ల డాలర్లకు పెంచే లక్ష్యంతో కొత్త విదేశీ వాణిజ్య విధానం 2023న్ని రూపందించడాన్ని స్వాగతిస్తూ ...ప్రధాని మోదీని అభినందించారు. ఈమేరకు శనివారం నాడు పలు అంశాలపై సోషల్ మీడియాలో స్పందించారు.

**మూడో దఫా మంత్రివర్గ విస్తరణ సీఎంకి సవాల్‌గా మారనుందా:**

ఏపి క్యాబినెట్ ని విస్తరించే ఆలోచనలో సీఎం జగన్మోహన్‌రరెడ్డి ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే నిజమైతే ఎవరిని క్యాబినెట్ లోకి తీసుకొంటారో ఎవరిని క్యాబినెట్ లోకి తీసుకొంటారో ఎవరిని తప్పిస్తారో ఈ చిక్కుముడిని సీఎం ఎలా ఛేదిస్తారో నేతలను ఎలా బుజ్జగిస్తారనేది రాష్ట్ర రాజకీయాలో ఆసక్తిగా మారనుంది మార్పులు చేర్పులుపై ఇప్పటికే క్యాబినెట్ భేటి లో మంత్రులను అలార్ట్ చేశారు. మూడో సారి ఏర్పాటు కానున్న కొత్త క్యాబినెట్‌లోకి మూడు లేదా నలుగురికి అవకాశం మిగతా 11లో

# రాష్ట్రంలో వైద్యసేవలు పొందాలంటే కుయ్యో.. మొర్రో అనే పరిస్థితికి తెచ్చిన టిడిపి

**డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు - కె.కోటపాడులో అట్టహాసంగా వైఎస్ఆర్ ఆసరా మూడో విడత నగదు పంపిణీ**



8లో





# సింహాచలంలో జగనన్న ఆసరా...

**-కోటి 67 లక్షల చెక్కును లబ్దిదారులకు అందజేసిన మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు**

సింహాచలం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం పరిధి 98వ వార్డు అడివివరంలో జగనన్న ఆసరా కార్యక్రమాన్ని శనివారం పుష్కరిణి సత్రంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు హాజరయ్యారు. ముందుగా సుమారు 2700 మంది లబ్దిదారులకు చెక్కు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని 23 సంక్షేమ పధకాలు ఈ రాష్ట్రంలో అమలవుతున్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మహిళలకు నేరుగా ఖాతాలో జమ చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు సమక్షంలో మహిళలు సంక్షేమ పధకాలు మహిళలకు ఏ విధంగా లబ్ది చేకూరుతోందో వారి మాట్లాల్లో తెలియజేశారు. 98వ వార్డు ఇంచార్జి ఎర్రవరహ నరసింహం జన్మదిన సందర్భంగా మాజీ మంత్రి సమక్షంలో కేక్ కట్ చేసి మహిళలు శుభాకాంక్షలు తెలియజేశారు. దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ఎం ఎం నాయుడు, వైఎస్సార్సీపీ నాయకులు భీమిలి ఇంచార్జి మహేష్, వార్డు సీనియర్ నాయకులు లంక సత్తిబాబు తురోతిరాము, సిరపరపు కృష్ణ రామరాజు, మధురెడ్డి ఎన్ అప్పారావు పాల్గొన్నారు.



# లక్ష్యానికి మించి ఆస్తి పన్ను వసూలు

**- సుమారు రూ.416.50 కోట్లు ఆస్తి పన్ను వసూలు**

**: నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి**



విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

జీవీఎంసీ ఆస్తి ఖాళీ జాగా పన్నుల రూపేన ఈ ఆర్థిక సంవత్సరం లక్ష్యానికి మించి వసూలు అయ్యిందని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె రాష్ట్రంలో అతిపెద్ద కార్పొరేషన్ అయిన మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో 5.59 లక్షలు ఆస్తి పన్ను అసెస్మెంట్లు ఉన్నాయని వీటి ద్వారా ఈ ఆర్థిక సంవత్సరం సుమారు రూ. 416.50 కోట్లు ఆస్తి పన్నులు వసూలు అయిందని తెలిపారు. రాష్ట్రం ప్రభుత్వం ఆస్తి పన్నుపై వడ్డీ మాఫీ ప్రకటన ప్రకటించిన సందర్భంగా ప్రజలు మిగతా11లో

# వీఎంఆర్డీఏ సెక్రటరీగా సిహెచ్.రంగయ్య



విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

వీఎంఆర్డీఏ సెక్రటరీగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సిహెచ్ రంగయ్య బాధ్యతలు స్వీకరించారు. శనివారం ఉదయం బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్, మెట్రో పోలిటన్ కమిషనర్ డాక్టర్ ఎ.మల్లికార్జునను వీఎంఆర్డీఏ కమిషనర్ ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. సిహెచ్ రంగయ్య గతంలో ఏపీఐఐసి జోనల్ మేనేజర్‌గా బాధ్యతలు నిర్వహించారు.

# 2024 ఎన్నికల్లో వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ప్రజలు బ్రహ్మారథం పడతారు

**- జేసీఎస్ మండల ఇంచార్జిలు, సచివాలయం కన్వీనర్లతో సమీక్షా సమావేశం : ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు**

విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

వచ్చే ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు బ్రహ్మరధం పడతారని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు మేరకు విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త ఆధ్వర్యంలో స్థానిక కళ్యాణ మండపంలో





జేసీయస్ మండల ఇంచార్జిలు సచివాలయం కన్వీనర్లుతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు చంద్రబాబునాయుడుతోనే కాకుండా కొన్ని పచ్చమీడియా ప్రతినిధులతో కూడా మనం పోరాడుతున్నామని స్పష్టం చేశారు. 2024 ఎన్నికలకు సిద్ధం కావలసిన అవసరం ఉందని దాని దృష్టిలో ఉంచుకోని ప్రతి ఒక్కరు సమిష్టిగా పని చేయాలని తెలియజేశారు. అలాగే ప్రతి ఒక్క సచివాలయం కన్వీనర్లు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పధకాలు అర్హులకు అందుతున్నాయో లేదో తెలుసుకొని వారికి పదకాలు అందించాల్సిన అవసరం వారిపై ఉందని తెలిపారు. పార్టీ కార్యకర్తలే దేవుళ్లని 2019 ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం ప్రభంజనం సృష్టించిన సంగతి తెలిసిన విషయమే మళ్లీ 2024లో జరగనున్న ఎన్నికలలో 175 నియోజకవర్గంలో గెలిచి మరలా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలసిన అవసరం మనందరిపైన మిగతా11లో

# మొదటి త్రైమాసికంలో పన్ను తర్వాత లాభాలు సాధించగలదు

**-రినైల్ సిఎండి అతుల్‌భట్**



విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

ఉక్కు నగరంలోని ఎం పి హాల్‌లో ఎఫ్‌వై 2023-24 ఆర్థిక సంవత్సరం మొదటి రోజున రినైల్ యొక్క సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ సిఎండి రినైల్ అతుల్ భట్, ఎఫ్‌వై 22-23 అనేక రంగాలలోని బహుళ సవాళ్ళ కారణంగా చాలా కష్టతరమైన సంవత్సరంగా ఉంది అయితే ఆర్ఐఎన్ఎల్ టీమ్ అంకితభావంతో చేసిన కృషి వల్ల మేము సవాళ్లను అధిగమించగలిగాము అని అతుల్‌భట్ రినైల్ యావత్ సిబ్బందిని అభినందించారు. ఈ కష్టతరమైన సంవత్సరం నుంచి నేర్చుకున్న పాఠాలతో రినైల్ కలెక్టివ్ యొక్క దృఢ సంకల్పంతో రినైల్ సంస్థ ఎఫ్‌వై 23-24 వ త్రైమాసికంగలో పన్ను తర్వాత లాభాలను సాదించేలా సానుకూలంగా చేగలదని ఆశాభావాన్ని వ్యక్త పరిచారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రాజెక్ట్ సమిష్టిని అభినందిస్తూ రాయ్‌బరేలీలో ఫోర్డ్ చక్రాల ప్లాంట్ కోసం ప్రిలిమినరీ అంగీకార పత్రం (పిఏసి) జారీ చేయబడిందని భారతీయ రైల్వేల నుంచి వేగంగా ప్రయాణించే రైళ్ల అధిక డిమాండ్‌ను తీర్చడానికి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తిని 55వేల చక్రాలను పెంచుతామని ఆయన తెలియజేశారు. ముడి సరుకుల భద్రత విషయంలో ఉక్కు మంత్రిత్వ శాఖ సకాలంలో జోక్యం చేసుకోవడంతో మేము అనేక కార్యక్రమాలు చేపట్టాము మేము మిశ్రమంలో స్వదేశీ బొగ్గుల వినియోగాన్ని పెంచాము మరియు కష్టమర్ల నుంచి ముందస్తు చెల్లింపును ప్రోత్సహించడం జరిగింది అని అతుల్ భట్ తెలియజేశారు. ఆర్ఐఎన్ఎల్ అనుబంధ సంస్థ అయినా ఒడిషా మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఓఎమ్‌డిసి) మైనింగ్ మిగతా11లో

# అక్రిడేషన్ కమిటీల్లో ఏపీడబ్ల్యూజేఎఫ్‌కు ప్రాతినిధ్యం కల్పించాలి

విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్లను జారీ చేసే కమిటీలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్లను జారీ చేసే కమిటీలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్‌కు ప్రాతినిధ్యం కల్పించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు విశాఖపట్నం జిల్లా అద్యక్షులు పి.నారాయణ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం విడిపోయిన నాటి నుంచి ఏర్పాటైన కమిటీలలో ఏపీడబ్ల్యూజేఎఫ్‌కు ప్రాతినిధ్యం ఉందని అతిపెద్ద సంఘంగా రాష్ట్రంలో వేలమంది సభ్యులతో అన్ని జిల్లా కమిటీలతో ఫెడరేషన్ పని చేస్తోందన్నారు. జర్నలిస్టులకు అక్రడిటేషన్లు జారీ చేసే కమిటీలో జర్నలిస్టు సంఘం ప్రాధాన్యం ఉండడం తప్పనిసరని భావిస్తున్నామని జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్నఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్‌కు ప్రాతినిధ్యం కల్పించేందుకు వీలుగా ప్రభుత్వం పునారాలోచన చేయాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

# ఉల్లాసంగా నాట్స్ జానపద సంబరాలు



విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

విశాఖ కళాభారతి ఆడిటోరియంలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) గౌతు లచ్చన్న బలహీన వర్గాల సంస్థ (గ్లో), మాత కళా పీఠం వారు సంయుక్తంగా నిర్వహించిన జానపద సంబరాలు ఆద్యంతం ఆహుతులను అలరించింది. జముకు వాయిద్యంతో ఆసిరయ్య పాడిన జానపద పాటలు, రఘు, బృందంచే తెలుగు జానపత గీతం నృత్యాలు స్నేహాంజలి బృందం చే దింసా నృత్యం ప్రముఖ వైద్యులు ఆత్మీయ అతిధి డాక్టర్ మిగతా11లో

# లంకవానిపాలెంలో మూడో విడత వైఎస్ఆర్ ఆసరా రుణమాఫీ

**రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు**

విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

లంకవానిపాలెం గ్రామం నుంచి అక్కచెల్లెమ్మలకు మూడో విడత వైఎస్ఆర్ ఆసరా రుణమాఫీ కార్యక్రమానికి డ్వాక్రా సంఘం అక్కచెల్లెళ్లు కె.కోటపాడు మండల శనివారం మూడో విడత వైఎస్సార్ ఆసరా కార్యక్రమానికి విచ్చేయుచున్న రాష్ట్ర ఉపరాష్ట్ర ముఖ్యమంత్రి, పంచాయితీరాజ్‌శాఖ, గ్రామీణ మిగతా 11లో



## సింహాద్రి నాథుని కళ్యాణం చూతము రారండీ

### విద్యుత్‌కాంతులతో సింహగిరి - 16వ తేదీ వరకు ఆర్జిత సేవలు రద్దు

(సింహచలం, ప్రభాతవార్త)



శ్రీవరహాలక్ష్మి నృసింహస్వామివారి కళ్యాణం శనివారం రాత్రి అంకుర్పారణతో ప్రారంభమై పాడ్యమి వరకు ఉత్సవాలు జరుగుతాయి. మరోవైపు దేవస్థానం అధికారుల కళ్యాణం ఏర్పాట్లులో భారీగా చేశారు. నృసింహ మండపంలో ప్రత్యేకంగా కళ్యాణ వేదికను తీర్చిదిద్దారు. ఆలయ ప్రాంగణంలో యాగశాల, తాటాకు పందిళ్ల వేశారు. సింహగిరి అంతా విద్యుత్ దీపాకాంతులతో పుష్పమాలికలతో కల్యాణశోభ సంతరించుకుంది. ఆదివారం జరగనున్న కల్యాణాన్ని భక్తులంతా ఆనందంగా తిలకించేందుకు సన్నాహాలు చేశారు. కల్యాణానికి శతాబ్దానికి పైగా చరిత్ర కలిగిన రథాన్ని సిద్ధం చేశారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. స్వామివారి కల్యాణం ఎక్కువ మంది వీక్షించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. ప్రత్యేక్షంగా తరించలేని వారి కోసం మధ్యమాల ద్వారా ప్రత్యక్ష ప్రసారాన్ని





అందజేయునున్నారు. దేవస్థానంలో పాటు ఆర్టీసి రాత్రి ప్రత్యేక బస్సులను నడుపుతోంది.

**దర్శన వేళల్లో మార్పులు**

వార్షిక తిరుకల్యాణ మహోత్సవంలో భాగంగా 1వ తేదీ నుంచి ఏప్రిల్ 7 వరకు ప్రతిరోజు రాత్రి 7 గంటల తరువాత భక్తులకు స్వామివారి దర్శనాలు లభించవు. ఏప్రిల్ 7న ఉదయం 11 గంటల నుంచి మహసంప్రోక్షణ, ఆరాధన, బాలభోగం, రాజభోగం, నివేదనలు కారణంగా మధ్యహ్నం 2 గంటలు వరకు దర్శనాలు లభించవు. సాయంత్రం 6 గంటలకు శేషపుష్పయాగం, ఉంజలసేవ, సంవాదసేవల కారణంగా దర్శనాలు నిలిపి వేస్తారు. కల్యాణ ఉత్సవాలు సందర్భంగా ఒకటో తేదీ నుంచి 7వ తేదీ వరకు ఆర్జిత సేవలు రద్దు చేశారు.

## మూడేళ్ల పాలనలో ప్రజలకు ఎంతో చేరువ

గాజువాక, ఏప్రిల్1, ప్రభాతవార్త



వైసీపీ మూడేళ్ల పాలనలో ప్రజలకు మరింత చేరువయ్యామని గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి అన్నారు. జీవీఎంసీ 68వ వార్డు మింది సచివాలయం పరిధిలో ప్రతీ గడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో మన ప్రభుత్వం మరెన్నో గొప్ప పథకాలు ప్రవేశ



పెట్టనుందని చెప్పారు. ఇప్పటివరకు ఉన్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఉపయోగకరంగా ఉన్నాయని అర్హులైన వారు ఇంకా ఎవరైనా ఉంటే సచివాలయంలో సంప్రదించాలని కోరారు. స్థానిక సమస్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష, వార్డు వైసీపీ ఇంచార్జి గుడివాడ లతీష్, నాయకులు, పెద్దలు రెడ్డిపల్లి చిట్టిబాబు, శ్రీహరి, వెంకటరమణ, చిన్న, నాగేంద్ర, సచివాలయ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సబ్ జూనియర్ త్రోబాల్ పోటీలో కాంస్య పథకం సాధించిన విద్యార్థినికి అభినందనలు

గాజువాక, ఏప్రిల్1, ప్రభాతవార్త



ఇటీవల జరిగిన జాతీయ జూనియర్ త్రోబాల్ పోటీల్లో మార్చి 28నుండి 30వ తేదీ వరకు జరిగిన త్రోబాల్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ బాలికల జట్టు సెమీఫైనల్స్ అత్యంత ప్రతిభ కనబరిచి కాంస్య పథకం సాధించిన విద్యార్థులకు స్థానిక వైసీపీ నాయకులు అభినం దనలు తెలిపారు. వడ్లపూడి కణితి హైస్కూల్ విద్యార్థిరిలు సీహెచ్ సునీత, ఎం.తేజశ్రీ, ఎస్.సాయిలికిత, డి.చందన, డి.చరిష్మ, ఎన్‌రిషిత అత్యంత ప్రతిభ కనబరిచి కాంస్య పథకం సాధించారు. ఈ ప్రతిభకు కణితి పాఠశాల పేరును మారు మోగిందని రాష్ట్రంలో కూడా విశాఖపట్నంలో కణితి హైస్కూల్ పేరు నిలబెట్టారని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సూర్యప్రకాశ్, ఏ.శ్రీనివాస్, పి.శ్రీనివాస్, పీటీ మాస్టర్ మున్నాజీ, 87వ వార్డు వైసీపీ నాయకులు ప్రగడ వేణుబాబు, దుగ్గపు దానప్పలు, బొండా గోవిందరాజులు, దాక రాజగోపాల్, ప్రగడ రాము, దాసరి అప్పడు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పెంటమాంబ అమ్మవారి 41వ వార్షికోత్సవ పండగ గోడపత్రిక ఆవిష్కరణ

గాజువాక, ఏప్రిల్1, ప్రభాతవార్త



హిమాచల్‌నగర్ గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ పెంటమాంభ అమ్మవారి 41వ వార్షికోత్సవ పండగ 11-05-23నుండి 15-05-23 వరకు జరుపుటకు సిద్ధాంతులు, పెద్దలు నిర్ణయించారని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా పండగ కరపత్రం విడుదల చేయడం జరిగింది. ముందుగా అమ్మవారి సన్నిధిలో కరపత్రం ఉంచి పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి గ్రామ పెద్దలు, భక్తులు, కమిటీ సభ్యులు హాజరయ్యారు. ముఖ్య అతిధిగా సినీ నటుడు పొట్టిమూర్తి, గ్రామ గౌరవ అధ్యక్షులు గాలి సన్యాసిరావు, గ్రామ అడ్వకేట్ కోలా వెంకటరమణ, హాజరయి వారి చేతుల మీదుగా కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నమ్మి అచ్చియ్యమ్మ, చైర్మన్ నమ్మి గౌరీశ్వరరావు, గౌరవ అధ్యక్షులు రంగు భుక్త అప్పలరాజు, అధ్యక్షులు గండేపల్లి షణ్ముఖ గురునాథ్‌రావు, సెక్రటరీ జగ్గయ్యమ్మ, శ్రీను, కమిటీ సభ్యులు ఎదురు శ్రీనివాసరావు, ఒయిబోయిన గిరీష్‌యాదవ్, సాలాపు రవి, సీహెచ్ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెందుర్తి మాజీ శాసనసభ్యులు తిప్పల గురుమూర్తిరెడ్డి జన్మదిన వేడుకలు

గాజువాక, ఏప్రిల్,1, ప్రభాతవార్త



పెందుర్తి మాజీ శాసన సభ్యులు తిప్పల గురుమూర్తిరెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఆయన నివాసంలో అంగరంగ వైభవంగా జరిగాయి. పార్టీలకతీతంగా నాయకులు పెద్ద ఎత్తున హాజరయి ఆయనకు జన్మదిన శుభాకంక్షలు తెలిపారు. విశాఖ మార్కెట్ కమిటీ



డైరక్టర్ చుక్కా వరలక్ష్మీ, గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట రామయ్య, డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి,



రజక కార్పొరేషన్ డైరక్టర్ ఈగలపాటి యువశ్రీ, గాజువాక వైసీపీ నాయకురాలు గంగులూరి రోజారాణి, 87వ వార్డు వైసీపీ నాయకులు ప్రగడ వేణుబాబు, దుగ్గపు దానప్పలు,మార్పు శేషు, బొండా గోవిందరాజులు, రాసరి



అప్పుడు, దాకా రాజ్‌గోపాల్, బుల్లెట్ రమణ, వి.సన్యాసిరావు, ప్రగడ రాము, బొడ్డ తాత, మహిళలు ఆయనకు శుభాకంక్షలు తెలిపారు. తొలుత కేక్ కటింగ్ చేసి అభిమానులకు తినిపించారు. అనంతరం బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు.

## అత్యంత వైభవంగా పాడేరు శ్రీమోదకొండమ్మ తల్లి ఉత్సవ పందిరిరాట పటిష్ఠ చేసిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, డా.నరసింగరావు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, సర్పంచ్ ఉషారాణి

పాడేరు,ఏప్రిల్ 1,ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి మహోత్సవాలు మే నెల 14,15,16 తేదీల్లో అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహిం చనున్నారు.ఈ ఉత్సవాల్లో భాగంగా శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాలకు సంబందించిన పందిరిరాట ఏర్పాటు కార్యక్రమం పాడేరు మెయిన్ రోడ్డు సతకంపట్టు వద్ద శనివారం ఉదయం 8.30 నిమిషాలకు అంత్యంత వైభవంగా ఉత్సవ,ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.అమ్మవారి ఉత్సవవాలకు సంబందించిన పందిరిరాట వేసే కార్యక్రమానికి పాడేరు ఎమ్మెల్యే,ఆలయ కమిటీ చైర్‌పర్సన్ కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,ఎపిమెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్బ నరసింగరావు,ఉత్సవ కమిటీ అధ్యక్షులు వర్తన పిన్నయ్యదొర,పాడేరు మేజర్ పంచాయితీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి,ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు



కొట్టగుల్లి సుబ్బారావు దంపతులు ఉత్సవ సంప్రదాయ పద్దతిలో వేదపండితులు సుబ్రమణ్యంశర్మ వేదమంత్రోత్సవాలతో సంప్రదాయ పద్దంగా పందిరిరాటకు పసుపుకుంకుమ పూసి



ప్రత్యేక పూజలు చేసి హారతులు ఇచ్చి పందిరి రాటను పటిష్టంప చేసారు. పందిరిరాటకు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, డాక్టర్ నరసింగరావు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు వర్తన పిన్నయ్యదొర, వర్తన ముత్యాలమ్మ, సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి,గౌరవ అధ్యక్షులు కొట్టగుల్లి సుబ్బారావు దంపతులు,పాడేరు ఉప సర్పంచ్ బూరెడ్డి రామునాయుడు దంపతులు,పాడేరు ఎంపిపి సొనారి రత్నకుమారి,పాడేరు వైస్ ఎంపిపిలు గంగపూజారి శివకుమార్,కనకాలమ్మ,మాజీ జెడ్పీటిసి రొబ్బా ఉషారాణి,తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించి రాటను పటిష్టించారు.పందిరిరాట పటిష్ఠ సమయంలో మాదిగడప్పు వాయిద్యాలతో భక్తుల కోలాహలంతో ఘనంగా పందిరిరాట కార్యక్రమం అట్టహసంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు రొబ్బానాగభూణంరాజు,పలాసి కృష్ణారావు,ఉత్సవ కమిటీ ప్రధానకార్యదర్శి నవర కొండబాబు,మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ,మండల తహశీల్దార్ వంజంగి త్రినాధనాయుడు,శివరాత్రి నాగేశ్వరరావు,శివరాత్రి శ్రీనివాస్:కుమార్,డివిఎన్ అప్పలరాజు,కొట్టగుల్లి రామారావు,మాజీ ఉత్సవ కమిటీ అధ్యక్షులు బూరెడ్డి నాగేశ్వరరావు, రొబ్బిరాము,బిఎస్ఆర్ ప్రసాద్,మాజీ సర్పంచ్ కిల్లు వెంకటరత్నం, సాధనాల గోపీనాయుడు, ఈశ్వరమ్మ.కొట్టగుల్లి నాగేంద్ర,బోనంగిరమణ,పుట్టా నవీన్,దన్నేటి పలాసి రాంబాబు, బలరాం మజ్జి,రాజుబాబు,శ్రీనాధు శ్రీను,బిజెపి గిరిజనమోర్చ రాష్ట్ర అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు,పాడేరు పోలీస్ సబ్ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు, అధిక సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొన్నారు.అనంతరం ఈ కార్యక్రమానికి వచ్చిన భక్తులకు ఉత్సవ కమిటీ ప్రసాదాన్ని పంపిణీ చేసారు.

## అపన్నసమయంలో అభాగ్యులను ఆదుకుంటున్న జనసేన నాయకులు

మాకవరపాలెం ఏప్రిల్ 1 ప్రభాతవార్త



అభాగ్యులైనా వికలాం గులైనా అరోగ్యం క్షీణించనవారైనా అధరణలేక అపసయ్యపై ఎదురుచేసే వారికి సైతం నేనున్నానంటూ ముందు వచ్చి వారిలో మనోధైర్యాన్ని నింపడంతోపాటు వారికి ఇదేతితంగా సహాయం చేయడంలో నర్సీపట్నం జనసేక నాయకులు ముందు వరుసలో ఉంటున్నారు. నర్సీపట్నం నియోజవర్గ జనసేనపార్టీ ఇన్‌చార్చి రాజాన వీర సూర్యచంద్ర తన సహచర నాయకులు జనసైనికులు సహకారంతో రాష్ట్రజనసేనపార్టీ అధ్యక్షులు కొణెదల పవన్ కళ్యాణ్ ఇచ్చిన సామాజిక సేవా కార్యక్రమాల పిలుపు మేరకు తూ,చ పాటించడంలో నర్సీపట్నం జనసేన నాయకులు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నారంటే అతిసయోక్తికాదు. దీనిలో భాగంగా శనివారం మాకవరపాలెం మండలం జి,కోడూరు గ్రామంలో కన్నకొడుకు కిడ్నీవ్యాధితో భాదపడుతుండే ప్రేగుబందంతో తనయుడుని దక్కించుకోవాలన్న తపనతో తన కిడ్నీసైతం ఇచ్చిన ప్రాణం కాపాడుకోవాలకున్న అశ నిరాసే మిగిల్చింది. దీంతో అపన్నసమయంలో అదుకోవసిన కోడుకు పోయాడు, కొడుకుకి కిడ్నీ ఇవ్వడంతో కోదూరు గ్రామానికి చెందిన మళ్ల నామణికి అర్యోగం క్షీణించడంతో మంచానపడి అర్థిక ఇబ్బందులతో మందులు కొనేందుకు,జీవనం సాగించేందుకు క్లిష్టపరిస్థిలు ఎదుర్కోంటున్న తరుణంలో జనసేనపార్టీ అండగా నిలిచంది. దీనిలో భాగంగా ఈరోజు జనసేన నాయకులు సూర్యచంద్ర



అధ్వర్యంలో జనసైనికులు సమక్షంలో మళ్ళనాగమణికి తనవంతుగా రూ,30వేలు సహాయం అందించారు. ఇదే గ్రామానికి చెందిన మామిడి గోవిందు అనే దివ్యాంగుడు(వికలాంగుడు)కి జనసేన నాయుడు సూర్యచంద్ర నియోజవర్గ,మండల జనసేన నాయకుల సహకారంతో పార్టీ తరుపున వికలాంగునికి వీల్ చైర్ అందజేయడం జరిగింది. ఈసందర్భంగా జనసేన నాయకుడు సూర్యచంద్ర మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు నర్సీపట్నం నియోజవర్గంలో జనసేన నాయకులు వీరమహిళలు జనసైనికులు సహకారంతో తనకు తోచిన రీతిలో చాలమంది వివిదు రూపాల్లో సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. జనసేన కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్ మాకవరపాలెం మండల జనసేన నాయకులు రమణరాజు ఎస్.ఎస్.కుమారి కర్రి సంతోష్ సేనాపతి శేషు జ్యోతి శ్రీను జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు పాడేరులో పర్యటించనున్న పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్, బృంద సభ్యులు

పాడేరు,ఏప్రిల్ 1,ప్రభాతవార్త

పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్ మరియు చాంబర్ ప్రతినిధులు బృంధం ఈనెల 2వ తేదీ ఆదివారం పాడేరులో పర్యటించనున్నారని పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్ష్యలు బొర్రా నాగరాజు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ పర్యటనలో భాగంగా పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయాన్ని రాష్ట్ర అధ్యక్షులు రాజేంద్రప్రసాద్,కమిటీ బృంధసభ్యులు సందర్శించి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహి ంచి అమ్మవారి ఆశిస్సులు తీసుకుంటారని అనంతరం వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారని రాష్ట్ర పంచాయితీరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వానపల్లి లక్ష్మి ముత్యాలరావు తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

## రీ-సర్వేలో అధికారులకు రైతులు సహకరించాలి

మాకవరపాలెం ఏప్రిల్ 1 ప్రభాతవార్త



రీసర్వేలో చేసే అధికారులకు రైతులు పూర్తిస్థాయిలో సహకరించి వారు భూములు సరిహద్దులు సరిచూసికోవాలని తహశీల్దార్ ప్రసాద్‌రావు తెలిపారు. ఈమేరకు శనివారం మండలంలోని తాడపాల రెవిన్యూలో జరుగుతున్న సర్వేను ఆయన నేరుగా పరిశీలించారు. ఈ సందర్భంగా రెవిన్యూ, సర్వేఅధికారులకు పలు సూచలను చేశారు. సర్వేలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతుల సమక్షంలోనే చేయాలని అధేశించారు. ఇదే క్రమంలో అక్కడే ఉన్న రైతులతో తహశీల్దార్ మాట్లాడారు. రైతులు తమ భూముల్లో సర్వే జరుగుతున్నప్పుడు తన దగ్గర ఉన్న భూమి రికార్డులు చూపించడంతో పాటు సరిహద్దులు చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ గ్రామరెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## యు.చీడిపాలెం ఆశ్రమపాఠశాలలో 'మెడికల్ క్యాంపు'

### సీజనల్ వ్యాధుల వ్యాప్తి పట్ల విద్యార్థులకు అవగాహన

కొయ్యూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



మండలంలోని మారుమూల యు.చీడిపాలెం గిరిజనసంక్షేమ ఆశ్రమపాఠశాలలో శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డా.డి.సుభాష్ నేతృత్వంలో మెడికల్‌క్యాంపు నిర్వహించారు. అంతేగాక విద్యార్థులకు సీజనల్ వ్యాధుల రకాలు, అవి వ్యాప్తిచెందే మార్గాలు, నివారణాచర్యలుపై అవగాహన కల్పించారు. పాఠశాలలోని 118మంది విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం పాఠశాలలో తయారుచేస్తున్న ఆహారపదార్థాలను పరిశీలించారు. మెనూ విషయం విద్యార్థులను అడిగితెలుసుకుని సంతృప్తి వ్యక్తంచేసారు. కార్యక్రమంలో హెచ్ఎం మిరియాలరాజుబాబు, ఎంపిహెచ్ఇఒ జి.గంగరాజు, హెచ్‌వి పి.విజయలక్ష్మి, ఎఎన్ఎం టి.తులసి, ఆశావర్కర్లు రామలక్ష్మి, సత్యనారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా తరచూ తమపాఠశాల విద్యార్థుల ఆరోగ్యస్థితిగతులపై ప్రత్యేకశ్రద్ధచూపిస్తున్న వైద్యాధికారి డా.సుభాష్, వైద్యసిబ్బందికి హెచ్ఎం మిరియాలరాజుబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వేమగిరి శ్రీరంగనాథుడికి విశేష పూజలు

### వైభవంగా పంచరాత్రుల మహోత్సవం ప్రారంభం

నక్కపల్లి, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)



శ్రీరంగనాథుడి పంచరాత్రుల మహోత్సవాలు శనివారం వేమగిరిలో ఘనంగా ప్రారంభమయ్యాయి. వేమగిరి కొండపై వెలసిన



శ్రీరంగనాథస్వామివారికి ఉదయం నుంచి పూజాది కార్య క్రమాలు ప్రారంభమయ్యాయి. గ్రామస్థులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులు వేమ గిరిపై ఉన్న శ్రీ రంగనాథ స్వామివారిని దర్శించున్నారు. స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. వేమగిరి గ్రామానికి చెందిన అల్లం నరసింహారావు కొండపై వెండితో తయారుచేసిన లక్ష్మీదేవి విగ్రహాన్ని స్వామివారు వెలసిన శిలపై అమర్చి పూజలు నిర్వహించారు. పంచరాత్రుల మహోత్సవాల సందర్భంగా గ్రామంలో స్వామివారికి చెట్టు భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. వీధుల్లో స్వామి వారి ప్రతిరూపంగా భావించే దీపాలను ఊరేగించారు. ఈ సందర్భంగా యువతీయువకులు, మహిళలు, వృద్దులు, పిల్లలు గోవింద నామస్మరణలు, భజన కీర్తనలతో భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. సాయంత్రం చిన్నపల్లకిలో రంగానాథస్వామి వారిని ఊరేగించారు.

## రైతులు అందరూ సిఎం కిసాన్ ఈకేవైసి చేయించుకోవాలి

### జిల్లా వ్యవసాయశాఖ అధికారి బి.మోహన్‌రావు

నక్కపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



క్షేత్రపర్యటనలో భాగంగా అనకాపల్లి జిల్లా వ్యవసాయశాఖ అధికారి బిమోహన్‌రావు నక్కపల్లికి శనివారం విచ్చేసారు. మండలంలో ఉన్న ఆర్‌బికె సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఇందులో ప్రథమంగా ప్రధానమంత్రి పిఎం కిసాన్ ఈకేవైసి అందరిరైతులచే చేయించాలని వైఎస్సార్ యాప్ పనితీరు మెరుగుపరచుకోవాలని, వేసవిలో చిరుధాన్యాలు వేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. ఖరీఫ్‌లో వేస్తున్న పంటలు క్రాప్ బుకింగ్‌కు ప్రణాళికలు వేసుకోవాలని, కియాస్కో పనితీరు వైఎస్సార్ యంత్రసేవ గురించి ఆర్‌బికె సిబ్బందికి అవగాహన కల్పించి ఇవి తూచా తప్పకుండా అమలుచేయాలని సిబ్బందిని ఆదేశించారు. నక్కపల్లి మండలంలో పిఎం కిసాన్ 14564 మంది లబ్ధిదారులకు అందుతుందన్నారు. సుమారు 2017 మంది రైతులు ఈకేవైసి చేయించుకోకపోవడం వలన లబ్ధిరాలేదని తెలిపారు. సిబ్బంది వాలంటీర్సు సహాయంతో రైతులు అందరికీ ఈకేవైసి చేయించాలని సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట వ్యవసాయ సహాయ సంచాలకులు టిఎస్‌రాజ్‌కమల్, ఏఓ ఉమాప్రసాద్, ఆర్‌బికె సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీపై సస్పెన్షన్ ఎత్తివేయాలని పేటలో భూర్తిఏసు ఆందోళన

పాయకరావుపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



రాష్ట్ర ఎఐసిసి పార్టీ ఆదేశాలమేరకు పాయకరావుపేటలో నిరసన కార్యక్రమం చేపట్టినట్లు కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గఇంచార్జి భూర్తియేసు తెలిపారు. పార్లమెంటునుంచి రాహుల్‌గాంధీని సస్పెండు చేయడం జరిగిందన్నారు. దీంతో అన్నిరాష్ట్రాల నుంచి అలాగే అన్నిజిల్లాలు, నియోజకవర్గాలలో కాంగ్రెస్ నాయకులు నేడు నిరసన కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. ఇందులో భాగంగా పాయకరావుపేట నియోజకవర్గం పేట పట్టణంలో అంభేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం భూర్తిఏసు కాంగ్రెస్ నియోజకవర్గాలకు చెందిన నాయకుల సమక్షంలో టెంటువేసి ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సంధర్భంగా జరిగిన కార్యక్రమంలో భూర్తిఏసు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీమీద మోదీ కక్షసాదింపు చర్యలకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. రాహుల్‌గాంధీ పార్లమెంటులో మాట్లాకూడదని ప్రశ్నించకూడదని చేస్తే మోదీ, అదానికి కట్టబెట్టిన ఆస్తుల చిట్టాబాగోతం ఎక్కడ బైటపడుతుందోనన్న భయం మోదీని వెంటాడుతున్నట్లు తెలిపారు. రాహుల్‌గాంధీపై సస్పెన్షన్ ఎత్తివేయాలని భూర్తిఏసు డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్‌ను విమర్శించే అధికారం నరేంద్రమోదీకి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఉన్న మద్దతుతో 2024 ఎన్నికల్లో తప్పక విజయం సాధిస్తుందన్న ఆశాభావం భూర్తిఏసు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాలుగు మండలాలకు చెందిన నాయకులు ప్రసాదుల సత్యనారాయణ, బంగారుఅప్పారావు, సర్వసుద్దిరమణ, ఉమ్మడిగోవిందు, ఎంఅప్పలకోండ, రెడ్డిశివ, నర్సింగరావు, అప్పారావు, కుంచారమణ, లక్ష్మయ్య, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల జీవనశైలి, స్థితిగతులపై చలనచిత్రం

### 'అనుభవించు రాజా 'చిత్రదర్శకుడు శ్రీనివాసుగవిరెడ్డి

కొయ్యూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



గిరిజనుల జీవనశైలి, వారి ఆర్థిక,సామాజిక, మానసిక స్థితిగతులపై పూర్తి అధ్యయనంచేసి అంబాలి ఫిలింప్రొడక్షన్స్ బ్యానర్‌లో ఒక చలనచిత్రాన్ని రూపొందించడానికి సన్నాహాలు చేస్తున్నట్టు 'అనుభవించు రాజా' చిత్రదర్శకుడు శ్రీనివాసుగవిరెడ్డి తెలిపారు. శనివారం ఆర్ట్‌డైరెక్టర్ సుప్రియ, డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ యువరాజ్, అంబాలి ఫిలింప్రొడక్షన్స్ మేనేజర్ అనిల్‌కుమార్‌లతో కలిసి ఈ ప్రాంతపరిచయస్థుడు, సిపిఐనేత రజాక్ సూచనతో మండలంలోని డౌనూరు, తురబాలగెడ్డ ప్రాంతాలను సందర్శించి, గిరిజన జీవనశైలి, వారి కట్టుబాట్లు, స్థితిగతుల నేపథ్యంలో తీయబోయే చిత్రచిత్రీకరణకు అనువైన ప్రదేశాలను ఎంపికచేసుకున్నారు. త్వరలో ఈ చిత్రషూటింగ్‌ను ప్రారంభించడానికి సన్నాహాలుచేస్తున్నట్టు డైరెక్టర్ శ్రీనివాసు గవిరెడ్డి వివరించారు. కాగా ఈ ప్రాంతంలో చలనచిత్ర షూటింగ్‌కు సన్నాహాలు జరుగుతుండటంపై స్థానికులు ఒకింత అనందాన్ని, ఒకింత ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## వైఎస్ఆర్ 'ఆసరా'.. మహిళాభివృద్ధికి 'మనసారా'

### అడాకుల, చిట్టింపాడులో జగన్ చిత్రపటాలకు పాలాభిషేకాలు

కొయ్యూరు, ఏప్రిల్1, ప్రభాతవార్త



వైఎస్ఆర్ 'ఆసరా' కేవలం మహిళాభివృద్ధికొరకు సిఎం జగన్ మనసారా అమలుచేస్తున్న ప్రత్యేక సంక్షేమ పథకమని వైస్‌ఎంపిపి అప్పనవెంకటరమణ, జెడ్పీటిసి వారానూకరాజు అభిప్రాయపడ్డారు. శనివారం మండలంలోని ఆడాకులలో వైస్‌ఎంపిపి అప్పనవెంకటరమణ, చిట్టింపాడులో జెడ్పీటిసి వారానూకరాజు నేతృత్వంలో వైఎస్ఆర్ ఆసరాపై డ్వాక్రామహిళలు ప్రత్యేకకృతజ్ఞతా కార్యక్రమాలు నిర్వహించారు. ఈరెండుచోట్ల సిఎంజగన్ చిత్రపటానికి పాలాభిషేకంచేసిన మహిళలు, తమ ఆర్థిక అభ్యున్నతికి ఆసరాగా నిలిచిన జగనన్నకు రానున్న ఎన్నికల్లోనూ మనసారా ఆశీర్వదించనున్నట్టు వెలియబుచ్చారు. ఈ సందర్భంగా వైఎస్‌ఎంపిపి అప్పనవెంకటరమణ మాట్లాడుతూ-ఆడాకుల గ్రామైఖ్య సంఘంలోని 32డ్వాక్రాగ్రూపులకు గాను రూ.94,41,168 ఆసరాసొమ్ము మంజూరుకాగా ఈయొక్క విడతలో రూ.23,60,292లు జమచేయడం జరిగిందని వివరించారు.కాగా



కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ అప్పనగజ్జయదొర, వెలుగుఎపిఎం శ్రీనివాసరావు, హెచ్‌డిసిసి గొంధిప్రసాద్, పి.రాజుబాబు, సిసిలు నాగమణి, బొంకురాజుబాబు, గ్రామైఖ్యసంఘం అధ్యక్షులు మాతెఅరుణ, గమదం సత్యవతి, విప్పలశివలక్ష్మి, సచివాలయ కన్వీనర్ అప్పనజయంతి, ఉపసర్పంచ్ కె.రాంబాబు, విఒఎలు లోవకుమారి, లోవరాజు, పెద్దసంఖ్యలో డ్వాక్రామహిళలు పాల్గొన్నారు. చిట్టింపాడులో జెడ్పీటిసి వారానూకరాజు మాట్లాడుతూ-మహిళల అభ్యున్నతికి ప్రత్యేకంగా ఆసరాపేరుతో ఆర్థికంగా అండగా నిలుస్తున్న సిఎంజగన్‌ను మహిళలు తమ గుండెల్లో దాచుకోవాలని, దేవుడులా కొలుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇంకా డౌనూరుఎంపిటిసి బిడిజనఅప్పారావు, సచివాలయకన్వీనర్ నీలాపుసూరిబాబు, మండలవైఎస్ఆర్ ఎస్టీసెల్ అధ్యక్షులు రీమెలగంగాధర్, వైసిపినేతలు ఉల్లిరామ్మూర్తి, వెలుగుసిసి రాజేంద్ర, విఒఎలు, సచివాలయసిబ్బంది, పలువురు డ్వాక్రామహిళలు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగి వైద్యాధికారిణిని డిడిఓ హోదా తొలగించి డిప్యూటేషన్ : జిల్లా వైద్యాధికారి జమాల్ బాషా



రాజవొమ్మంగి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి పిహెచ్‌సి వైద్యాధికారిణి డా.శ్రీదుర్గను డ్రాయింగ్ డిస్బర్సింగ్ ఆఫీసరు హోదాను తొలగించి లాగరాయి పిహెచ్‌సికి డిప్యూటేషన్ వేయడం జరిగిందని అల్లూరి జిల్లా వైద్యాధికారి జమాల్‌బాషా తెలిపారు. ఐటిడిఏ పిఓ వారి లేఖ ప్రకారం ఈ నిర్ణయాన్ని తీసుకోవడం జరిగిందని జిల్లా వైద్యాధికారి అన్నారు. ఆర్థిక లావాదీవీల్లో సమస్యను గుర్తించడం జరిగిందా అని ప్రభాతవార్త పోన్‌లో వివరణ కోరగా పిఓ వారి విచారణ చేయించారని తనకు విచారణ నివేదిక రాలేదని ప్రభాతవార్తకు పోన్‌లో వివరణ ఇచ్చారు.

## రూ.80 కోట్లు డ్వాక్రా రుణమాఫీ ప్రకటించి అమలుచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి

### : ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

### - ఆసరా కార్యక్రమంలో కిక్కిరిసిన మహిళలు

### - ఓటు వేయమని అడిగే హక్కును కోల్పోయిన అవినీతి పార్టీ టిడిపి : ఎమ్మెల్యే ధనలక్ష్మి

### - ఎమ్మెల్యేని అడ్డుకోవాలన్న ఆదివాసీయులు ప్రయత్నాన్ని చాకచక్యంగా నిలువరించిన పోలీసులు




రాజవొమ్మంగి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చుతూ అల్లూరి జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలో రూ. 80 కోట్లు డ్వాక్రా రుణమాఫీని అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్‌రెడ్డి అని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. కార్యక్రమానికి ముందుగా రాజవొమ్మంగి గ్రామ ప్రారంభంలో భారీ ఎత్తున డ్వాక్రా మహిళలుస్వాగతం పలికి పూలు జల్లుతూ మంగళవాయిద్యాలతో సభాస్థలి వరకూ ఊరేగింపుగా తీసుకుని వెళ్ళారు, అనంతరం రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మండల మహిళా సమైఖ్య అద్యక్షురాలు కొనకం వరలక్ష్మి అద్యక్షతన వైయస్ఆర్ ఆసరా మూడో విడత కార్యక్రమం జరిగింది. మండలంలో నలుమూలల నుండి భారీ ఎత్తున మహిళలు తరలివచ్చారు. కార్యక్రమానికి ముందుగా ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల్లోకి వెళ్ళి ఓటు వేయమని అడిగే హక్కును టిడిపి పార్టీ ఎప్పుడో కోల్పోయిందని అన్నారు. 25 యేళ్ళ పాటు నియోజకవర్గంలో టిడిపి ఎమ్మెల్యేలు చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించకుండానే నిధులు కాజేసారని అన్నారు. వెలుగు నుండి మరుగుదొడ్లు నిర్మిస్తామని చెప్పి అడ్వాన్సులు తీసుకుని ,నేటికీ చెల్లించలేదన్నారు. టిడిపి మేనీపేస్టోలో 500 హామీలు చెప్పి 5హామీలను కూడా అమలు చేయలేదన్నారు. పార్టీకి ఓటు వేసిన వారికే పించను అనే పద్ధతి టిడిపిలో ఉందన్నారు. నేడు ఈప్రభుత్వంలో పథక లబ్ధి నేరుగా వారికి ఖాతాలో జమ అవుతుందన్నారు. ఇంటింటికీ కొళాయిలు, ఆరోగ్యశ్రీ వైద్యసేవలు, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.2.50 కోట్లు నిరుపేదలకు సహాయం అందించడం జరిగిందని ఎమ్మెల్యే వెల్లడించారు. యంపిపి వెంకటలక్ష్మి మాట్లాడుతూ అనేక సంక్షేమ పధకాలను అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని తెలిపారు. మండలంలో రూ.2కోట్ల రుణమాఫీ మూడో విడత చేయడం జరిగిందని వైసిపి కన్వీనర్ రామకృష్ణ అన్నారు. ఈప్రభుత్వంలో ప్రతీఇంటా సంక్షేమమే అని జెడ్పిటిసి జ్యోతి తెలిపారు. మాట ఇచ్చిన మడమ తిప్పని మహోన్నతుడు మన ముఖ్యమంత్రి అని మండల సమైఖ్య అద్యక్షురాలు కె.వరలక్ష్మి వివరించారు. అన్ని పార్టీల వారికే స్వార్థం లేకుండా పధకాలను



అందించడంలో ముఖ్యమంత్రి ప్రజామన్ననలను పొందుతున్నారని మండల సర్పంచులు సమైఖ్య అధ్యక్షులు కొంగర మురళీకృష్ణ అన్నారు. మండల రుణమాపీ చెక్కును మహిళలకు ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు అందించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిడిఓ కోసు బాపన్నదొర, వెలుగు డిపియం పరమేష్, తహాశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి, యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్పిటిసి వడుగుల జ్యోతి, దాట్ల వెంకటేష్‌రాజు, వైస్ యంపిపిలు సప్పా సత్యచంద్రరాణి, జుర్రా రాజేశ్వరి, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు,, యంపిటిసిలు నిర్మలాదేవి, కానెం అచ్చియ్యమ్మ, సర్పంచులు కె.మురళీకృష్ణ,చీడి శివ, బీమిరెడ్డి సుబ్బలక్ష్మి, దాసరి నాగేశ్వరరావు, కించు వెంకటలక్ష్మి, తొంటా ఆదిరాజు, బూసరి సత్యనారాయణ, మండల సమైఖ్య లీడర్లు వరలక్ష్మి, లింగమ్మ, బొడ్డు వెంకటరమణ, చీడిపల్లి అప్పారావు, కుశరాజు, శింగిరెడ్డి రవి, వెలుగు ఏపియం ఆదినారాయణ, సిసిలు, భారీ ఎత్తున మహిళలు పాల్గొన్నారు. రాజవొమ్మంగి సిఐ బాజీలాల్ పర్యవేక్షణలో 50 మంది పోలీసులు విధులను నిర్వహించారు.

### ఎమ్మెల్యేని అడ్డుకోకుండా ఆదివాసీయులను నిలుపుదల చేసిన పోలీసులు వ్యూహం



ఎస్టీల జాబితాలో బోయి వాల్మీకి, బెంతు ఒరియాలను చేర్చుతూ అసెంబ్లీ చేసిన తీర్మానంపై శనివారం రాజవొమ్మంగిలో వైయస్ ఆర్ ఆసరా కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే ధనలక్ష్మి అడ్డుకుని ప్రశ్నించాలన్న ఆదివాసీ నేతలను వ్యూహాన్ని పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి నిలుపుదల చేసారు. ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో సమావేశమైన ఆదివాసీనేతలతో సిఐ బాజీలాల్, ఎస్ఐలు టి.గోపి నరేంద్రప్రసాద్, షరీఫ్‌లు చర్చలు జరిపారు. ఎమ్మెల్యేకు అర్జీఇవ్వడానికి అభ్యంతరం లేదని, తక్కువమంది మాత్రమే సమావేశంలో ఆఖరులో కలిసే అవకాశం ఇస్తామని సిఐ అన్నారు. సమావేశానికి ర్యాలీగా బయలుదేరుతున్న ఆదివాసీయులను రాకుండా గెస్ట్‌హౌస్‌లో నిలుపుదల చేసారు. కొంతమంది బయటకు వచ్చి అల్లూరి జంక్షన్‌కు చేరుకుని రోడ్డుపై బైఠాయించారు. ముఖ్యనేతలు వంతు బాలకృష్ణ, తాము సూరిబాబు, పలువురు గెస్ట్‌హౌస్‌లో ఉండిపోయారు. అప్పటికీ ఎమ్మెల్యేతో మాట్లాడే అవకాశం ఇస్తామని సిఐ బాజీలాల్ చెప్పినా దానికి తిరిస్కరించారు. పోలీసు వలయంలో రోడ్డుపై బైఠాయించిన వారి వెళ్ళిపోయారు. ఈ కార్యక్రమంలో వంతు బాలకృష్ణ, తాము సూరిబాబు, సింగిరెడ్డి అచ్చారావు, సర్పంచులు కుంజం జగన్నాధం, కొండ్ల సూరిబాబు, ఆగూరి సుబ్బలక్ష్మి, మిరియాల గణిలక్ష్మి, గొల్లపూడి రమణి, యంపిటిసిలు గొల్లపూడి పెద్దిరాజు, సుంద్రు లోవలక్ష్మి,తో బాటు మఠం విజయ్‌బాస్కర్, వజ్రపు అప్పారావు, తెడ్ల అబ్బాయి, తెడ్ల రాంబాబు, కాళ్ళ రాజబాబు, ఆదివాసీయులు పాల్గొన్నారు.

## మిషన్ వాత్సల్యకు దరఖాస్తుల ఆహ్వానం

### స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పిడి జి.ఉషారాణి

అనకాపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

జిల్లాలో గల అనాధ పిల్లలకు మిషన్ వాత్సల్య పథకం ద్వారా నెలకు రూ.4వేలు అందించడం జరుగుతుందని, అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలనిస్త్రీ శిశు సంక్షేమ శాఖ పథక సంచాలకులు జి.ఉషారాణి ఒక ప్రకటనలో కోరారు. వారి కుటుంబ ఆదాయం సంవత్సరానికి గ్రామీణ ప్రాంతాల్లో 72 వేలు, పట్టణ ప్రాంతాల్లో 96 వేల లోపు ఉండాలన్నారు.దరఖాస్తు చేసుకునేవారు జనన ధృవీకరణ పత్రం ఆధార్‌కార్డు తల్లి/తండ్రి ఆధార్‌కార్డు తల్లిలేదా తండ్రి, మరణ ధృవీకరణపత్రం, మరణకారణం గార్డియన్ ఆధార్‌కార్డు రేషన్‌కార్డు బాలిక బాలుడి కుల ధృవీకరణపత్రం, స్టడీసర్టిఫికేట్, పాస్పోర్ట్ ఫోటో, ఆదాయ ధృవీకరణ బ్యాంకు అకౌంట్ వివరాలు జత చేయాలన్నారు. తల్లిదండ్రులు లేని అనాధలు,ప్రాణాంతక వ్యాధితో భాధపడి తల్లిదండ్రులు గలవారు తల్లి లేదా తండ్రిని కోల్పోయిన పాక్షిక అనాధలు, విడాకులు తీసుకున్న తల్లిదండ్రులు ఉన్నవారు, ప్రకృతి పైపరీత్యానికి గురైన, యాయకులైన, బాల కార్మికులు, బాల్యవివాహం జరిగినవారు ఇవి భాధిత పీడిత బాలలు దివ్యాంగులకు మిషన్ వాత్సల్య పథకం ద్వారా ఆర్థిక సహాయం పొందడానికి అర్హులని ఆమె పేర్కొన్నారు. ఇతర వివరాలకు దగ్గరలో ఉన్న ఐసిడిసిఎస్ ప్రాజెక్టు అధికారి అంగన్‌వాడీలలో సంప్రదించాల్సిందిగా తెలిపారు.

## 3 నుంచి ఉపాధి హామీ పథకం



నక్కపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

ఈనెల మూడో తేదీ నుంచి అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకం పనులు (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) ప్రారంభించాలని స్థానిక ఎంపిడివో డి.సీతారామరాజు ఆ విభాగం సహాయ ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం పనులు పరిశీలనలో భాగంగా శనివారం మండలంలోని రాజయ్యపేట సచివాలయం సందర్శించిన ఆయన ఉపాధి హామీ పనులు చేపట్టే విధి విధానాలపై ఎన్ఆర్ఈజీఎస్ మేట్స్‌తో సమీక్షించారు. వచ్చే సోమవారం నుంచి ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని అందుకు వీలుగా కూలీల సమీకరణ చేపట్టాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. ఉపాధి కూలీలకు రోజుకు కనీసం 270 రూపాయలకు వేతనం తగ్గకుండా ఉండేందుకు వీలుగా ఉపాధి హామీ మేట్లు కూలీలకు కొలతలు అప్పగించడం ద్వారా పనులు చేయించాలని ఎంపిడివో సీతారామరాజు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి పివిపి రాజశేఖర్, ఎన్ఆర్ఇజిఎస్ సహాయ ప్రాజెక్టు అధికారి పి.ఈశ్వరరావు, సాంకేతిక సహాయకులు, వీఆర్పీలు, మేట్‌లు పాల్గొన్నారు.

## జగన్న కాలనీ ఇళ్ళ నిర్మాణం పనులు త్వరితగతిన చేపట్టాలి

### ఎంపిడివో సీతారామరాజు రాజయ్యపేటలో జగనన్న ఇళ్ళ లేఔట్ పనులు పరిశీలన



నక్కపల్లి, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)

నక్కపల్లి జగన్న ఇళ్ళ కాలనీ నిర్మాణం పనులను త్వరగతిన చేపట్టాని స్థానిక ఎంపిడివో డి.సీతారామరాజు విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన ఇంచార్జి తహాశీల్దార్ సిబ్బందితో కలిసి మండంలో రాజయ్యపేట లే ఔట్‌లో ఇళ్ళు నిర్మాణ పనులు జరుగుతన్ను తీరు తెన్నులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన జగనన్న ఇళ్ళ కాలనీ లబ్ధిదారలను కలిసి నిర్మాణం విషయమై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఎంపిడివో సీతారామరాజు మాట్లాడుతూ గ్రామంలో ఏర్పాటు చేసిన లేఔట్‌లో ఇప్పటికే అన్ని సదుపాయాలు సమకూర్చినందున తక్షం ఇళ్ళ నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. లబ్ధిదారులకు కాలనీ ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టిన వెంటనే అవసరం మేరకు ఇసుకతో పాటు పిక్క ఇనుము, సిమెంట్ తరదితర గృహ నిర్మాణ సామాగ్రిని అందజేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఎంపిడీవో సీతారామరాజు గుర్తు చేశారు. కాలనీ ఇళ్ళ నిర్మాణం విషయమై ప్రభుత్వం నెల రోజుల పాటు గడవు పొడిగించి నందున విధించిన కాల పరిమితలోగా ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేయాలని ఎంపీడోవో సీతారామరాజు లబ్దిదారలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట హౌసింగ్ అసి స్టెంట్ ఇంజనీర్ రాజు వర్క్ ఇన్స్పెక్టర్ అప్పల నాయుగు పంచాయతీ కార్యదర్శి పివిపి రాజశేఖర్ సచివాలయి ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## సీ-సెక్షన్ ఆడిట్ కార్యక్రమం



పిఎం పాలెం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు అధ్యక్షతన డా.బి.ఉమాపతి, విమెన్ హెల్త్ ఆపీసర్, మురళీ కృష్ణ గణాంక అధికారి వారితో కలిసి మెడికవర్ హాస్పిటల్, కృష్ణ హాస్పిటల్ నందు సి సెక్షన్ ఆడిట్ నిర్వహించారు. ఇన్ పేషెంట్ రికార్డ్స్, సి సెక్షన్ కేస్ పీట్స్ తనిఖీ చేశారు. కృష్ణ హాస్పిటల్‌లో సి-సెక్షన్ కేసు కె.అరుణ అడిట్ రిపోర్ట్ ఆన్‌లైన్‌లో ఆప్లోడ్ చేశారు. సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని, శస్త్ర చికిత్స ప్రసవాలు సాధ్యమైనంత వరకు తగ్గించాలని ప్రైవేటు హాస్పిటల్స్ యాజమాన్యానికి పలు సూచనలు చేస్తూ ఆదేశించారు.

## అల్లూరి జిల్లాలో ఎలక్ట్రీకల్స్, ప్లంబర్స్ సమగ్ర సర్వే యాత్ర-2

పాడేరు, ఏప్రిల్ 1,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రైవేటు ఎలక్ట్రికల్ అసోషియేషన్ సమగ్ర సర్వే యాత్ర-2లో భాగంగా ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దనేకుల వెంకట సత్యనారాయణ,ఉపాధ్యక్షులు కె.పాల్ రాజ్, ప్రధానకార్యదర్శి కె.శ్రీహరిరావు, కార్యదర్శి బి.మాధన్న, కన్వీనర్ జి.వెంకటరమణ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కొట్టగుల్లి రామారావు పాడేరు లో పర్యటించారు.ఈ పర్యటనలో భాగంగా స్థానిక అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రైవేట్ ఎలక్ట్రికల్ అసోషియేషన్ కార్యవర్గ సభ్యులతో సమావేశం నిర్వహించి కార్మికుల సమస్యలపై వాటి పరిష్కారానికై చేపట్టనున్నా కార్యచరణపై సుధీర్ఘంగా చర్చించారు.ఈ సమావేశంలో అల్లూరి జిల్లా అధ్యక్షులు కిల్లు కృష్ణబాబు,పాడేరు మండల అధ్యక్షులు పి.బబ్లూ,హుకుంపేట అధ్యక్షులు కిశోర్, అరకులోయ అధ్యక్షులు గోవింద్, ముంచంగిపుట్టు అధ్యక్షులు శంకరరావు,పెదబయిలు గోవర్ధన్, కోటా సన్యాసిరావు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పూర్తయిన జగనన్న కాలనీ ఇళ్లకు వెంటనే విద్యుత్ మీటర్లు అందజేయాలి ఎంపీడీవో సీతారామరాజు



నక్కపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

జగనన్న ఇళ్ల కాలనీ లే అవుట్‌లలో ఇప్పటి వరకు పూర్తయిన ఇళ్లు అన్నింటికి విద్యుత్ మీటర్లు తక్షణమే అందజేయాలని స్థానిక ఎంపీడీవో డి.సీతారామరాజు మండల ఏపీ ట్రాన్స్‌కో ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. మండలంలో చేపట్టిన జగనన్న ఇళ్ల కాలనీ లే అవుట్‌లో తుర్కతన నిర్మాణం చేపట్టాలన్న జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఆయన మండలంలోని పంచాయితీరాజ్, విద్యుత్ శాఖ ఆర్‌డబ్ల్యుఎస్, హౌసింగ్ విభాగాల ఇంజనీరింగ్ సిబ్బందితో సమీక్షించారు. మండలంలో కాలనీ ఇళ్ల నిర్మాణం పనులు త్వరగా చేపట్టాలన్న జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు టార్గెట్ పూర్తి చేయాలని గృహ నిర్మాణ సంస్థ ఇంజనీరింగ్ సహాయ సిబ్బందిని ఎంపిడివో ఆదేశించారు. ఏదైనా లే అవుట్లలో గృహాల నిర్మాణం ఇంకా చేబట్టని యెడల త్వరితగతిన ప్రారంభించేందుకు హౌసింగ్ ఇంజనీరింగ్ సిబ్బందిని ఎంపీడీఓ సీతారామరాజు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహాశీల్దార్ ఎంవీఎస్ నీరజ, గృహ నిర్మాణ సంస్థ సహ ఇంజనీర్ రాజు, గ్రామీణ మంచి నీటి సరఫరా విభాగం జూనియర్ ఇంజనీర్ నాగభూషణం ఏపీ ట్రాన్స్‌కో సహాయ ఇంజనీర్ కృష్ణ, హౌసింగ్ వర్కింగ్ అప్పలనాయుడు, మండల పిఆర్ వర్క్ ఇన్‌స్పెక్టర్ సహ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం అవుతున్న సందర్భంగా విద్యార్థులు శనివారం మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. స్వామి వారు పాదాల చెంత హాల్ టిక్కెట్లను ఉంచిన దృశ్యం. పాఠశాలలో పరీక్షలు ఏర్పాటు చేస్తున్న ఫర్నిచర్ (నక్కపల్లి - ప్రభాతవార్త)





## రోడ్డు పనులను పరిశీలిస్తున్న ధర్మశ్రీ



మాడుగుల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

బుచ్చయ్యపేట మండలంలో జరుగుతున్న రోడ్లు భవనాల శాఖ రహదారి పనులనీ శనివారం సాయంత్రం చోడవరం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ జడ్పిటిసి దొండ రాంబాబుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేస్తూ రోడ్డు నిర్మాణం నాణ్యతగా ఉండాలని 10 కాలాలపాటు మన్నే విధంగా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.

## గృహ నిర్మాణాల పరిశీలించిన ఎండిఓ



మాడుగుల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

ప్రతి శనివారం నిర్వహించే హౌసింగ్ డే కార్యక్రమంలో భాగంగా ఎండిఓ పిఎస్ఎల్ మీనా కుమారి, మాడుగుల గృహ నిర్మాణ శాఖ ఏఈఎల్ సత్యనారాయణ శనివారం మాడుగుల మండలంలో గల ముకుందపురం, కేజపురం జగనన్న లేఔట్లను పరిశీలించారు. అక్కడ జరుగుతున్న గృహ నిర్మాణ పనులను వారి పరిశీలించి సకాలంలో నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. నేటికీ ఇంకా పనులు ప్రారంభించని లబ్ధిదారులు వెంటనే ప్రారంభించాలని కోరారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు.

## స్వయంభున దర్శించుకున్న జిల్లా జడ్జి



మాడుగుల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

చోడవరం శ్రీ స్వయంభు విఘ్నేశ్వర స్వామి వారిని శనివారం జిల్లా 12వ ఎడిజే కోర్టు జడ్జి పి.గోవర్ధన్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా కమిటీ వారు ఆలయ మర్యాదలతో జడ్జికి స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం ఆలయ మండపంలో జిల్లా జడ్జికి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా చోడవరం సీనియర్ సివిల్ జడ్జి ఎస్ అరుణ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి డి.ఉమాదేవి, జూనియర్ సివిల్ జడ్జి జి.స్వర్ణ జిల్లా జడ్జిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. అలాగే చోడవరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కే డేవిడ్ కూడా జిల్లా జడ్జిని మర్యాదపూర్వకంగా కలుసుకుని సమస్యలను పరిష్కరించాలని కోరారు.

## అంకురార్పణతో ఘనంగా ప్రారంభమైన శివపార్వతుల కళ్యాణోత్సవాలు







నక్కపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక ప్రాచీన శివాలయంలో శివ, పార్వతుల వార్షిక కళ్యాణోత్సవాలు శనివారం సాయంత్రం అంకురార్పణతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉపమాక దేవస్థానం ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదా చార్యులు, సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, శివాలయం అర్చకులు వెలవపల్లి మహేశ్, తదితరులు హెూమాలు, ధ్వజారోహణం, వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ చెరుకూరి వెంకటేశ్వరరావు, ఈవో మురళీకృష్ణ, పాలకమండలి ఆధ్వర్యంలో ఇందుకోసం విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. ఉత్సవ ఏర్పాట్లను ఎండోమెంట్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరాజు పర్యవేక్షించారు.

### అలరించిన ఎదురు సన్నాహ మహెూత్సవం

నక్కపల్లిలో శింగంశెట్టి నానీ కుటుంబీకుల ఆధ్వర్యంలో వారి మైలవరభట్ల జోగారావు నివాస గృహం వద్ద ఎదురు సన్నా రహమహెూత్సవం కన్నుల పండువగా జరిగింది. ఉపమాక శివాలయం నుంచి సప్పరం వాహనంపై పరమేశ్వరుడు, పల్లకీపై అమ్మవారి ఉత్సవమూర్తులను అలంకరించి, నక్కపల్లి వర కూ రాత్రి 8 గంటలకు కోలాట బృందాలతో ఊరేగింపుగా తీసుకెళ్లారు. అక్కడ ప్రముఖ వేదపండి తురాలు డాక్టర్ వేదాల గాయత్రీ దేవి పార్వతీ పరమేశ్వరుల పెండ్లి చూపులు, పెండ్లిమా బలను భక్తులకు వివరించారు. గాయత్రీదేవి ప్రవచనాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముక్కంటి లోక కల్యాణం కోసం గరళాన్ని కంఠంలో దాచి లోకానికి అమృతం పంచారని ఆమె వివరించారు. జగతికి తల్లిదండ్రులు, పార్వతీ పరమేశ్వరులే పనిని చెప్పారు. అనంతరం శింగంశెట్టి నానీ కుటుంబీకుల ఆధ్వర్యంలో గాయత్రీదేవిని ఘనంగా సత్కరించారు. ఇందులో రాకాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, నక్కపల్లి ఉపమాక గ్రామాలకు చెందిన పెద్దలు, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షలకు పటిష్టమైన ఏర్పాట్లు

### నూతన సెంటర్‌గా వేంపాడు : ఎంఈఓ డివిడి ప్రసాద్





నక్కపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

మండలంలోని ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు సక్రంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లను చేశామని ఎంఈఓ డివిడి ప్రసాద్ తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలో నక్కపల్లి బాలురు ఏపీ రెసిడెన్షియల్, వేంపాడు, గుడిచర్ల, గురుస్ పాఠశాలలో ఏర్పాటు చేశామని తెలిపారు. సోమవారం ఉదయం 9:30కే పరీక్ష ప్రారంభమవుతాయని చెప్పారు. ఐదు పరీక్ష కేంద్రాల వద్ద 1385 మంది విద్యార్థులు పరీక్షలు హాజరవుతారని ఆయన చెప్పారు. ఇప్పటికే ఇన్విజిలేటర్ శిక్షణ ఆయా పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలకు ఏ విధంగా హాజరవ్వాలి ఎంత సమయానికి ముందుగా కేంద్రానికి చేరుకోవాలి హాల్ టికెట్‌తో పాటు ఆధార్ కార్డు తీసుకుని వచ్చే విధంగా అవగాహన కల్పించడం జరిగిందని చెప్పారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఆయా కేంద్రాల్లో ఎటువంటి అసౌకర్యాలు దొరక్కుండా అన్ని చర్యలు చేపట్టామని మెడికల్ క్యాంపులు త్రాగునీరు ఫ్యాన్లు ఏర్పాటు చేయమన్నారు. ఈ పదో తరగతి పరీక్షలు సక్రమంగా జరిగేందుకు తల్లిదండ్రులు విద్యార్థులు సహకరించాలని కోరారు. ఈ ఏడాది మండలంలోని వేంపాడు హైస్కూలు నూతన సెంటర్‌గా ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. పదో తరగతి పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు ఎస్సై శిరీష పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ఆయా కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతతో పాటు 144 సెక్షన్‌ను అమలు చేయడం జరుగుతుందని, దీనికి సహకరించాలని కోరారు.

## బీపీ తనిఖీ చేయించుకున్న ఎంపీడీవో సీతారామరాజు



నక్కపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

మండలంలోని రాజయ్య పేటలో నిర్వహించిన 104 మెడికల్ క్యాంపు సిబ్బంది పనితీరును స్థానిక ఎంపీడీవో డి.సీతారామరాజు ఆకస్మిక తనిఖీ చేశారు. రాజయ్యపేట సచివాలయ సందర్శన కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన ఆ గ్రామంలో 104 సిబ్బంది చేపట్టే వైద్య ఆరోగ్య క్యాంపునకు వెళ్లి సిబ్బంది పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంపీటీవో సీతారామరాజు 104 వైద్య సిబ్బందిచే బీపీ పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో భాగంగా ఆయన 104 సిబ్బంది రోగులకు చేపడుతున్న వైద్య పరీక్షలు, హాజరవుతున్న రోగుల సంఖ్య, మందుల పంపిణీ తదితర విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది పనితీరు పట్ల ఎంపీడీవో సీతారామరాజు తన సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట పంచాయితీ కార్యదర్శి పివిపి రాజశేఖర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ పద్ధతిపై పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

పీఎం పాలెం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

కమిషనర్ వైద్య ఆరోగ్య శాఖ విజయవాడ ఆంధ్రప్రదేశ్, జిల్లా కలెక్టర్ విశాఖపట్నం వారి ఆదేశాలను అనుసరించి విశాఖపట్నంలో పనిచేయుటకు గాను ఒక ఏడాది కాలంకు కాంట్రాక్ట్ పద్ధతిపై రూల్ ఆఫ్ రిజర్వేషన్ నియామకాలు జరుపుటకు అనుమతించిన కారణంగా స్పెషలిస్ట్ డాక్టర్స్ కొరకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ, మెడికల్ ఆఫీసర్స్-11 మంది అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరడమైందని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు 6 ఏప్రిల్ సాయంత్రం 4గం. లోపు సదరు దరఖాస్తుతో పాటు విద్యార్హతలు నకలు కాపీని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయం, విశాఖపట్నం నందు వాక్ ఇన్ ఇంటర్వ్యూకి హాజరు కావలెనని తెలిపారు.

## రోలుగుంట కేజిబివి ప్రిన్సిపాల్, సిబ్బందిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

### రెల్లి మహిళా హక్కుల సాధన కమిటీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షురాలు మౌనిక



నర్సీపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

రోలుగుంట కేజిబివి ప్రిన్సిపాల్, సిబ్బందిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి, సమగ్ర దర్యాప్తు చేపట్టాలని రెల్లి మహిళా హక్కుల సాధన కమిటీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షురాలు యర్రంశెట్టి మౌనిక డిమాండ్ చేశారు. శుక్రవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రోలుగుంట కేజిబివిలో 9వ తరగతి చదువుతున్న గిరిజన బాలిక తుర్రే చిన్నారి మృతిపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలన్నారు. కస్తూరిబాయ్ హాస్టల్లో చదువుతున్న బాలిక చిన్నారి చోద్యం బిద్దేరు కాలవలో శవమై తేలడంపై కస్తూరిబా ప్రిన్సిపాల్, సిబ్బంది నిర్లక్ష్యం వహించినట్లు అర్థమవుతుందన్నారు. ఆ బాలిక హాస్టల్లో లేదనే విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందని, అటువంటి ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నారి మృతికి కారకులైన వారందరిని కఠినంగా శిక్షించాలన్నారు. అలాగే ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఐదు ఎకరాల భూమితో పాటు 10లక్షల నష్టపరిహారం ఇవ్వాలన్నారు. అలాగే ఇటువంటి సంఘటన కూడా పునరావృతం కాకుండా ఉండేందుకు జిల్లా ఉన్నతాధికారులు పటిష్ఠ చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు స్టీలు కంచాలు పంపిణీ



భీమునిపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

భీమునిపట్నం మండలం, కె.దిబ్బడి పాలెం ప్రాథమిక పాఠశాలకు సాయి సంహిత ఫౌండేషన్ అధ్యక్షుడు, జివిఎంసి ప్రాథమిక పాఠశాల ఒకటవ వార్డు, బంగ్లా మెట్ట ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో భీమునిపట్నం మండల విద్యాశాఖాధికారిణి కె.ఎ. బాలామణి అధ్యక్షతన పాఠశాలలోని 60 మంది విద్యార్థులకు స్టీలు కంచం, స్టీల్ గ్లాసు, చిన్న కూర కంచం అందజేశారు. మొత్తం పదివేల రూపాయల విలువైన సామాగ్రి పాఠశాల విద్యార్థులకు అందించారు. పేద విద్యార్థులకు, వృద్ధులకు, అనాథలకు సాయం చేయడంలో సాయి సంహిత ఫౌండేషన్ ఎప్పుడూ కూడా ముందంజలో ఉంటుందని బాలామణి పాఠశాల ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.జి.శశికాంతి మాట్లాడుతూ ఇటువంటి సంస్థల ద్వారా పేద విద్యార్థులకు అందించే సహాయం విద్యార్థుల భవిష్యత్తుకు పాఠశాల అభివృద్ధికి ఎంతో సహకరిస్తుందని తెలిపారు. పాఠశాల మరో ఉపాధ్యాయుడు వి.సత్యం మాట్లాడుతూ సాయి సంహిత ఫౌండేషన్ ద్వారా ఎంతోమంది విద్యార్థులకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు. సాయి సంహిత ఫౌండేషన్ అధ్యక్షులు రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ తన సొంత జీతంలో కొంత భాగం ఇటువంటి సేవా కార్యక్రమాలకు వినియోగిస్తుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బందితో పాటు మౌర్య టెక్ ఫౌండేషన్ సిబ్బంది, ఛాత్రోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆర్నవ్ సాహుకు ప్రముఖ వర్సిటీల నుంచి ఆఫర్లు



భీమునిపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

భీమిలి మండలం, సింగనబంద పంచాయితీ ఒక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఇంటర్నేషనల్ బాకలారియేట్ డిప్లమో ప్రోగ్రాం విద్యనభ్యసిస్తున్న ఆర్నవ్ సాహుకు ప్రముఖ వర్సిటీలో విద్యనభ్యసించడానికి అవకాశాలు వస్తున్నట్లు ప్రిన్సిపల్ శైలా బమిడిపాటి, కో-ఆర్డినేటర్ డా.పల్లవి తెలిపారు. స్కూల్లో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. కింగ్స్ కాలేజ్ లండన్, ఆరి జోనా విశ్వవిద్యాలయం, క్విన్స్ మేరీ అండన్ యూనివర్సిటీ, పరూదుయు యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, శాన్ డిగో వంటి చోట ఆర్నివ్‌కు అవకాశాలు వస్తున్నాయి. భువనేశ్వర్‌కు చెందిన ఆర్నివ్ తండ్రి ఉద్యోగం నిమిత్తం ఆఫ్రికాలో ఉండగా, అక్కడ ఆర్నివ్ ఆరో గ్రేడ్ వరకు చదువుకున్నాడు. 2017లో ఏడోగ్రేడ్ నుంచి తమ పాఠశాలలో చదువుతున్నాడు. ఏడేళ్లుగా విద్య, క్రీడారంగంలో రాణించి ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నాడని తెలిపారు.

## పౌల్ట్రీ కాంప్లెక్స్‌ను సందర్శించిన మంత్రి

### మౌలిక సదుపాయాలు కల్పనకు నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశం



ఆనందపురం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

ఆనందపురం మండల కాంప్లెక్స్ సమీపంలో ఉన్న పౌల్ట్రీ కాంప్లెక్స్‌ను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున శనివారం సందర్శించారు. 1984లో ఎన్టీ రామారావు హయాంలో సుమారు 30 మంది ఎస్సీ ఎస్టీలకు పౌల్ట్రీ ఫారాలను కేటాయించి జీవనోపాధికి తోడ్పడ్డారు. అప్పటినుండి కొన్ని సంవత్సరాలు కోళ్ల పెంపకాలు సాగించారు. ఇటీవల హుదిద్ తుఫాన్ కారణంగా షెడ్లు విద్యుత్ స్తంభాలు ధ్వంసం అయ్యాయి. షెడ్డులు పూర్తిగా శిథిలమవడంతో కొంతమంది మరమ్మతులు చేసుకొని ఉండగా మరికొన్ని షెడ్లు పూర్తిగా శిథిలమైపోయాయి, ఈ షెడ్లలో మౌలిక సదుపాయాలు విద్యుత్తు మంచినీటి సౌకర్యం కల్పించాలని ఇటీవల దళితులు జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి షెడ్లను సందర్శించారు. అక్కడున్న పరిస్థితులను తెలుసుకొని అధికారులు పూర్తి సమాచారం అందించి మౌలిక వసతులు కల్పనకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. స్థానిక శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావును పూర్తి సమాచారం సేకరించి నివేదిక అందజేయాలన్నారు. రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ సునీల్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ జిల్లా జాయింట్ సెక్రెటరీ రామమూర్తి జిల్లా విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు బోనెల జోసెఫ్, ఆనందపురం తహశీల్దార్ లోకవరపు రామారావు, ఎంపీడీవో లవ్వరాజు, దళిత సంఘం సీనియర్ నాయకులు సింహాద్రి రాంబాబు, చెన్న సత్యం, శంకర్ పాల్గొన్నారు.

## కంటుభుక్త రామానాయుడును బీజేపీ కన్వీనర్‌గా నియమించడం పట్ల హర్షం



భీమునిపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

నాగవంశం నాయకుడు కంటుభుక్త రామానాయుడుని భీమిలి నియోజక వర్గం బీజేపీ కన్వీనర్‌గా నియమించడం పట్ల నాగవంశం సంక్షేమ సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి డా.రాంభక్త కన్నారావు హర్షం వ్యక్తం చేశారు. భీమిలి గాడు వీధిలో గల ఆయన నివాసంలో కంటుభుక్త రామానాయుడును మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. బీజేపీ నాగవంశీయులకు తగిన గుర్తింపు ఇచ్చిందని ఆనందం హర్షం వ్యక్తం చేశారు. నాగవంశీయులు మరింత అభివృద్ధి చెందాలని రాజకీయంగా ఉన్నత స్థితికి చేరుకోవాలని రాంభక్త కన్నారావు ఆకాంక్షించారు.

## తాటితూరు పాఠశాలకు మైక్ సెట్స్ వితరణ

భీమునిపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

తాటితూరు పాఠశాలకు పదవీ విరమణ పొందిన గోపాలరావు మాస్టారు తన పూర్వ విద్యార్థుల ద్వారా సుమారు 35000 విలువ కలిగిన 11 నెక్ బ్యాండ్ పిఏ సిస్టములను అందించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శ్రీనివాసరావు తెలిపారు. పాఠశాలలో పనిచేస్తున్న హిందీ ఉపాధ్యాయులు టీఎస్ వి ప్రసాదరావు పాఠశాలలో 6 నుండి 10వ తరగతి వరకు బోధించడానికి ఒక్కరు కావడం, రెండు మీడియంలను, లేదా రెండు సెక్షనుకు కలిపి బోధించడంలో ఇబ్బంది కలుగుతుండటంతో టీఎస్ ప్రసాదరావు, గోపాలరావు మాస్టారును సంప్రదించి విషయాన్ని తెలుపగా గోపాలరావు మాస్టారు తన దగ్గర చదువుకున్న పూర్వ విద్యార్థులకు ఇబ్బందిని తెలిపి వారి ద్వారా ప్రముఖ అహూజా కంపెనీకి చెందిన 11 నెక్ బ్యాండ్ పిఏ సిస్టంలను అందించారని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ 11సెక్షన ఉపాధ్యాయులు వీటిని ఉపయోగిస్తారని దీనివలన పాఠశాలలో బోధనను పిల్లలు సౌకర్యవంతంగా వింటారని తెలుపుతూ వీటిని అందించిన డి.శేఖర్ గుప్తా, కె.నవ్యసరావు, పి.వెంకట అప్పారావు, వి.సత్యనారాయణ రాజు, కే నర్సింగరావు, ఎన్ వెంకట్రావు, బి.రాహుల్, పి.రాజేష్, ఎల్.శ్రీనివాసరావు, ఆకిరి ఉమామహేశ్వరరావు, గోపాలరావు మాస్టారుకి కృతజ్ఞతలు తెలిపారు. పూర్వ విద్యార్థులను తాటితూరు సర్పంచ్ సిరిగిడి సంతోషి, ఎంపీటీసీ ఉండట్ల ఆదిలక్ష్మి, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ సగరడ రవి, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, శ్యామ్, డి.ప్రభాకర్, ఉండట్ల చిన్న, తల్లిదండ్రులు అభినందించారు.

## ఇదేమిఖర్మ మన రాష్ట్రానికి.. మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు



గొలుగొండ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలను ప్రజలకు వివరించేందుకే ఇదేమి ఖర్మ కార్యక్రమం ద్వారా మీ ముందుకు వచ్చానని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇదేమి ఖర్మ కార్యక్రమంలో భాగంగా నర్సీపట్నం నియోజకవర్గం గొలుగొండ మండలం పుత్తడి గైరంపేట, పాకలపాడు పంచాయితీల్లో నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రస్తుత పాలన తీరు, అభివృద్ధి కుంటుపడిన విధానంపై వివరిస్తూ ముందుకు సాగారు. యువత పూర్తిగా ఉపాధి కోల్పోయిందని పంచాయితీ నిధులు దోపిడీ గురయ్యాయని, పంచాయితీలు పూర్తిగా నిర్వీర్యం దిశగా కొనసాగుతున్నాయని అన్నారు. అలాగే ఆయా గ్రామాల్లో ఏర్పాటుచేసిన సమావేశాల్లో మాజీ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తూ ఐట్ అన్నవరం తప్ప ప్రజా శ్రేయస్సు, భావితరాల భవిష్యత్తుకు ఎక్కడ కనిపించకుండా పోయిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రం మరో 20ఏళ్ళ వెనక్కి వెళ్ళిందని ఈ నాలుగు సంవత్సరాల్లో పాలన దౌర్జన్యం, కేసులు, కొట్లాటలుగా సాగిందని విమర్శించారు. ప్రజలు గమనించాలని గత గడచిన విధేళ్లలో ఎందుకంటే అభివృద్ధి జరిగింది గ్రామాలకు ఎంత మేర సుభిక్షంగా ఉన్నాయో ప్రజలు గమనించాలన్నారు. ఇంతటి దుర్మార్గమైనపాలనతో సామాన్యుడు బ్రతక లేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. నిత్యావసర సరుకులు జీవన విధానంలో భాగమైన బ్రతుకులు ప్రస్తుత పాలన ఉందన్నారు. గ్రామాల్లో ఇదేమి ఖర్మ స్టిక్కర్లను అవిష్కరించారు. 2 పంచాయితీల్లో ప్రభుత్వ పాలన తీరును ఎండగడుతూ కరపత్రాలను అందజేసి ప్రజా అభిప్రాయాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, సీనియర్ నాయకులు చిటికెల సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## సత్యకుమార్‌పై దాడిని ఖండించిన బీజేపీ కిసాన్ మోర్చా

### ఉత్తరాంధ్ర జోన్ సోషల్ మీడియా కన్వీనర్ పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్



పద్మనాభం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

విశాఖ జిల్లా పద్మనాభం మండలంలో సోషల్ మీడియా కన్వీనర్ పట్నాయక్ మాట్లాడుతూ మూడు రాజధానుల శిబిరం వద్ద సత్యకుమార్ వాహనంపై దుండగుల రాళ్లదాడిలో కారు అద్దాలు ధ్వంసం అయ్యాయని అమరావతి ఉద్యమానికి మద్దతు పలికి వస్తున్న బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్‌పై దాడిని ఖండిస్తున్నామని చెప్పారు. బిజెపి ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై వైసీపీ మూకలు దాడులకు పాల్పడుతున్నాయని వైఎస్ఆర్ సీపీ పార్టీ దుర్మార్గానికి వ్యతిరేక గళం లేకుండా చేయాలనుకొంటుందని అన్నారు. అక్కడ రైతులు తరతరాలుగా బతుకు ఆదారమైన భూమిల్ని ప్రజారాజధాని అమరావతికోసం ఇచ్చిన మీత్యాగం వృధాగా పోదని ఒకే రాజధాని- ఒకే రాష్ట్రం నినాదంతో మీరుచేపట్టిన అలుపెరగని ఉద్యమానిదే అంతిమ విజయం అని పేర్కొన్నారు. మూడు ముక్కలాట సర్కారు కుట్రలు, నిర్బంధాలు, దాడులకి ఎదురొడ్డి నిలిచి 1200 రోజులుగా పోరాడుతున్న అందరకీ అభివందనలని ఉద్యమిస్తున్న రైతులకు మద్దతు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి కార్యనిర్వహక అత్యవసర సమావేశం

### ఏపీసీసీ అధికార ప్రతినిధి కిముడు దేవి



పాడేరు, ఏప్రిల్1, ప్రభాతవార్త

విజయవాడ ఆంధ్ర రత్న భవన్లో ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయి అత్యవసర సమావేశం జరిగిందని ఏపీసీసీ అధికార ప్రతినిధి కిముడుదేవి పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీకి పార్లమెంట్ సభ్యత్వ అనర్హ వేటుపై రాష్ట్ర స్థాయి కార్యనిర్వహక సభ్యుల అత్యవసర సమావేశం సుదీర్ఘంగా చర్చించినట్టు దేవి తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో బీజేపీ ప్రభుత్వానికి ధీటుగా ఎలా ఎదుర్కోవాలి అలాగే రానున్న ఎన్నికల్లో వ్యూహాలు ఎలా సిద్ధం చేసుకోవాలి అన్న విషయం పైన తీవ్రంగా చర్చించటం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ముఖ్యులు కేవీపీ రామచంద్రరావు, ఏపీసీసీ అధ్యక్షుల గిడుగు రుద్రరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్స్, ఏఐసీసీ సెక్రెటరీస్, రాష్ట్ర స్థాయి కార్యనిర్వహక సభ్యులు తదితరులు పాల్గొన్నారని దేవి తెలిపారు. రాష్ట్ర అసెంబ్లీలో బోయావాల్మికులను ఎస్టీ జాబితాలో చేర్చుతూ సిఎం వైఎస్ జగన్ చేసిన తీర్మానాన్ని తక్షణ మే వెనక్కి తీసుకోవాలని ఏపీసీసీ అధికార ప్రతినిధి కిముడు దేవి డిమాండ్ చేశారు.

## న్యాయమూర్తుల సమక్షంలో సీతారాముల వార్షిక కళ్యాణోత్సవం

యలమంచిలి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

యలమంచిలి కొత్తపేటలోని చారిత్రాత్మక ప్రసిద్ధి చెందిన సీతారాముల ఆలయంలో న్యాయమూర్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తుల మధ్య సీతారాముల వార్షిక కళ్యాణ మహోత్సవం అంగారంగా వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏటా శ్రీరామనవమి అనంతరం ఏకాదశి వార్షిక కళ్యాణం కార్యక్రమం ఎదురు సన్నాహక కార్యక్రమంతో వార్షిక కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీ. వేద పండితులు ఆలయ కమిటీ ప్రతినిధులు భక్తులు కలిసి దేవతామూర్తులను పల్లకీలో ఊరేగింపుగా ఎదురు సన్నాహక కార్యక్రమం చేసుకుంటూ న్యాయమూర్తుల ఇంటికి చేరుకున్నారు. పూజా కార్యక్రమాలు అనంతరం సీతారాముల ఆలయంలో వార్షిక కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో జరిపించారు. వేద పండితులు కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు తరించేలా నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఏ సాయికుమారి, జూనియర్ సివిల్ జడ్జ్ స్వాతి భవాని దంపతులు, ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వీర రాఘవేందర్ రావ్ దంపతుల, ఆలయం ఈవో సాంబశివరావు, స్థానిక భక్తులను, నేతలు, న్యాయవాదులు, పాల్గొన్నారు.

## యలమంచిలి సర్కిల్ పోలీస్ స్టేషన్ సందర్శించిన రేంజ్ డీఐజీ హరికృష్ణ

యలమంచిలి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

యలమంచిలి సర్కిల్ పోలీస్ స్టేషన్ శనివారం రేంజ్ డీఐజీ హరికృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి సర్కిల్ ఇన్స్పెక్టర్ గఫూర్‌ను అభినందించారు. అనంతరం స్టేషన్లో ఫైళ్లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రధానంగా గంజాయి మీద ప్రత్యేక దృష్టి సారించాలని గంజాయి ఆనవాళ్లు లేకుండా చెయ్యాలని, పాత గంజాయి కేసుల్లో ఉన్న ముద్దాయిల మీద ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జాతీయ రహదారి మీద ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ఎస్పీ గౌతమి శాలిని యలమంచిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ గఫూర్ టౌన్ ఎస్ఐ పాపి నాయుడు ట్రాఫిక్ ఎస్ఐ ఈశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు అని రూరల్ ఎస్సై సన్నీబాబు తెలిపారు.

## సీలేరులో పంప్ స్టోరేజ్ నిర్మాణం కొరకు పర్యావరణ అనుమతులకు ప్రజా అభిప్రాయ సేకరణ

### పాల్గొన్న అధికారులు ప్రజాప్రతినిధులు

గూడెంకొత్తవీధి ఏప్రిల్ 1 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలంలో సీలేరులో పంపు స్టోరేజ్ నిర్మాణం కొరకు పర్యావరణ అనుమతులకు ప్రజాభిప్రాయ సేకరణ శనివారం స్థానిక ఫుడ్ బాల్ గ్రౌండ్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాలుష్య నియంత్రణ మండలి ఇంజనీరు సుదర్శన్ జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాస్ సభ కలెక్టరు అభిషేక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలి అధికారి సుదర్శన్ మాట్లాడుతూ సీలేరు ఎత్తిపోతలు ప్రాజెక్టు గురించి వివరించారు. పర్యావరణానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ ప్రాజక్టు నిర్మాణం సాగిస్తారని, ఈ ప్రాజెక్టు వల్ల సుమారు 1350 మెగావాట్లు విద్యుత్తు అదనంగా జోడి అవుతుందని ఆయన తెలిపారు. ముందుగా ప్రజాప్రతినిధులు, ప్రజలు, అభిప్రాయాలు వెల్లడించాలని కోరారు. దీంతో స్థానిక ఎంపీటీసీ పిల్ల సాంబమూర్తి మాట్లాడుతూ పంపు స్టోరేజ్ ప్రాజెక్టు నెలకొల్పడానికి తాము వ్యతిరేకం కాదని స్థానిక యువకులకు ఉద్యోగ ఉపాధి కల్పనలో ప్రథమ ప్రాధాన్యత కల్పించాలని, 50 పడకల ఆసుపత్రిని ఏర్పాటుచేసి ప్రజలకు వైద్య సేవలు అందించాలని, జీకే వీధి నుంచి సీలేరు వరకు అస్తవ్యస్తంగా ఉన్న రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని స్థానికులకు పక్క భవనాలు నిర్మించుకోవడానికి అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ఇన్‌చార్జి సర్పంచ్ కే.వల్లి ప్రసాద్ మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణంలో ఈ ప్రాంత యువకులకు నూతన ప్రాజెక్టులో ఉపాధి కల్పించాలని కోరారు. తెదేపా నాయకుడు నక్క తిరుమలరావు మాట్లాడుతూ కొత్తగా నిర్మాణం చేపడుతున్న ప్రాజెక్టులో ఉద్యోగాల్లో 50 శాతం వెయిటేజ్ మార్కులు యువత కల్పించాలని, ప్రాజెక్టు నిర్మాణం వలన స్థానిక ప్రజలకి నష్టం జరిగితే నష్ట నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. దుప్పులివాడ సర్పంచ్ కుమారి గాలికొండ ఎంపీటీసీ అంపరంగి బుజ్జిబాబు, సీలేరు జేఏసీ నాయకుడు చదరం మారిబాబు, గిరిజన సంఘ నాయకులు మార్క్ రాజు, కోడా ఆనంద్, సుంకర విష్ణుమూర్తి మాట్లాడుతూ పంపు స్టోరేజ్ ప్రాజెక్టుకు తాము వ్యతిరేకం కాదని స్వాగతిస్తున్నామని అయితే ఏపీ జెన్‌కో ఈ ప్రాంతానికి వచ్చి చుట్టు ప్రక్కల ప్రాంతాలకు ఎటువంటి అభివృద్ధి చేసారో వివరించాలని, ఏమి చేయనప్పుడు మాకు ఈ ప్రాజెక్టు అవసరం లేదని పంపు స్టోరేజ్ ప్రాజెక్టు వల్ల గిరిజనులకు గిరిజన యువతకు ఏమి మేలు చేస్తారో లిఖితపూర్వకంగా హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మా గ్రామాలకి సమీపంలో ఉన్న సీలేరు జలవిద్యుత్తు కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి అవుతున్నప్పటికీ తాము గిరిజన గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం సక్రమంగా లేక అనేక సమస్యలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొందని వాపోయారు. 1/70 చట్టం ప్రకారం గిరిజనులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కొత్త ప్రాజెక్టులో కల్పించాలని కోరారు. మారుమూల గిరిజన గ్రామాల్లో తాము జీవిస్తూ తమ పిల్లలు చదువుకొని ఉపాధ్యాయులు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అధికారులు దృష్టి తీసుకువచ్చారు. పంపు స్టోరేజీ నిర్మాణం వలన తీవ్ర నష్టం కలుగుతున్న శాండుకోరి గ్రామస్తులు మాట్లాడుతూ పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు నిర్మాణానికి తమ గ్రామము భూములు సైతం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి తమని ఆదుకోవాలని కోరారు. వేదికపై ఉన్న అధికారులకు డిమాండ్లతో కూడిన వినతుల ప్రజా ప్రతినిధులు అందజేశారు.

### ప్రజల సందేహాలను నివృత్తి చేసిన ఏపీ జెన్కో హైడెల్ డైరెక్టర్ ఎంవి సత్యనారాయణ

ప్రజలు సందేహాలను నివృత్తి చేయాలని కాలుష్య నియంత్రణ మండలి ఇంజనీర్ సుదర్శన్ జెన్కో అధికారులకు సూచించారు. ఈ క్రమంలోనే ఏపీ జెన్‌కో హైడెల్ డైరెక్టర్ ఎం.వి.సత్యనారాయణ మాట్లాడుతూ పంపు స్టోరేజీ ప్రాజెక్టు వలన ఎటువంటి సమస్యలు తలెత్తవని అండర్ గ్రౌండ్ ద్వారా పైప్ లైన్ నిర్మించి ప్రాజెక్టు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 11 వేల కోట్లతో పంపు స్టోరేజ్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని నిర్మాణం చేయడం వలన యువతకి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతాయి అన్నారు. ప్రాజెక్టు నిర్మాణం వలన ఎఫెక్ట్ ఏరియాలో ఎవరైతే ఇల్లు భూములు కోల్పోతారో వారికి ఆర్ఆర్ ప్యాకేజీ ఇస్తామని. సీలేరు కాంప్లెక్స్ పరిధిలో నీటి వనరులు పుష్కలంగా ఉన్నాయని ఈ నేపద్యంలోనే కాంప్లెక్స్ పరిధిలో 715 మెగావాట్లు విద్యుత్ జరుగుతుందని తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఇన్ఫ్రా స్ట్రక్చర్ పెరుగుతుందని ప్రాజెక్టు నిర్మాణం వల్ల 500 నుంచి 1000 మంది యువకులకు ఉపాధి కలుగుతుందని పేర్కొన్నారు. పంపు స్టోరేజ్ ప్రాజెక్టు ఐదు సంవత్సరాల్లో పూర్తయిన అనంతరం ఎంప్లాయ్మెంట్ జీవో నెంబర్ 19 ప్రకారం స్థానికంగా ఉన్న ఉన్న యువతకు 50 శాతం ఉద్యోగాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. మరి కొంతమందికి అవుట్సోర్సింగ్ కాంట్రాక్టు పద్ధతిలో ప్రాజెక్టులో నియమకాలు చేపడతామని ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్లు సుజయ్‌కుమార్, శేషారెడ్డి బి.శ్రీధర్, ఎస్ఈలు కెకెవి ప్రశాంత్‌కుమార్, వెంకటేశ్వరరావు, రవీంద్రరెడ్డి పాల్గొన్నారు. ప్రజాభిప్రాయ సేకరణకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చింతపల్లి అదనపు ఎస్పీ ప్రతాప్ శివ కిశోర్ ఆధ్వర్యంలో సీఐలు స్వామినాయుడు, అశోక్‌కుమార్‌లు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



## రాష్ట్రంలో వైద్య సేవలు పొందాలంటే కుయ్యో.. మొర్రో అనే పరిస్థితికి తెచ్చిన టిడిపి

### డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు

### -కె. కోటపాడులో అట్టహాసంగా వైఎస్ఆర్ ఆసరా మూడో విడత నగదు పంపిణీ

మాడుగుల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

ఆనాటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం రాష్ట్రంలో వైద్య సేవలను నిర్వహించేసిందని, తమ ప్రభుత్వం వచ్చాక వైద్య సేవలకు పెద్దపీట వేస్తూ రోగి గడప వద్దకే వైద్య సేవలు అందించే స్థాయికి ఎదిగిందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. అన్ని రకాల వైద్య సేవలు కూడా ఈరోజు అందుబాటులోకి వచ్చాయన్నారు. శనివారం కే కోటపాడులో నిర్వహించిన వైఎస్ఆర్ ఆసరా మూడో విడత చెక్కు పంపిణీ కార్యక్రమంలో ఆయన జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టితో కలిసి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నాటి ప్రభుత్వం అవలంభించిన విధానాలను ఎండ గడుతూ నేటి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదర్శ ముఖ్యమంత్రిగా కీర్తి పొందారని ప్రశంసించారు. తొలిత ఆయన ఆసరా కార్యక్రమంలో భాగంగా సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పశుసంవర్ధక శాఖ రైతు భరోసా, ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం, చేయూత మహిళ మార్ట్, చిరుధాన్యాలు, గొర్రెలు, మేకలు స్టాల్ లను పరిశీలించారు. అనంతరం జరిగిన సభలో ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ కోటపాడు మండల వ్యాప్తంగా 14,978 మంది మహిళ లబ్ధిదారులకు 10,43,27, 308 కోట్ల రూపాయల నగదు పంపిణి చేస్తున్నట్టు ప్రకటించారు. పింఛన్ గాని, రేషన్ గాని, ఎరువులు పంపిణీ గాని ఏదైనా గత ప్రభుత్వాలు క్యూలో నిలబెట్టి ప్రజలను ఇబ్బందుల పాలు చేసాయని, కానీ జగనన్న ప్రభుత్వం అన్ని ఇంటి వద్దకే చేరుతుందని చెప్పారు. ఫ్యామిలి ఫిజిషియన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి మారుమూల గ్రామానికి మెరుగైన వైద్య సేవలను అందిస్తున్న ప్రభుత్వం వైసీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి మాట్లాడుతూ ప్రతి సమస్యను, ప్రత్యేక దృష్టితో జిల్లా కేంద్రంగా పరిష్కరించడానికి కృషి చేస్తున్నామనీ, జిల్లాలో 34,935 సంఘాలకు రూ. 276.77 కోట్లు ఆసరా ద్వారా లబ్ది పొందుతున్నారన్నారు. ఈ పథకం ద్వారా మహిళలు సూక్ష్మ తరహా వ్యాపారం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. కే కోటపాడు జడ్పిటిసి జిల్లా పార్టీ మహిళా అధ్యక్షురాలు ఈర్ల అనురాధ మాట్లాడుతూ సంక్షేమానికి చిరునామా సీఎం జగన్ అని కోటపాడు ప్రజలు అందించిన తోడ్పాటు ఎన్నటికీ మారువనిదన్నారు. ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ మాట్లాడుతూ ఎన్నడూలేని అభివృద్ధిని చూపించిన నేత సీఎం జగన్ అని కోటపాడు అభివృద్ధి ప్రదాత డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు అని కొనియాడారు.

**ఆడపడుచులకు కొండంత అండగా ఉండి..**

పిల్లల ఆలన పాలన, చదువు అన్నింటిలోనూ తోడుగా ఉన్న జగన్ మళ్ళీ కావాలి మళ్ళీ రావాలనీ పలువురు లబ్ధదారులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గర్భిణులకు సామూహిక సీమంతంలో పాల్గొని ఆశీర్వచనాలు అందజేశారు. అలాగే 104 సేవల వైద్య సేవల అంబులెన్స్ కూడా ప్రారంభించిన డిప్యూటీ సిఎం, జిల్లా కలెక్టర్, వైద్యాధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల నాయకులు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా పక్షపాతి సీఎం జగన్

### జగనన్న పాలనలో వెల్లివిరుస్తున్న మాహళా సంక్షేమం -మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్నదే జగనన్న ఆకాంక్ష : బుచ్చయ్యపేట ఆసరా సభలో విప్ ధర్మశ్రీ



మాడుగుల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

పాదయాత్రలో జగనన్న మహిళల కష్టాలను కళ్లారా చూసి వారి సంక్షేమం కోసం సీఎం జగన్ నిరంతరం కృషిచేస్తున్నార న్నారనీ ప్రభుత్వ విప్, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ అన్నారు. శనివారం సాయంత్రం బుచ్చియ్యా పేటలో జరిగిన మూడో విడత వైఎస్ఆర్ ఆసరా పంపిణీ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆసరా, చేయూత, సున్నా, ప్రతి పథకాన్ని మహిళల పేరుతో అందచేస్తూ వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను తొంభై ఎనిమిది శాతానికి పైగా నెరవేర్చి సీఎం జగన్ చరిత్ర సృష్టించారన్నారు. న్యాయం, ధర్మం జగన్ వైపున ఉన్నాయన్నారు. చంద్రబాబు పాలన అంతా మోసం, దగాలుతో కూడుకున్నదన్నారు. ధర్మం వైపున ఉన్న జగనన్నకు అందరూ అండగా నిలవాలని ఆయన కోరారు. మహిళా సాధికారతలో దేశానికే సీఎం జగన్ ఆదర్శంగా నిలిచారన్నారు. మహిళా సాధికారతలో దేశంలోనే సీఎం జగన్ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. దిశ చట్టంతో మహిళలకు రక్షణగా నిలబడుచున్నారన్నారు. మహిళలకు అన్ని రంగాలలో అండగా ప్రభుత్వం నిలుస్తుందన్నారు. మంచి చేసే జగన్‌పై విషం చిమ్ముతున్న తోడేళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలనీ హితవు పలికారు. ప్రజల కోసం అనునిత్యం కృషి చేస్తున్న సీఎం జగన్ పైన తోడేళ్ళు, గుంట నక్కలైన చంద్రబాబు అండ్ కో కలసి విషం చిమ్ముతున్నారన్నారు. వారి దుష్ప్రచారాలును తిప్పికొట్టాలని ఆయన కోరారు. జగన్ కన్నా ఎక్కువ సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పే ధైర్యం చంద్రబాబుకు ఉందా? అని ప్రశ్నించారు. జగన్ పాలనలో అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. సంక్షేమ పథకాలతో ప్రజలుకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారన్నారు. రూ.2.20 లక్షల కోట్ల నిధులను వివిధ సంక్షేమ పథకాల ద్వారా నేరుగా ప్రజలకు అందించిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. జగన్ ప్రభుత్వం కన్నా ఎక్కువగా సంక్షేమ పథకాలు ఇస్తామని చెప్పే ధైర్యం చంద్రబాబుకు లేదన్నారు. మహిళలకు సీఎం జగనన్న చేస్తున్న మేలు మరువలేమంటూ మహిళలు సీఎం జగనన్న చిత్రపటానికి ఈ సందర్భంగా పాలాభిషేకం నిర్వహించారు. దిబ్బిడి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దొండ రాంబాబు, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, డ్వాక్రా మహిళలు, అధికారులు పాల్గొన్నారు.

## శ్రీరామమూర్తి సేవలు ప్రశంసనీయం : ప్రభుత్వ విప్ ధర్మశ్రీ



మాడుగుల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

ప్రజా ప్రతినిధిగా గ్రామ అభివృద్ధికి, ఉద్యోగిగా ప్రజలకు, ఉమ్మడి రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా తోటి ఉద్యోగులకు ఈర్ల శ్రీరామ మూర్తి అందించిన సేవలో ప్రశంసనీయమని ప్రభుత్వం విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కొనియాడారు. శనివారం మాధవ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఈర్ల జన్మదిన వేడుకలు ఆత్మీయ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీరామమూర్తినీ సత్కరించి కొనియాడారు. ఈ సందర్భంగా ఈర్ల రచించిన గ్రామ అభ్యుదయం పుస్తకాన్ని, క్యాలెండర్ను ఆయన ఆవిష్కరించారు. అలాగే కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. నిరంతర కృషి వలుడైన శ్రీరామ్ మూర్తి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఇంకా ఈ సభలో మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్, కోస్తా కారిడార్ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ చొక్కాకుల వెంకటరావు, జిల్లా అటవీ శాఖ అధికారి శంకర్, విశ్రాంత ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలనాయుడు, ఎంపీపీ గాడి కాసులమ్మ, మాజీ ఎంపీపీ జివి సత్యనారాయణ, మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు, షుగర్స్ మాజీ ఛైర్మన్ గూనూరు మల్లు నాయుడు, సుగర్స్ ఏవో పివీ రమణమూర్తి, బుచ్చయ్యపేట జడ్పిటిసి దొండ రాంబాబు, కే.అప్పలనాయుడు, ఏవీఎస్ ప్రసాద్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఏడువాక సత్యారావు, వెలమ సంఘం అధ్యక్షుడు చినబాబు, వి.అప్పారావు, నాగేశ్వరరావు, కలింగ రామనాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభిమానులు గ్రామ ఉద్యోగులు మిత్రులు పెద్ద ఎత్తున శ్రీరామమూర్తిని సత్కరించారు.

## పంచాయితీల అభివృద్ధికి నిరంతరం కృషి చేయండి

### పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించండి : డిపిఓ శిరీష రాణి



మాడుగుల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

గ్రామపంచాయితీలో పారిశుధ్య నిర్వహణ, మం చినీటి సరఫరా, పంచాయితీ పరిపాలనపై గ్రామ పంచాయితీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారిం చాలని అనకాపల్లి జిల్లా పంచాయతీ అధికారిని ఆర్ శిరీష రాణి ఆదేశించారు. శనివారం మాడుగుల మండలం వీరవిల్లి అగ్రహారంలో ఎంపీడీవో మీన కుమారితో కలిసి ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో గల గ్రేట్ ఫోర్, గ్రేట్ ఫైవ్ గ్రామ కార్యదర్శులతో ఆమె సమావేశమై పంచాయితీలో అమలు జరుగుతున్న కార్యక్రమాలను సమీక్షించారు. పంచాయితీలు అభివృద్ధికి మూలమైన ఇల్లు పన్నులు వసూలపై ప్రత్యేక దృష్టి సారించాలని, పారిశుధ్యాన్ని ఎప్పటికప్పుడు మెరుగుపరుస్తూ రక్షిత మంచినీరు అందజేయాలని సూచించారు. అలాగే సంపదనిచ్చే షేడ్స్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సాధించాలని కోరారు. మొత్తం మీద పంచాయతీ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కార్యదర్శిల విధివిధానాలు బాధ్యతలు రికార్డులు నిర్వహణ వడ్డీ వివిధ విషయాలపై పలు సూచనలు చేశారు. ముఖ్యంగా వర్షాలు పడుతున్న సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా చెత్తతో సంపదనిచ్చే షెడ్లను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గాయపడ్డ దేశం కార్యకర్తకు ఆర్థిక సాయం



మాడుగుల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గ పరిధి లోగల కె.కోటపాడు మండలం సింగన్నదొరపాలెం గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన తెలుగుదేశం కార్యకర్త జమ్మాల గణపతిని శనివారం మాడుగుల నియోజక వర్గం తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాద రావు పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితుడు వైద్య ఖర్చులు నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేసి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పైలాతో పాటు సర్పంచ్ వెలగల పైడంనాయుడు, వెలగల దేముడునాయుడు, వెలగల రాజేష్, వెలగల గణపతి, పిల్లల రమణ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ ఆసరాతో మహిళలకు చేయూత



డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర

**సాలూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :**
సాలూరు పట్టణ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో వైయస్సార్ ఆసరా ద్వారా మహిళలకు మూడో విడత రుణమాఫీ చెక్కును అందించే కార్యక్రమం మున్సిపల్ కమీషనర్ హనుమంత్ శంకర్రావు ఆద్వర్యంలో మెప్మా సీఎంఎం పుష్పా శనివారం ఉదయం నిర్వహించగా డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మహిళా అక్క చెల్లెమ్మలు ఈ పథకం ద్వారా అందిస్తున్న నగదుతో వారు వ్యాపార అభివృద్ధి చేసుకుని కుటుంబంతో సంతోషంగా ఉన్నా రన్నారు. అనంతరం స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉపముఖ్యమంత్రి చేతుల మీదుగా సుమారు 5 కోట్ల 57 లక్షల రూపాయల చెక్కును అందించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ, వైస్ చైర్మన్ జరజాపు దీప్తి, వంగపండు అప్పలనాయుడు, గిరి రఘు, రాపాక మాధవరావు, గొర్లె వెంకటరమణ, జగన్, పిరిడి రామకృష్ణ, మెప్మా సిబ్బంది గణపతి, ఆర్పీలు పాల్గొన్నారు.

# పకడ్బందీగా పదోతరగతి పరీక్షలు నిర్వహిస్తాం

– ఎంఇఒ సత్యనారాయణ



**శృంగవరపుకోట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :**
ఈ నెల 3వతేదీ నుంచి 18వరకు జరగనున్న పదోతరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించనున్నామని మండల విద్యా శాఖాధికారి పి.సత్య నారాయణ తెలిపారు. శనివారం ఆయన "ప్రభాతవార్త"తో మాట్లాడుతూ మండలంలో ఉన్న మొత్తం 21 ప్రభుత్వ, ప్రైవేటు హైస్కూల్స్ కు సంబంధించి 916 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. ఎస్.కోటలో మొత్తం నాలుగు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ బాలుర, బాలికల హైస్కూల్స్ అలాగే నారాయణ (కేంబ్రిడ్జ)స్కూల్, రవీంద్రభారతి స్కూల్స్‌లను ఏర్పాటు చేశామన్నారు. తిమిడి, వీరనారాయణం, కొట్టాం, ఏపిఆర్ఎస్(బాలికలు)తాటిపూడి హైస్కూల్స్‌కు సంబంధించి మొత్తం 171 మంది విద్యార్థులకు జామి, వేపాడ, గంట్యాడ మండలాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ పరీక్షలు ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఇక ఉదయం 8.45 నుంచి 9.30 వరకు మాత్రమే పరీక్షా కేంద్రంలోనికి విద్యార్థులను అనుమతిస్తామని తెలిపారు. పరీక్షా కేంద్రాలు వద్ద విధ్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. మొత్తం మీద పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించనున్నామని ఎంఇఓ సత్యనారాయణ తెలిపారు.

# పది పరీక్షలకు ముందుస్తు ఏర్పాటు



**తెర్లాం ఏప్రిల్ 1 ప్రభాతవార్త :**
ఈనెల 3వ తేది నుంచి 18వరకు జరగనున్న పదోతరగతి తరగతిపరీక్షలు సక్రమంగా నిర్వహించేందుకు ముందుస్తు ఏర్పాట్లలను విద్యాశాఖ చేపట్టింది. వాటిని పరిశీలించేందుకు మండల విద్యాశాఖాధికారి జె.త్రినాద్‌రావు శనివారం మండలంలోని పెరుమాలి, తెర్లాం తదితర పరీక్ష కేంద్రాలను పరిశీలించి ఈ పరీక్షల నిర్వహణ కోసం అన్ని కేంద్రాలలో మౌలిక సదుపాయాలు, పరీక్షల నిర్వహణ సిబ్బంది, త్రాగునీటి సౌకర్యం, బెంచీల ఏర్పాటు, లైట్స్ ఫ్యాన్స్, మరుగుదొడ్ల సౌకర్యం తదితర అంశాలు పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగింది. పరీక్షలు ప్రశాంతంగా, ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా సమర్థవంతంగా నిర్వహణ చేయాలని పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లను, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్‌ను కోరడం జరిగింది. పరీక్షల నిర్వహణ కోసం పోలీస్ బందోబస్తు, వైద్య సౌకర్యం, ఆర్టీసీ ద్వారా ఉచిత రవాణా సౌకర్యం కల్పన పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఏవిధమైన ఎలక్ట్రానిక్ వస్తువులు గానీ, సెల్ ఫోన్లు గానీ ఇతరత్రా ఏవిధమైన పత్రాలు గానీ తీసుకు రాకూడదని తెలియ జేయడం అయినది. ఈ సందర్భంగా ఆయనతో పాటు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

# సంగీతానికి పుట్టినిల్లు విజయనగరం



– మాధవపెద్ది సురేష్

**విజయనగరం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :**
విజయనగరం సంగీతానికి పుట్టినిల్లు అని ప్రముఖ సినీ సంగీత దర్శకుడు మాధవపెద్ది సురేష్ పేర్కొన్నారు. ఈ రోజు ఆయన జిల్లాలో పర్యటించిన నేపథ్యంలో ఆయనను ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకులు సముద్రాల గురుప్రసాద్ ఆయనను ఉచిత రీతిని సత్కరించారు. ఈ సందర్భంగా మాధవపెద్ది మాట్లాడుతూ విజయనగరంతో తనకు విడదీయరాని అనుబంధం ఉందని, వాజీ ఛానల్ నిర్వహించిన పాటలపల్లకీలో కార్యక్రమంలో పాల్గొన్నానని, బిఏ నారాయణ, ధనంజయ్ వంటివారిని వెండితెరకు పరిచయం చేసానన్నారు. సంగీతం సార్వజనీనమైనదని, ట్యూన్‌కు పాట ఇవ్వడం కంటే, రాసిన పాటకు ట్యూన్ చేయడాన్ని ఇష్టపడతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ యూత్ సర్వీసెస్ డైరక్టర్ కెఆర్‌కె రాజు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదిక విద్యుత్ స్తంబాలకు మరమ్మతులు



**మక్కువ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :**
మండలంలో శుక్రవారం ఈదురు గాలులతో వర్షం కురవడంతో విద్యుత్ తీగలపై ట్రాన్స్‌ఫార్మర్లపై చెట్లు విరిగి పడటం వల్ల 16 విద్యుత్ స్తంభాలు, 7 ట్రాన్స్‌ఫార్మర్లు నష్ట పోయాయి. సమాచారం అందుకున్న విద్యుత్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన రాత్రింబవళ్లు శ్రమించి మరమ్మతుకు గురైన విద్యుత్ స్తంభాలను, ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే మరమ్మతులు జరిగాయి. మార్కొండపుట్టి ప్రధాన కూడలిలో చింత చెట్టు విరిగి కరెంటు తీగలపై పడటం వల్ల మార్కొండపుట్టి ఎలక్ట్రికల్ ఫీడర్ మొత్తం గ్రామాలకు కరెంటు లేని పరిస్థితి ఏర్పడటం వల్ల విద్యుత్ అధికారులు శుక్రవారం రాత్రి తెల్లవారులు శ్రమించి విద్యుత్‌ను పునరుద్ధరించారు.

# మా నమ్మకం నువ్వే జగన్ కిట్లు పంపిణీ



**దత్తిరాజేరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :**
మండలంలోని అన్ని సచివాలయ కార్యాలయాలకు మా నమ్మకం నువ్వే జగన్ కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందని జెసిఎస్ కన్వీనర్ మహదేవ్ ఫణీంద్ర అన్నారు. మండలంలోని టిబూర్జివలస, కన్నాం. పంచాయతీలకు శనివారం జగనన్న కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. గ్రామ సచివాలయంలో సచివాలయ కన్వీనర్ గృహ సారధులు ప్రతి ఇంటింటికి వెళ్లి జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని, గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి ఈ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి వారి సమస్యలు సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ క్రాంతికుమార్ జిల్లా టెలికాం డైరెక్టర్ చిరంజీవి పాల్గొన్నారు.

# క్రికెట్ బెట్టింగ్ రాయుళ్లపై ప్రత్యేక నిఘా



**రేగిడి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :**
ఐపిఎల్ 2023 సీజన్ ప్రారంభం కావడంతో బెట్టింగ్ రాయుళ్లపై ప్రత్యేక నిఘా ఉంచుతున్నట్లు స్థానిక ఎస్సై ఈ.శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో పలు చోట్ల బెట్టింగులు జరుగుతున్నాయని తమ దృష్టిలో ఉందని కావున ప్రత్యేక నిఘా ఉంచడం జరుగుతుందన్నారు. ఐపిఎల్ 2023 సీజన్ ముగిసినంత వరకు బెట్టింగ్ స్థావరాలు ఉన్నా, బెట్టింగ్ కట్టిన వ్యక్తులు తమ దృష్టికి వచ్చినా వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రీనివాస్ హెచ్చరించారు.

# ఎలక్షన్ టీం బదిలీలకు రంగం సిద్ధం!

## కలెక్టర్, ఎస్పీలకు స్థాన చలనం?





**విజయనగరం కార్పొరేషన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :**
రాష్ట్రంలో పెద్దఎత్తున ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు బదిలీలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్న నేపథ్యంలో విజయనగరం జిల్లా కలెక్టర్ ఎ.సూర్య కుమారి, జిల్లా ఎస్పీ ఎం.దీపికకు బదిలీ చేయనున్నట్లు విశ్వసనీయవర్గాలు ద్వారా తెలిసింది. రాష్ట్రంలో ఎన్నికలకు మరో ఏడాది మాత్రం సమయం ఉండటంతో ప్రస్తుతం జరిగే ఈ బదిలీలు అత్యంత కీలకంగా భావిస్తున్నారు. కలెక్టర్, ఎస్పీలకు బదిలీలు జరుగుతాయని చాలా రోజులు నుంచి ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు జరిగే ఈ బదిలీలు ఎలక్షన్ టీమ్‌గా అధికార వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి, ఎస్పీ దీపిక సమర్థవంతంగా పని చేశారనే మంచిపేరు సంపాదించుకున్నారు. ముఖ్యంగా ముందుస్తు ఎన్నికలు జరుగుతాయనే ప్రచారం జరుగుతుండటంతో కలెక్టర్, ఎస్పీలకు బదిలీలు తప్పదనే ప్రచారం కూడా జరుగుతోంది. కలెక్టర్లు, ఎస్పీలతో పాటు మున్సిపల్ కార్పొరేషన్ల కమీషనర్లను కూడా బదిలీ చేస్తారని తెలుస్తోంది.

# మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

– ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు

– ఎంపీ బెల్లానతో కలిసి ఆసరా చెక్కుల పంపిణీ



**నెల్లిమర్ల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :**
మహిళల సంక్షేమానికి తమ వైసిపి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. స్థానిక బయిరెడ్డి సూర్య నారాయణ కళ్యాణ మండపం ఆవరణలో శనివారం జరిగిన కార్యక్రమంలో మెప్మా మహిళలకు ఆసరా పథకం కింద సున్నా వడ్డీ చెక్కులను ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ బడ్డుకొండ మాట్లాడుతూ ముందుగా ఇచ్చిన మాట ప్రకారం సిఎం జగన్మోహనరెడ్డి రాష్ట్రంలో డ్వాక్రా , మెప్మా మహిళలందరికీ సున్నా వడ్డీ పథకాన్ని సమర్థవంతంగా అమలుచేశారని అన్నారు. మూడు సంవత్సరాలుగా సున్నా వడ్డీ చెక్కులను ఇస్తున్నామని, ఇది శుభపరిణామమని అన్నారు. మహిళా మణులు గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వ పాలనకు తేడా తెలుసుకోవాలని బడ్డుకొండ సూచించారు. కేవలం మహిళకు ఆసరాతో పాటుచేయూత, అమ్మఒడి తదితర పథకాలు అమలు చేస్తున్న సిఎం జగన్మోహనరెడ్డిదేనని అన్నారు. జగన్ ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని ఆయన కోరారు. నెల్లిమర్ల నగర పంచాయితీ పరిధిలో 406 మహిళా పొదుపు సంఘాలకు చెందిన 4187 మంది మహిళలకు 2 కోట్ల 49 లక్షలు వడ్డీ మాఫీ సొమ్ము మంజూరు అయిందని ఆయన వివరించారు. ఈ సభలో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ సిఎం జగన్మోహనరెడ్డి పాలన మిగిలిన సిఎంలకు ఆదర్శమన్నారు. ఈ తరహా సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా అమలు కావడంలేదని , ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పంచాయితీ ఛైర్‌పర్సన్ బంగారు సరోజినితో పాటు నగర పంచాయితీ వైసిపి కమిటి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, వైస్ చైర్మన్‌లు సముద్రపు రామారావు, కౌన్సిలర్లు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్, రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, ఆర్ అండ్ బి కార్పొరేషన్ డైరెక్టర్ నౌపడ శ్రీనివాసరావు, టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు కనకల హైమావతి, మెప్మా జిల్లా పిడి బి.సుధాకరరావు, తహసీల్దార్ కెవి రమణరాజు, నగర పంచాయితీ కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్, మెప్మా సిఎంఎం దన్నాన గోవిందరావు, మేనేజర్ టివిఎస్ విశ్వేశ్వరరావు, ఆర్ఐ కోరాడ త్రినాధనాయుడు, బి.శ్రీనివాసరావు, సచివాలయాల కన్వీనర్ మజ్జి గణేష్, ఆర్‌పిలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ బాధితునికి ఆర్థిక చేయూత



**గరివిడి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :**
ఆపదలో ఉన్నవారికి ఆర్థిక చేయూత అందివ్వడంలో ఎల్లప్పుడూ ముందుండే వాకాడ గోపి శనివారం ఓ కిడ్నీ వ్యాధి గ్రస్తుడికి పది వేలు ఆర్థిక సాయం అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఆకలి పెనవేసుకున్న బతుకులకు, అన్నార్తులకు నిరంతరం ఆదుకునే గోపి, గరివిడికి చెందిన బలివాడ రమేష్ అనే కిడ్నీ రోగికి శనివారం పది వేలు వైద్యం నిమిత్తం అందించి తన దయారదహృదయాన్ని చాటుకున్నారు. పేదలతోపాటు ఆపదలో ఉన్నవారిని అక్కున చేర్చుకునే ఉదారస్వభావి గోపి దాతృత్వానికి పలువురు అభినందించారు. కాగా కిడ్నీ బాదితుడు బలివాడ రమేష్‌కి గరివిడికి చెందిన వైకాపానాయకులు, ప్రజాప్రతినిధులు, బమ్మిడి అప్పలస్వామి, పి.కుమార్, నీలాద్రి సూర్యనారాయణ, బాగురమేష్, వలిరెడి వాసు, 11 వేలు రూపాయలు ఆర్థిక సాయం చేశారు. గోపితోపాటు మితగా ప్రజాప్రతినిధులు 21 వేలు కిడ్నీ బాధితునికి అందివ్వడం ముదావహం. సేవతో పాటు ఆర్థికసాయాన్ని అందించే గరివిడి ప్రజాప్రతినిదులు, నాయకులు పలువురు అభినందనలతో ముంచెత్తారు.

# కారు బోల్తా..! ఎంపిపికి తప్పిన ప్రమాదం

**బొండపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :**
కారు బోల్తాపడిన సంఘటనలో బొండపల్లి ఎంపిపి చల్ల చలంనాయుడుకి స్వల్పగాయాలు అయ్యాయి. శనివారం బొండపల్లి మండలంలోని అంబటివలస జాతీయరహదారి వద్ద ఈ సంఘటన చోటు చేసుకుంది. విజయనగరం నుంచి ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించే క్రమంలో ఎంపిపి చల్ల తన వాహనాన్ని బాగా ఎడమవైపునకు మళ్ళించే క్రమంలో చెట్టును ఢీ కొట్టడం జరిగింది. దీంతో కారు బొండపల్లి ఎంపిపి చల్లా చల్లనాయుడు కారు అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో ఎంపిపి చల్ల కారు అద్దాలను పగులగొట్టి బయటకు రావడం జరిగింది. కాగా శనివారం వైఎస్సార్ ఆసరా బహిరంగ సభ ముగిసిన అనంతరం ఎంపిపి విజయనగరం బయలుదేరే క్రమంలో అంబటివలస వద్ద ఈ ప్రమాదం జరిగింది.

# ఛలో ఢిల్లీని జయప్రదం చేయండి



**పాచిపెంట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :**
ఈనెల ఐదున ఢిల్లీలో జరిగే కౌలు రైతులు సమస్యలు పరిష్కరించనందుకు నిరసనగా లక్షలాదిమంది కౌలు రైతుల బయలుదేరే కార్యక్రమం జయప్రదం చేయాలని సి ఐ టి యు నాయకులు కోరాడ ఈశ్వరరావు శనివారం కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమం గడివలస గ్రామంలో రైతు సంఘం నాయకులతో కొద్దిసేపు మాట్లాడుతూ కౌలు రైతులందరినీ సమయత్తము చేయాలన్నారు. రైతుసంఘం నాయకులు గంట కృష్ణ మట్టపర్తి విశ్వేశ్వరరావు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సాలాపు సూర్యనారాయణ కౌలురైతు సంఘం నాయకులు కె.సత్యనారాయణలు కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మోడీ అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కారుచౌకగా కార్పొరేట్ శక్తులకు అమ్మకాలకు పెట్టి దేశ స్వాతంత్రం కోసం వీరులు త్యాగాన్ని తుంగలో తొక్కారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కేరళ తరహాలో రోజుకి 600 రూపాయలు వేతనం ఉపాధి కూలీకి చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని 250 రోజులు ఉపాధి పనులు ఇవ్వాలని ఉపాధి హామీని రక్షించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం కనీస వేతనం 26,000 వేతనం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు పై సమస్యలన్నీ మానేసి మోడీ ప్రభుత్వం అంబానీ ఆదానిలకు సేవా చేసే కార్యక్రమం లోనే నిమగ్నమైందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మాట మీద నిలబడాలని అన్నారు పై సమస్యలు పరిష్కారం చేయడం జరగకపోతే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త
ఆదివారం, 02 ఏప్రిల్ 2023

# విద్య, వైద్య రంగాలకు పెద్ద పీట

– ఎమ్మెల్యే అప్పలనరసయ్య



**గజపతినగరం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :**
తమ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని స్థానిక శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్య అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, వైద్య రంగాలు తమ ప్రభుత్వానికి రెండు కళ్లుగా అభివర్ణించారు. గతంలో ఏ ప్రభుత్వాలు విద్య, వైద్య రంగాలకు కల్పించని ప్రాధాన్యత, తమ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. నాడు-నేడుతో పాఠశాలల స్వరూపమే మారిందన్నారు. కార్పొరేట్ విద్యకు పోటీగా ప్రభుత్వ పాఠశాలను తయారు చేసిందన్నారు. ప్రతి గ్రామానికి ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందివ్వడం గొప్ప విషయమన్నారు. మండలంలో మరో అదనపు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ అద్భుత ఫలితాలను సాధిస్తుందన్నారు. జిల్లాలో ఎక్కడ వంద శాతం సచివాలయ భవనాలు అందుబాటులోకి రాలేదని, మండలంలో నూటికి నూరు శాతం సచివాలయ భవనాలు పూర్తి కావడం ప్రజాప్రతినిధుల చిత్త శుద్ధికి నిదర్శనమన్నారు. ఖరీఫ్‌లో ప్రభుత్వము రైతుల వద్ద నుంచి పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఒకే ఒక కాంట్రాక్టర్ ఉండడం వలన విద్యుత్‌కి సంబంధించిన పనుల్లో కొంత అలసత్వం ఏర్పడుతుందని, రెండో కాంట్రాక్టర్ నియామకంతో ఈ పరిస్థితి అధిగమించవచ్చునన్నారు.

**సాదాసీదాగా మండల సమావేశం :**
అయితే, అంతకు ముందు ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక అధ్యక్షతన జరిగిన మండల సమావేశం సాదాసీదాగా జరిగింది. అధికారులు తమ శాఖల పనితీరును సమావేశంలో వివరించడం, సర్పంచులు ఎంపీటీసీలు ప్రేక్షక పాత్ర వహించడంతో సమావేశం చప్పగా సాగింది .ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక, జడ్పిటిసి గార తౌడు, వైస్ ఎంపీపీలు కర్రి శ్రీదేవి ,గెద్ద దమయంతి, ఎంపీడీవో పప్పు సుదర్శనం, తహశీల్దార్ ఎం.అరుణ కుమారి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నగరాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి : డిప్యూటీ స్పీకర్ కోలగట్ల



**విజయనగరం కార్పొరేషన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :**
నగరాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. శంకుస్థాపన వారోత్సవాల్లో భాగంగా 60.38 లక్షల రూపాయలతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరమేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ ఇసరపు రేవతీదేవి, వార్డు సభ్యులు బోనెల ధనలక్ష్మి, సుంకర నారాయణస్వామి, తోగురోతు సంధ్యారాణి, వైసీపీ జోనల్ ఇన్‌చార్జి డాక్టర్ వి.ఎస్.ప్రసాద్, నగరపాలక సంస్థ ఈఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలన చట్టాన్ని

# పకడ్బందీగా అమలు చేయండి

– రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్ కేసలి అప్పారావు



**గుర్ల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :**
బాల్య వివాహాల నిర్మూలనకు అధికారులు, ప్రజాప్రతినిధులు కలసి కట్టుగా పనిచేసి పూర్తిస్థాయిలో అదుపు చేయాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్ కేసలి అప్పారావు పిలుపునిచ్చారు. అధికారులు ఉదాసీనంగా ఉండటం వల్ల బాల్య వివాహాల నిర్మూలన అమల్లో విఫలమవుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం గుర్లలోని ఎంపీడీవో కార్యాలయంలో మహిళ శిశు అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ బాల్య వివాహాలకు మూల కారణాలను విశ్లేషించుకోవాలన్నారు. ప్రాజెక్టు డైరెక్టర్ శాంతకుమారి మాట్లాడుతూ బాల్య వివాహాలపై మరింత అవగాహన రావాలన్నారు. డిసిపిఒ సత్యనారాయణ మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు గురించి వివరించారు. జెడ్పీటీసీ ఎస్.అప్పలనాయుడు మాట్లాడుతూ గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించడం ద్వారా మరింత అవగాహన కల్పించవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యార్థులు చదువు, క్రమశిక్షణ కలిగి ఉండాలని ఎంపీపీ పి.ప్రమీల అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఒ కళ్యాణి, సీడీపీఒ ఆరుద్ర, డిటి సూర్యనారాయణ, ఎస్బీసీసీ జిల్లా కోఆర్డినేటర్ బి.రామకృష్ణ, వైస్ ఎంపీపీ టి.తిరుపతిరావు, అంగన్వాడీ సూపర్‌వైజర్లు, మహిళా సంరక్షణ కార్యదర్శులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖాదర్‌బాబా దర్బార్‌లో 9వ రోజు ఇఫ్తియార్ లంగర్



**విజయనగరం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :**
పవిత్ర రంజాన్ తొమ్మిదో రోజు ఉపవాస దినాన్ని పురస్కరించుకుని హజరత్ ఖాదర్ బాబా ఔలియా దర్గా దర్బార్ షరీఫ్‌లో శనివారం సాయంత్రం ' ఇఫ్తియార్ లంగర్ ' ఘనంగా జరిగింది. దర్గా దర్బార్ షరీఫ్ ధర్మకర్త డా.ఎం.డీ. ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ(ఖలీల్ బాబు) ప్రేమ పూర్వక ఇఫ్తార్ దావత్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా రంజాన్ ఉపవాస దీక్షలు చేసిన ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు పరిసర ప్రాంత ప్రజలకు ఖాదర్ బాబా అన్న ప్రసాదాన్ని అందించారు.

# క్రాస్ ప్రోగ్రాన్ని ప్రారంభించిన ఎంపిపి



**గజపతినగరం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :**
ఈ వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు క్రాస్ ప్రోగ్రాం ద్వారా చర్యలు చేపడుతున్నట్లు ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఆమె జడ్పిటిసి గారతౌడుతో కలిసి క్రాస్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పప్పు సుదర్శనం, వైస్ ఎంపీపీలు కర్రి శ్రీదేవి, గెద్ద దమయంతి, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ నాని బాబు, సర్పంచ్ బెల్లాన త్రినాధరావు, కర్రి రామనాయుడు, కర్రి నానాజీ, గేదెల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యం అందించడంపై నిర్లక్ష్యం వద్దు

### ఆసుపత్రులకు అవసరమగు వసతులన్నింటిని కల్పిస్తాం : జిల్లా పరిషత్ చైర్మన్



విజయనగరం టౌన్, ఏప్రిల్1 (ప్రభాత వార్త) :
అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వచ్చిన వారికి ముందుగా వైద్యం అందించాలని, పేషెంట్‌ను చూడకుండానే రిఫర్ చేయకూడదని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో పాము కాటు, విషం తీసుకున్నవారు, ప్రమాదాల బారిన పడిన వారు ప్రాణాపాయ స్థితిలో వచ్చిన వారికి తక్షణ వైద్యం చేసే పరిస్థితి ఉండాలన్నారు. జిల్లాకు వైద్య కళాశాల మంజూరైనందున ఎక్కువ ఆశలు ఉంటాయని, అందుకు తగ్గట్టుగా పని చేయాలని, ఏ ఒక్కరిని నిరాశ పరచకుండా వైద్యులు చూడాలన్నారు. ఆసుపత్రులకు ఎలాంటి సహకారం కావాలన్నా తమ దృష్టికి తెస్తే సహకరిస్తామన్నారు. శనివారం జిల్లా పరిషత్ చైర్మన్ ఛాంబర్‌లో ఆసుపత్రులలో మౌలిక సదుపాయాలు, అందిస్తున్న సేవలపై వైద్యాధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఓపి, శస్త్ర చికిత్సలు పెరగాలని, రిఫెరల్ కేసులు తగ్గాలన్నారు. సర్వజన ఆసుపత్రిలో సిటి స్కాన్, ఎంఆర్ఐ ఎక్విప్‌మెంట్ ప్రస్తుతం పని చేయడం లేదని తెలుస్తోందని అడిగారు. ఎన్ఆర్ఐ హాస్పిటల్‌తో పిపి మోడ్‌లో ఈ ఎక్విప్‌మెంట్‌ను ఏర్పాటు చేసిందని, రిపేర్ కోసం వారికే తెలియజేసామని, త్వరలో మరమ్మతులు అవుతాయని మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. పద్మ లీల తెలిపారు. మత్తు వైద్యుల పోస్టు తక్షణమే గోషాకు, సర్వజన ఆసుపత్రికి ఇద్దరి అవసరం ఉందని కోరారు. గోషాలో థియేటర్‌కు వినియోగించే ఆకు పచ్చని క్లాత్ అవసరం ఉందని, పేషెంట్‌లపై కప్పడానికి, వైద్యుల గౌన్ల కోసం సుమారు వెయ్యి మీటర్ల అవసరం ఉందని గోషా హెచ్ఓడి డా.అరుణ కుమారి కోరగా దివిస్ కంపెనీ వారితో చైర్మన్ మాట్లాడి సిఎస్ఆర్ క్రింద 5 లక్షల రూపాయలను ఆసుపత్రికి కేటాయించాలని కోరారు. అందుకు వారు అంగీకరించగా క్లాత్, వెంటనే 5 లక్షలకు అవసరమగు ప్రతిపాదనలు పంపించాలని చైర్మన్ సూచించారు. కుట్టు కోసం సెంచూరియన్ యునివర్సిటీ ప్రిన్సిపాల్ రాజుతో మాట్లాడి ఉచితంగా వైద్యుల కోసం గౌన్లు కుట్టించి ఇవ్వాలని కోరారు. చిన్న చిన్న పనులన్నింటిని, మౌలిక వసతులను 15 రోజుల్లో పూర్తి చేయాలని ఈఈ సత్య ప్రభాకర్‌కు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఇఓ డా.అశోక్ కుమార్, డిఎంహెచ్ఓ డా.రమణ కుమారి, డి.సి.హెచ్.ఎస్. డా.గౌరీ శంకర్, మెడికల్ కాలేజీ ప్రొఫెసర్లు, సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన ఉద్యాన శాఖ అధికారిని



మక్కువ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:
మండలంలో వీచిన ఈదురు గాలుల వలన మండలంలో చాలా వరకు ఉద్యాన పంటలు తీవ్ర నష్టానికి గురి కావడం జరిగింది. నష్టపోయిన పంటలను అంచనా వేయడానికి ఉద్యానశాఖ అధికారిని ప్రత్యూష భాను శనివారం వచ్చారు. అరటి, జీడి మామిడి, ఆయిల్ ఫామ్ వంటి ఉద్యాన పంటలను ఆమె సందర్శించి నష్టశాతాన్ని రికార్డ్ చేసుకున్నారు. గ్రామ విహెచ్ఎల్ ద్వారా మొత్తం నివేదిక సేకరించి ప్రభుత్వానికి అందజేస్తామని హెచ్ఓ తెలియజేశారు.

## నిరుద్యోగులను మోసగించిన ప్రభుత్వం



విజయనగరం టౌన్, ఏప్రిల్1 (ప్రభాత వార్త) :
అధికారంలోకి రాగానే 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని నిరుద్యోగులను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందని టిడిపి అధ్యక్షులు కిమిడి నాగర్జున అన్నారు. శనివారం జిల్లా టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు మూడు లక్షల ఉద్యోగాలు ఖాళీ ఉంటే నాలుగేళ్లలో ఒకసారి 10,145 ఉద్యోగాలకు జాబ్ కేలండర్ విడుదల చేశారని, అవి కూడా ఏ మేరకు భర్తీ చేశారో తెలియదన్నారు. కొత్త పరిశ్రమలు తీసుకురాకపోగా, చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన 17 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను తరిమేశారని చెప్పారు. తద్వారా 34 లక్షల ఉద్యోగాలను ఆంధ్రప్రదేశ్ యువత కోల్పోయారన్నారు. కేంద్రమంత్రి నివేదిక ప్రకారం గత మూడేళ్లలో 21,575 మంది యువత ఆత్మహత్యలు చేసుకున్నారని, ఇవన్నీ ప్రభుత్వ హత్యలేనని ఆరోపించారు. వైసిపి నాయకుల దందాల వల్లే పరిశ్రమలు రాష్ట్రం నుంచి వెళ్లిపోతున్నాయని తెలిపారు. గంజాయికి వైసిపి నాయకుల ప్రోత్సాహం వల్ల యువత మత్తుకు బానిస అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగాలు, పెట్టుబడులపై శ్వేతపత్రం విడుదల చేయాలని, ఇకనైనా మోసాలు ఆపి ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రసాదుల ప్రసాద్, కంది మురళినాయుడు, ముద్దాడ చంద్రశేఖర్, వేచలపు శ్రీను, కోండ్రు శ్రీను, అప్పలనాయుడు, చినబాబు తదితరులు పాల్గొన్నారు.

## గృహాలు నిర్మించిన వారికి బిల్లులు చెల్లించండి



సంతకవిటి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :
మండలంలో జగనన్న ఇల్లు నిర్మించు కున్న ప్రతి లబ్ధిదారుడికి తక్షణమే వాయిదాల ప్రకారం బిల్లులు చెల్లించాలని చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో రఘు నాథచారి హౌసింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం గరికిపాటి పంచాయతీ కొత్తపేట గ్రామంలో గృహ నిర్మాణ లబ్ధిదారులను వెళ్లి నిర్మించిన పరిశీలించడమే కాకుండా బిల్లుల చెల్లింపు విషయం కూడా ఆరా తీశారు. వివిధ దశలో ఉన్న దశల ప్రకారం బిల్లులు చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని హౌసింగ్ సూచించారు. లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన చర్యలు తప్పని హెచ్చరించారు.

## దళితులు ఐక్యంగా ఉండాలి

### – విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్



నెల్లిమర్ల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :
దళితులు ఐక్యంగా ఉండాలని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్ అన్నారు. నగర పంచాయితీ పరిధిలోని 14వ వార్డు గాంధీనగర్ ఎస్‌సి కాలనీలో దళితులు నిర్మించుకుం టున్న కమ్యూనిటీ హాలుకు జనా ప్రసాద్, రమణమ్మ దంపతులు భూమి పూజ, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ దళితులు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకునేందుకు ప్రయత్నించాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న రిజర్వేషన్‌లను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కమ్యూనిటీ హాలు నిర్మాణానికి తన వంతుగా లక్ష రూపాయిలు విరాళంగా అందజేస్తున్నట్లు ప్రకటించారు. ఎస్‌సి కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రధానంగా మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపడతానని జనా ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్‌తో పాటు ఆయన సతీమణి జనా రమణమ్మ, ఆ వార్డు కౌన్సిలర్ జనా సంధ్యారాణి, దళిత సంఘం ప్రతినిధి బంగారు రాము తదితరులు పాల్గొన్నారు.

## ఒకవైపు సంక్షేమం... మరోవైపు అభివృద్ధి

### నగరమేయర్ వెంపడాపు విజయలక్ష్మి



విజయనగరం కార్పొరేషన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :
ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదర్శపాలన అందిస్తున్నారని నగరమేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. నగరంలోని 20వ డివిజన్ శాంతినగర్‌లో గడప గడపకు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, ఆయా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇసరపు రేవతీదేవి, 40వ డివిజన్ కార్పొరేటర్ కంటుభుక్త తవిటినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

### క్యాంపస్ ఇంటర్వ్యూల్లో

## 61 మంది అవంతి విద్యార్థులకు ఉద్యోగాలు



గరివిడి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :
స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం టి.వి.ఎస్.గ్రూప్‌కి చెందిన వీల్స్ ఇండియా లిమిటెడ్ (చెన్నై) సంస్థ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 61 మంది ఇంజనీరింగ్ డిప్లమా విద్యార్థులు ఉద్యోగాలు పొందారు. వీల్స్ ఇండియా సంస్థ హెచ్.ఆర్ డిప్యూటీ మేనేజర్ ఎ.దివాకర్ వివిధ కళాశాలలకు చెందిన 256 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా 61 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. 1962 నుంచి టివిఎస్ సంస్థ కొనసాగుతోందని, దేశంలో గల వివిధ ప్రాంతాల్లో 15 శాఖలు ఉన్నాయన్నారు. 4200 కోట్లు టర్నోవర్ చేస్తున్న టివిఎస్ గ్రూప్‌లో ఉద్యోగాలు పొందడం విద్యార్థులు భవిష్యత్‌కి పునాదన్నారు. విద్యార్థులు సామర్థ్యాన్ని బట్టి ఏడాదికి రెండున్నర లక్షల నుంచి 4 లక్షల వరకు వార్షికాదాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కళాశాల యాజమాన్య ప్రతినిధులు, అధ్యాపక బృందం పర్యవేక్షణలో జరిగిన రాత, ఇంటర్వ్యూల్లో ఉద్యోగాలు పొందిన 61 మంది డిప్లమా, ఇంజనీరింగ్ విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, పరిపాలనాధికారి జి.అనిల్‌కుమార్, కళాశాల ప్లేస్‌మెంటు అధికారులు ఎన్.చంద్రశేఖర్, ఎం.మనోజ్‌కుమార్‌లు శుభాకాంక్షలు తెలిపారు. మరిన్ని ప్రాంగణ ఎంపికలు కళాశాలల నిర్వహిస్తామని యాజమాన్య ప్రతినిధులు వెల్లడించారు.

## ఉచిత ఆరోగ్యసేవలకు ఇంటింటి సర్వే



విజయనగరం కార్పొరేషన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :
విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలోని 13వ వార్డు సచివాలయం పరిధిలో వార్డు హెల్త్ సెక్రటరీ డి.స్వర్ణ లత ఇంటింటి సర్వే చేపట్టారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతల ఆరోగ్య పరిస్థితు లపై ఆరా తీసి వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాలు చేపట్టారు. ఎన్.సి,డి.సి.డి ద్వారా ప్రజలకు ఎటువంటి జబ్బులు ఉన్నాయనే విషయాన్ని తెలుసుకునేందుకు సర్వే చేశారు. ముఖ్యంగా బిపి, సుగర్, నోటి క్యాన్సర్, రొమ్ముక్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ తదితర విషయాలపై కూడా ఇంటింటి సర్వే చేశారు. సార్వత్రిక ఆరోగ్యపరీక్షలు కార్యక్రమం ద్వారా ప్రజలకు అందించే ఆరోగ్యసేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్వర్ణలత మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆరోగ్యజాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## వైయస్సార్ ఆసరా సభా స్థలాన్ని పరిశీలించిన ఎంపీపీ

దత్తిరాజేరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :
నేడు వైయస్సార్ ఆసరా సమావేశం కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు అన్నారు. ఆదివారం జరిగే మూడో విడత వైయస్సార్ ఆసరా సంబరాలుకు. 10 వేలు మంది డ్వాక్రా మహిళలు వస్తారని స్థానిక విలేకరులకు తెలియజేశారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, గజపతినగరం, బొత్స అప్పలనర్సయ్య, ప్రజాప్రతినిధులు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమానికి మండల అధికారులు అందరూ హాజరు అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపీపీ బమ్మిడి అప్పలనాయుడు, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, ఏరియా కోఆర్డినేటర్ లక్ష్మంనాయుడు, జిల్లా బీసీ సెల్ చైర్మన్ మంత్రి అప్పలనాయుడు, జేపీసీ కన్వీనర్ ఫణీంద్ర, ఏపిఎం అచ్యుతరావు, జిల్లా టెలికం మెంబర్ చిరంజీవి పాల్గొన్నారు.

## సఖి గ్రూపుల ద్వారా సక్రమంగా సేవలు అందించాలి

### – ఎంపీపీ ఉమా లక్ష్మి



తెర్లాం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :
సఖి గ్రూప్ ఏర్పాటు చేసి, బాలికలకు సక్రమంగా ఆహారం, విద్య, వైద్యంతో పాటు సామాజిక అంశాలపై అవగాహన కల్పించాలని ఎంపీపీ నర్సుపల్లి ఉమా లక్ష్మి పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఏపీఎం తామరాపల్లి రాము ఆధ్వర్యంలో జరిగిన 9 నుంచి 19 సంవత్సరాల వయస్సు లోపు గల బాలికలకు అనేక రకాల సౌకర్యాలు కల్పించేందుకు సభను ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంనకు అధ్యక్షత వహించిన ఎంపీపీ మాట్లాడుతూ రేపటి సమాజానికి ఆరోగ్యకరమైన, తెలివైన వారిని అందించేందుకు గాను ప్రభుత్వం ఈ సఖిగ్రూపు లను ఏర్పాటు చేసిందన్నారు. అలాగే ఎంపీడీఓ శంబంగి రామకృష్ణ మాట్లాడుతూ కిషోర బాలికల భవిష్యత్తు కోసం వారిని విద్యావంతులుగాను, ఆరోగ్యవంతులుగాను, తీర్చిదిద్దడానికి స్వశక్తితో ఎదగడానికి, స్వావలంభన సాధించడానికి అవసరమైన అవకాశాలను అందించడమే సఖి గ్రూపు ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు. 9 నుండి 19 ఏళ్ళ మధ్య ఉన్న బాలికలను గుర్తించి, ప్రతి గ్రామంలో కనీసం ఒక గ్రూప్‌ను ఏర్పాటు చేయాలని, ఈ గ్రూప్‌ను ముందుండి నడిపించడానికి మహిళా పోలీస్, ఏఎన్ఎం, ఆశ, అంగన్వాడీ కార్యకర్త, ఎన్.వై.కే ప్రతినిధులు ముఖ్యంగా ఉపాధ్యాయురాలు నిర్వాహకులుగా వ్యవహరిస్తారని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో నెలవారీగా, అవసరం పడినప్పుడు సఖి సమావేశాలు నిర్వహించి ఆరోగ్యం, పోషకాహారం, మహిళా రక్షణ, ముందస్తు పెళ్లిళ్లు, తక్కువ వయస్సులో గర్భం దాల్చడం వల్ల కలిగే నష్టాలు, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతలపై అవగాహన కలిగించాలని తెలిపారు. కిషోర బాలికలకు శిక్షణ నిచ్చుటకు సాఫ్ట్ స్కిల్స్, వృత్తి నైపుణ్య కోర్స్ లలో డిఆర్‌డిఏ, మెప్మ ద్వారా శిక్షణలను అందించడం జరుగుతుందని తెలిపారు.

### రాజాం ప్రభుత్వాసుపత్రిలో

## ఆరోగ్యశ్రీ సేవలు నిండుకున్నాయి




రాజాం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ఆరోగ్యశ్రీ సేవలు రాజాం ప్రాంతీయ ఆసుపత్రిలో మాత్రం ఎటువంటి కార్యకలాపాలు చేయడం లేదు. ఆరోగ్యశ్రీ సేవలో పనిచేస్తున్న సిబ్బందికి ఎటువంటి అవగాహన లేక పోవడంతో ఈ విధంగా ఆస్పత్రిలో ఎటువంటి సేవలు అందడం లేదని ఆసుపత్రికి వచ్చిన రోగులు వాపోతున్నారు. తక్షణమే ఆసుపత్రి ఆరోగ్యశ్రీ సేవలు సంపూర్ణంగా అందరికీ అందేవిధంగా తగిన అవగాహన కలిగిన సిబ్బందిని నియమించాల్సిందిగా బాధితులు కోరుతున్నారు.

## క్షేత్ర సహాయకురాలిగా భాగ్యలక్ష్మి నియామకం



గజపతినగరం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :
మండలంలోని మదుపాడ గ్రామ పంచాయతీ నూతన క్షేత్ర సహాయకులుగా కె.భాగ్యలక్ష్మి నియామకం జరిగినట్లు ఉపాధి హామీ ఏపీవో రామారావు శని వారం తెలిపారు. ఈ నియామక పత్రాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక, జడ్పిటిసి గార తౌడు చేతుల మీదుగా భాగ్య లక్ష్మీ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు కర్రి శ్రీదేవి, గద్ద దమయంతి, సర్పంచ్‌లు బెల్లాన త్రినాథరావు, కె.పైడపునాయుడు పాల్గొన్నారు.

## తోటపల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు

గరుగుబిల్లి, ఏప్రిల్1 (ప్రభాత వార్త) :
తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి, పద్మావతి అమ్మవారి ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా పలు ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ వెంకటేశ్వరస్వామి, పద్మావతి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, మంగళాశాసనములు, విశేష హోమాలు తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం భక్తులకు సర్వదర్శనం కార్యక్రమానికి అనుమతించారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదాలను అందజేయడం జరిగిందని దేవస్థానం కార్యనిర్వాహన అధికారి బుద్ధ మహాలక్ష్మీనగేష్ తెలిపారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన కార్యక్రమం పార్వతీపురానికి చెందిన ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, జ్యోతి దంపతుల సహకారంతో నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది పోలిరాజు, వడ్డీ మహేశ్వరరావు పాల్గొన్నారు.

## హిల్‌క్రిస్ట్ ఆస్తిని కాపాడేందుకు కార్యాచరణ




విజయనగరం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :
విశాఖ నగరంలో ఉన్న హిల్ క్రిస్ట్ ఆస్తిని కాపాడే విధంగా సిబిసిఎన్ సి ఆధ్వర్యంలో ఉమ్మడిగా పోరాడేందుకు కార్యాచరణను ఖరారు చేశారు. శనివారం విజయనగరంలో ఉన్న సిమ్స్ బాప్టిస్ట్ చర్చిలో సంఘమిత్ర ఆర్.ఎస్.జాన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉత్తర సర్కార్ల జిల్లాలో నుంచి పలువురు ప్రముఖులు, సిబిసిఎన్‌సి సభ్యులు పాల్గొన్నారు. విశాఖనగరంలో ఉన్న హిల్ క్రిస్ట్ ఆస్తిని కాపాడే విధంగా సిబిసిఎన్ ఎటువంటి కార్యాచరణను తీసుకుని ముందుకు వెళ్ళాలనే అంశాలపై ఈసమావేశంలో చర్చించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సిబిసిఎన్‌సి ఆస్తుల పరిరక్షణ కమిటీ కన్వీనర్ సంఘమిత్ర ఆర్.ఎస్.జాన్ వివరించారు. 1975 మద్రాసు హైకోర్టు తీర్పు ద్వారా సిబిఎం ఆస్తులు సిబిసిఎన్‌సికి దాఖలు చేయడం జరిగిందని తెలిపారు. కొన్ని రకాల కారణాలు వల్ల కొంత మంది స్వార్థపరులు సిబిసిఎన్‌సిలో అనైక్యతను అనుకూలంగా మార్చుకుని సంస్థ ఆస్తులను అన్యాక్రాంతం చేస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తూ, విశాఖ నగరంలో ఉన్న హిల్‌క్రిస్ట్ ఆస్తిని కాపాడే ప్రయత్నంలో భాగంగా అందరూ కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. దేవుడు మాన్యం ను పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దృష్టి సారించాలని కోరారు. ఇటువంటి వాటిని ప్రభుత్వం చూస్తూ ఊరుకుంటే క్రైస్తవ సమాజం సహించబోదని హెచ్చరించారు. అధికారపార్టీ ఎంపీ ఈ స్థలంలో చేసిన భూమి పూజ పనులను తప్పు పట్టారు. హిల్ క్రిస్ట్ ఆస్తిపై పూర్తి హక్కులు సిబిసి ఎన్‌సి కలిగివున్నదని ఆయన స్పష్టం చేశారు. కాబట్టి ఆ స్థలంలో నిర్మించే వాణిజ్య భవనాలను ఎవరైతే కొంటారో భవిష్యత్తులో ఇబ్బందులు పడతారని ఆయన హితవు పలికారు. 2009లో కోర్టు డిక్రీ ద్వారా టైటిల్ రైట్ ఎవరికి దాఖలు చేయడం జరగలేదు , 2017లో హైకోర్టు స్టే టస్ కి ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ఇటువంటి పరిస్థితిలో భూమిపై సిబిసిఎన్ సికి మాత్రమే హక్కులు కలిగివున్నది వివరించారు. విలువైన హిల్ క్రిస్ట్ ఆస్తిని కాపాడేందుకు ఈనెల 2న అన్ని చర్చి లలో ప్రత్యేక ప్రార్థనలు, 9న ప్రజాప్రతినిధులకు వినతులు, 16న అన్ని సంఘాలు తో కలిపి నల్ల బ్యాడ్జీలతో కూడిన నిరసన,17న జిల్లా కలెక్టర్లు ద్వారా ముఖ్యమంత్రి కి వినతులు,23న రిలే దీక్షలు ఎక్కడికక్కడ చేపడతామని తెలిపారు. అదేవిధంగా ఛలో విశాఖ, విజయవాడ లో ధర్నా చౌక్ వద్ద నిరసన దీక్షలు పెద్ద ఎత్తున చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు కార్యాచరణను ఖరారు చేశామని తెలిపారు.

## ప్రమాదం నుంచి బయట పడిన బాలుడు



శృంగవరపుకోట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :
మండలంలోని గవరపాలెం గ్రామంలో శ్రీరామనవమి రోజున ఆలయం వద్ద మధ్యాహ్నం ఏర్పాటు చేసిన అన్న సమరాధన కార్యక్రమానికి సంబంధించి నిర్వహించిన వంటకాలు కార్యక్రమంలో గ్రామానికి చెందిన శశికుమార్ అనే అయిదేళ్ల బాలుడు సాంబారు టబ్‌లో అనుకోకుండా పడిపోయాడు. వెంటనే స్థానికులు బాలుడిని విజయనగరం మహారాజా ఆశుపత్రికి తరలించారు. అయితే బాలుడు పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడ నుంచి విశాఖ కేజిహెచ్‌కు తరలించారు. ఈమేరకు కేజిహెచ్ వైద్యులు బాలుడు శశికుమార్‌కు మెరుగైన వైద్యం అందించారు. శశికుమార్ు మొహం బాగం నుంచి నడుమ బాగం వరకు బాగా కాలిపోయింది. ప్రస్తుతం బాలుడు శశికుమార్ ప్రమాదం నుంచి బయట పడ్డాడని కోలుకుంటున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు.

### నిరుద్యోగ యువత భవితతో

## ఆటలాడుకుంటున్న వైసీపీ ప్రభుత్వం

### – మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి



ఎల్.కోట ఏప్రిల్1 (ప్రభాత వార్త) :
యువత భవిష్యత్ నాశనం చేస్తూ వైసీపీ ప్రభుత్వం, సీఎం జగన్మోహన్ రెడ్డి ఆటలాడుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆరోపించారు. శనివారం ఎల్.కోటలోని ఆమె స్వగృహంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వ పాలనను దుయ్యబట్టారు. గడిచిన నాలుగేళ్ల వైసీపీ పాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారు ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. అధికారంలోకి రాగానే 2.30 లక్షలు ఉద్యోగాలు భర్తీ, ప్రతి ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ అంటూ ప్రగల్బాలు పలికిన జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగులను నిలువునా మోసం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఉద్యోగాలకు నోటిఫికేషన్ లేదని, రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాక, స్వయం ఉపాధికి ప్రభుత్వం నుంచి సహకారం లేక యువత భవిష్యత్ ప్రశ్నర్థకంగా మారిందన్నారు. ఉపాధి, ఉద్యోగాలు లేక రాష్ట్రంలో గత మూడేళ్లు 21,575 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని పార్లమెంట్ సాక్షిగా కేంద్రమంత్రి చెప్పారని తెలిపారు. సి.ఎం.ఐ.ఇనివేదిక ప్రకారం రాష్ట్రంలో 2019 ఏప్రిల్ నాటికి 4.0 శాతం ఉన్న నిరుద్యోగిత శాతం డిసెంబర్ 2022 నాటికి 7.7 శాతానికి పెరిగిందన్నారు. టిడిపి 5 ఏళ్ల పరిపాలనలో పరిశ్రమల ద్వారా మూడు లక్షల మందికి ఉద్యోగాలు కల్పించారని నాటి మంత్రి మేకపాటి గౌతంరెడ్డి అసెంబ్లీలో చెప్పారని గుర్తు చేశారు. కానీ నాలుగేళ్ల వైసీపీ పాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారు? ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. టిడిపి హయాంలో రెండుసార్లు డిఎస్సి నిర్వహించి, 18 వేల ఉద్యోగాలు ఇచ్చామని, కానీ ప్రతి ఏటా మెగా డిఎస్సి అన్న జగన్మోహన్‌రెడ్డి ఒక్క టీచర్ నిరుద్యోగమైన భర్తీ చేయలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నింటికీ కారణం అసమర్థ, చేతకాని పరిపాలనేనని, జగన్ ఇకనైనా యువతను మోసం చేయడం మానేసి వెంటనే ఉద్యోగాలకు జాబ్ కేలండర్ ప్రకటించాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్ని భర్తీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, వేపాడ టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, సోంపురం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొర్రుపోటు రాము, గొర్రుపోటు ప్రసాద్, వీలుపర్తి పంచాయితీ ఉపాధ్యక్షులు గోకాడ మద్దాలు (అచ్చెం నాయుడు), వీలుపర్తి మిల్క్ సొసైటీ ప్రెసిడెంట్ గోకాడ నాగభూషణం, మాజీ సర్పంచ్ చల్లా వెంకటరావు, బొజనంకి మహేశ్వరరావు, గుంటపల్లి దేముడునాయుడు, కోటాన అప్పలనాయుడు, అవతారము, నిరుజోగి బంగారునాయుడు, సింగరాయి నిరుజోగి అమ్మతల్లినాయుడు, జగ్గయ్యపేట నాగిరెడ్డి ముత్యాలనాయుడు, వల్లంపూడి మాజీ ఎంపీటీసీ గోకాడ సత్యం, గొల్జాం టీడీపీ సీనియర్ నాయకులు అక్కిరెడ్డి వెంకటరమణ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హోంగార్డు సంక్షేమానికే కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ

### – జిల్లా ఎస్పీ ఎం.దీపిక



విజయనగరం క్రైం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :
జిల్లా పోలీసు ఉద్యోగులు, హెరింగార్డ్సు కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సర్వ సభ్య సమావేశం జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ఎస్పీ ఎం. దీపిక ముఖ్య అతిధిగా హాజర్ వతతత జిల్లా పోలీసు ఉద్యోగులు, హెరింగార్డ్సు అభివృద్ధి, సంక్షేమంలో భాగంగా వారి ఆర్థిక అవసరాలను తీర్చుకొనేందుకుగాను తక్కువ వడ్డీకే రుణ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. సొసైటీ లాభాలను అందరికి వర్తించే విధంగా చేయడంతోపాటు, ప్రతీ సంవత్సరం పురోగభివృద్ధి సాధిస్తుందన్నారు. ఇందులో వచ్చినలాభాల నుండి సొసైటీ సభ్యుల పిల్లలను చదువులో ప్రోత్సహించేందుకు ప్రతీ సంవత్సరం స్కాలర్షిప్లను కూడా అందిస్తున్నామన్నారు. పోలీసు ఉద్యోగులకు మరింత లబ్ధి చేకూర్చుటలో భాగంగా సభ్యుల అంగీకారంతో వ్యక్తిగత రుణాల మంజూరు పరిమితిని మరింతగా పెంచి, వాటిపై వడ్డీ రేటును కూడా తగ్గించామన్నారు. సభ్యుల పిల్లల వివాహాలకు ప్రత్యేకంగా రూ. 7లక్షల రుణ సౌకర్యం కల్పించేందుకు గాను నిర్ణయించామని జిల్లా ఎస్పీ ఎం.దీపిక తెలిపారు. పోలీసు ఉద్యోగుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న జిల్లా ఎస్పీ కృషిని పలువురు పోలీసు ఉద్యోగులు, పోలీసు అధికారుల సంఘం కొనియాడారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన పోలీసు ఉద్యోగుల కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సభ్యుల పిల్లలకు జిల్లా ఎస్పీ ఎం.దీపిక రూ. 41,500/ల నగదును స్కాలర్ షిప్ లు అందజేసారు. ఈ సందర్భంగా పోలీసు ఉద్యోగుల పిల్లలతో జిల్లా ఎస్పీ మమేకమై, మంచి లక్ష్యాలను నిర్దేశించుకొని, జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అదనపు ఎస్పీ ఎం.ఎం. సోల్మన్, ఎఆర్ డిఎస్పీ ఎల్.శేషాద్రి, ఎస్బీ సిఐ రుద్రశేఖర్, ఆర్డీలుబి.రమణమూర్తి, టివిఆర్కే కుమార్, సొసైటీ సెక్రటరీ నీలకంఠం నాయుడు, పోలీసు అధికారుల సంఘం అడహక్ అధ్యక్షులు కె. శ్రీనివాసరావు, డైరెక్టర్లు రామకృష్ణ, ఈశ్వరరావు, రమణారావు, చిన్నారావు, విజయచందర్, హెరింగార్డ్సు సొసైటీ సెక్రటరీ సుశీల డైరెక్టర్లు పాల్గొన్నారు.

మాజీ శాసన సభ్యులు తిప్పల గురు మూర్తిరెడ్డి జన్మదిన సందర్భంగా శనివారం ఆయన స్వగృహంలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారీటైం బోర్డు చైర్మన్ కాయల





వెంకటరెడ్డి. ఆయన ముఖ్య నాయకులు, అభిమా నులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని గురుమూర్తిరెడ్డికి శుభా కాంక్షలు తెలిపారు. (విశాఖపట్నం -ప్రభాతవార్త)

## నాసాలో విజయదుంధిబి మోగించిన రవీంద్రభారతి విద్యార్థులు



విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

నేషనల్ ఏరోనాటిక్స్ మరియు స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (ఎన్ఏఎస్ఏ) లో దక్షిణ భారతావనిలోనే ప్రప్రథమంగా 2009వ సంవత్సరములో మొదలైన రవీంద్రభారతి విద్యాసంస్థల ప్రస్థానంగత 14 సంవత్సరాలుగా రవీంద్రభారతి విద్యాసంస్థల ప్రణాళికా రచన, విధివిధానాల క్రమశిక్షణలో ఆయుధాలుగా మంచి ప్రతి సంవత్సరము విజయబావుటా ఎగురవేస్తూ రవీంద్రభారతికి సాటి ఏ సంస్థ కాదుపోటి అంటూ వివిధ అంశాలలో విజయదుందుభి మోగిస్తున్న ఏకైక విద్యాసంస్థ రవీంద్రభారతి మాత్రమే అని పాఠశాల యాజమాన్యం తెలియజేసింది. ప్రతి సంవత్సరమువలె ఈ విద్యాసంవత్సరంకూడా 14వ అంతర్జాతీయ అంతరిక్ష అభివృద్ధి సమ్మేళనం (ఐఎస్డిసి) 2023 సంవత్సరం సందర్భంగా జాతీయ అంతరిక్ష కమిటీ ఆధ్వర్యంలో ఫ్రిస్కో, టెక్సాస్‌లో జరగబోతున్న కార్యక్రమంలో విజేతలకు బహుమతులను అందజేయు కార్యక్రమం (అమెరికా సంయుక్త రాష్ట్రాల) నిర్వహిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా 4500 ప్రవేశాలు, 19దేశాలు, 26వేల మంది విద్యార్థులు పాల్గొనగా అందులో ప్రపంచ తృతీయ బహుమతిని రవీంద్రభారతి విద్యాసంస్థల నుంచి జానస్ ప్రాజెక్ట్ విశిష్ట బహుమతిని సాధించిందని రవీంద్రభారతి విద్యాసంస్థల చైర్మన్ ఎంఎస్ మణి మరియు డైరెక్టర్ ఎం రేవంత్ తెలియజేస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తూ విజేతవై జగజ్జేతలై నిలిచిన విద్యార్థులను ఆశీరదిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## సమస్యలపై వెంటనే స్పందించే సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి నిర్ణయాలు ఆదర్శనీయం

### సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున

జగదాంబ, ఏప్రిల్1, ప్రభాతవార్త



స్వర్గీయ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆలోచనలు తన ఎదుగుదలకు ఉపయోగ పడ్డాయని, అధేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్ని వర్గాల వారికి సమ ప్రాధాన్యం ఇస్తుచేపడుతున్న కార్యక్రమాలు, ఇచ్చిన మాట నెరవేర్చడం వంటి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తనకు ఎంతో ఆదర్శనీయంగా ఉందని రాష్ట్ర సాంఘిక శాఖా మాత్యులు మేరుగు నాగార్జున పేర్కొన్నారు. శనివారం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞానకేంద్రంలో సీనియర్ న్యాయవాది, రాష్ట్ర బార్‌కౌన్సిల్ సభ్యుడు బైపా అరుణ్‌కుమార్ గౌరవ అతిథిగా, న్యాయవాది ఫషీయుద్దీన్ అధ్యక్షతన జరిగిన ఆత్మీయ అభినందన సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తనకు విశాఖపట్నంకు ఎంతో మంచి అనుభవం ఉందని, విశాఖ అంటే ఇది దేవుడిచ్చిన వరంగా భావిస్తున్నానన్నారు. ఎందుకంటే తాను ఆంధ్రా యూనివర్శిటిలో రీసెర్చ్ స్కాలర్‌గా, పిహెచ్‌డి, అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా మరెన్నో విధాలుగా ఇక్కడ ఎదిగానన్నారు. స్వర్గీయ రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా పలుపర్యాయాలు విధులు నిర్వహించానన్నారు. వైఎస్ జగన్‌మోహనరెడ్డిగారు తనపై నమ్మకం ఉంచి 2019లో మంత్రి పదవినిచ్చారని, తనశాయశక్తులా అవసరం అనుకుని వచ్చే వారికి ఏదోఒక విధంగా సహాయపడాలన్నదే తన వర్ష్యోద్దేశ్యంగా పనిచేస్తున్నానన్నారు. రాష్ట్ర బార్‌కౌన్సిల్ సభ్యుడు బైపా అరుణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి సామాజిక సేవలోను, క్రియాశీలక రాజకీయాల్లో చురుగ్గా పనిచేస్తు ఎపి రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్‌గా ఎన్నో సమస్యలపై స్పందించిన వ్యక్తి డా.మేరుగు నాగార్జున అని కొనియాడారు. ఈ సభకు వాగుపల్లి చిన్నారావు స్వాగతవచనాలు పలుకగా, డా.తిగురుపల్లి బోసుబాబు ఆహ్వానితుల విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా ఆంధ్రా యూనివర్శిటి ప్రొఫెసర్లు, సిబ్బంది, రీసెర్చ్ స్కాలర్లు, న్యాయవాదులు, మేధావులు, అభిమానులు హాజరై డా.మేరుగు నాగార్జునను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశాఖజిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతపల్లిరాంబాబు, ప్రధానకార్యదర్శి పైలాశ్రీనివాసరావు, బూత్‌టక్కర్, స్పెషల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఫర్ ఎక్సైజ్ తాళ్ళ వెంకటరమణ, కార్పొరేటర్ కెవిఎన్ శశికళ, కదిరిరాము, గుడిపల్లిసుబ్బారావు, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## 9న మానవ హక్కుల కౌన్సిల్ సర్వసభ్య సమావేశం

జగదాంబ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



మానవ హక్కుల సర్వసభ్యసమావేశాన్ని నగరంలో 9వ తేదీన డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞానకేంద్రంలో నిర్వహించనున్నట్టు కౌన్సిల్‌రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యాంప్రసాద్ తెలిపారు. శనివారం హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్‌కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సమావేశంలో అనేక అంశాలపై చర్చించి భవిష్యత్‌లో అనుసరించాల్సిన ప్రనాళికలను ఖరారు చేస్తామన్నారు. మానవ హక్కుల పరిరక్షణ విషయంలో రాజీపడకుండా నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ప్రజల్లో మానవ హక్కులపై మరింత అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు రూపకల్పన చేస్తామని తెలిపారు. ప్రజలను చైతన్యం చేస్తూ వారి హక్కులను పరిరక్షించేందుకు తమ కైన్సిసల్‌పనిచేస్తుందని స్పష్టంచేసారు. అధేవిధంగా మానవ హక్కుల కమిషన్, మానవ హక్కుల కోర్టుల పనితీరుపై చర్చ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు మంత్రిశాంప్రసాద్‌చెప్పారు. ఈ చర్చా కార్యమ్రంలో న్యాయనిపుణులు, మేధావులతోపాటు మానవ హక్కుల కౌన్సిల్‌రాష్ట్ర నాయకులు విశాఖ బార్ అసోసియేషన అధ్యక్షులు చింతపల్లి రాంబాబు, కార్యదర్శి పైలా సన్యాసిరావు, అసోసియేషణ్ సభ్యులను ఘనంగా సత్కరించనున్నట్టు మంత్రిశ్యాంప్రసాద్ తెలిపారు. వారితోపాటు మానవ హక్కుల కౌన్సిల్ వివిధ జిల్లాల ప్రతినిధులు రాష్ట్ర నాయకులు పాల్గొంటారని మంత్రిశ్యాంప్రసాద్ తెలిపారు.

## గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే శిక్షార్హులు

### జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి

అనకాపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

జిల్లాలో ఎక్కడైనా గర్భస్థ పిండ నిర్ధారణ పరీక్షలు చేసినట్టయితే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లాకలెక్టర్‌రవిపట్టన్‌శెట్టి అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన నెట్‌ఎక్సెవీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాస్థాయి అడ్వయిజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యాధుల గుర్తింపు తదితర పరీక్షలకు నిర్వహించే యంత్రాలతో పిండపరీక్షలు చేయకుండా నిరోధిచాలన్నారు. అటువంటి వారిపై క్రిమినల్‌కేసు నమోదు చేయాలన్నారు. ఆడపిల్లలు తక్కువగా ఉన్న మండలాలలను గుర్తించి ఆ ప్రాంతంలో అవగాన కార్యక్రమాలు నిర్వహిం చాలన్నారు. అధికారులు విధిగా స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేయాలని చట్టంపై విస్తృతమైన ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ వెబ్ ఎక్స్‌కార్యక్రమంలో జిల్లావైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ.హేమంత్, అడిషనల్ జిల్లా జడ్జి , ఆడిషనల్ ఎస్పీ, డాక్టర్ అనూరాధ, డాక్టర్ విజయకుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటరావు, డిఐఒ డాక్టర్ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్‌డిపి ఎపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా మన్నిము లక్ష్మిపూజ

జగదాంబ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా మన్నిము లక్ష్మిపూజ నియమితులయ్యారు. భారత్ సమాజ్ డెవలప్‌మెంట్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు చింతాడ సూర్యం మాట్లడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హిళా అధ్యఒఉలుగా లక్ష్మిపూజను ఎన్ని ఏసి ప్రకటించడం చాలా సంతోషంగా ఉందన్నారు. పార్టీమహిళలకు ఎక్కువప్రాధా న్యతను ఇస్తుందన్నారు. ముఖ్యంగా లక్ష్మిపూజ విజయవాడ, ఏలూరు, గుంటూరు, కాకినాడ, కోనసీమ, రాజమంరడి విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలో అనేక సేవలు అందించారన్నారు. ప్రజలలో అనేకమైన సేవాకార్యక్రమాలు చేస్తూ ప్రజలకుచాలా అందుబాటులో ఉన్నారన్నారు. విద్యావంతులు మంచి పట్టుఉన్న వారు భారత సమాజ్‌డెవలప్‌పార్టీలో రాష్ట్ర మహిలల అధ్యక్షులుగా భాధితులను అప్పచెప్పడం జరిగిందని, జాతీయ అధ్యక్షులు సంతోషం వ్యక్తం చేశారని చింతాడ సూర్యం తెలిపారు.

## గీతం వర్సిటీకి ఐఇఇఇ అవార్డులు

రుషికొండ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



ప్రపంచంలోని అతిపెద్ద వృత్తి నిపుణుల సంస్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్స్ (ఐఇఇఇ) గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాల జీలోని ఐఇఇఇ విద్యార్థి విభాగాన్ని ఈ ఏడాది అత్యుత్తమ విభాగంగా గుర్తిస్తూ (ఔట్ స్టాండింగ్ స్టూడెంట్ ఛాప్టర్) అవార్డును అందజేసింది దీంతో పాటు విద్యార్థులను సాంకేతికంగా ప్రోత్సహిస్తు వృత్తి నైపుణ్యాలను పెంచడంలో కృషి చేస్తున్న స్టూడెంట్ బ్రాంచి కౌన్సిలర్ మరియు ఫ్యాకల్టీ సభ్యులు డాక్టర్ మహ్మద్‌లకు అత్తుత్తమ స్టూడెంట్ వలంటీర్ అవార్డులను అందించింది. నిరంతరం కార్యక్రమాలతో పాటు నూతన సభ్యులను ప్రోత్సహించడం విద్యార్థులలో ఐఇఇఇ పట్ల అవగాహన పెంచడం ద్వారా ఈ గుర్తింపు లభించినట్లు అవార్డు గ్రహీతులు తెలిపారు కాగా వీరిని శనివారం జరిగిన కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ టెకా్నలజీ డీన్ ప్రొఫెసర్ సి విజయశేఖర్, ఇఇసిఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ జెబి సెవెన్‌లైన్ సిఎస్ఇ విభాగం అధిపతి ఆర్ శిరీష అభినందించారు.

## నారీ పురస్కార్-2023 అవార్డు స్వీకరించిన ఆశాజ్యోతి

జగదాంబ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



ప్రతిష్టాత్మకమైన నారీ పురస్కార్- 2023 అవార్డు స్వీకరించడం ఆనందంగా ఉందని సన్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆశాజ్యోతి అన్నారు. హైదరాబాద్ జెఆర్సీ కన్వెన్షన్ హాల్లో హెచ్‌ఎంటివి ఆధ్వర్యంలో నారీ పురస్కారం 2023 సన్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆశాజ్యోతి ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, తెలంగాణ విద్యాశాఖ మంత్రి మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా చేతుల మీదుగా ఆమె పురస్కారాన్ని స్వీకరించారు. మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని ఆ దిశగా తన వంతు కృషిచేస్తానని ఆశాజ్యోతి తెలిపారు.

## రాష్ట్రంలో రహదారులకు మహర్ధశ

5వ పేజీ తరువాయి

కల్పించనున్నట్లు తెలిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో సమాజిక సమీకరణలు పాటించడానికి కొత్త క్యాబినెట్ ఏర్పాటు చాలా ఉందనేది సీఎం ఆలోచన, ఇటీవలే జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్నికైన పలువురిని మంత్రి వర్గంలోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. మర్రి రాజశేఖర్‌తో పాటు (2023) గవర్నర్ కోటాలో (14జూన్ 2021) ఎన్నికైన తోట త్రిమూర్తులు పేర్లు వినిపిస్తున్నాయి. ప్రస్తుత క్యాబినెట్‌లో ఉన్న చిలకలూరి నియోజకవర్గం కి చెందిన విడుదల రజినీని తొలగించాలి.

## లక్ష్యానికి మించి ఆస్తి పన్ను వసూలు

5వ పేజీ తరువాయి

వివిధ సంస్థలు, తమ ఆస్తి పన్నులను భారీస్థాయిలో కట్టారన్నారు. జీవీఎంసీ గత ఆర్థిక సంవత్సరం 324.24 కోట్లు వసూలు చేయడం జరిగిందని ఈ ఆర్థిక సంవత్సరం రూ.375 కోట్లు వసూలే లక్ష్యంగా నిర్దేశించామని, నగర మేయర్ జీవీఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ (రెవెన్యూ) డిప్యూటీ కమిషనర్ (రెవిన్యూ) జోనల్ కమిషనర్లు రెవెన్యూ అధికారులు రెవిన్యూ జోనల్ కమిషనర్లు రెవెన్యూ అధికారులు రెవిన్యూ సిబ్బంది నిరతరం కృషి ఫలితంగా రాత్రి 9గంటల వరకు 416.50 కోట్లు వసూలు అయిందని రాత్రి 12గంటలకు అన్ని సౌకర్య కేంద్రాలు పని చేస్తున్నందున ఈ వసూలు ఇంకా పెరిగే అవకాశం ఉందన్నారు. పన్ను చెల్లించి నగరాభివృద్ధికి సహకార అందించిన ప్రతి పౌరుడికి ధన్యవాదాలు సకాలంలో ఆస్తి పన్ను చెల్లించి విశాఖ నగరపాలక సంస్థకు తమ చేయూత నిచ్చి నగరాభివృద్ధికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి అలాగే ఆస్తి పన్ను వసూలుకు సహాకారం అందించిన ప్రజాప్రతినిధులు డిప్యూటీ మేయర్లు, స్టాండింగ్ కమిటీ సభ్యులు, ఫ్లోర్ లీడర్లు, కార్పొరేటర్లు, జీవీఎంసీ అధికారులు, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలకు మీడియా ప్రతినిధులకు నగర మేయర్, జీవీఎంసీ కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు.

## 2024 ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ప్రజలు బ్రహ్మరథం పడతారు

5వ పేజీ తరువాయి

ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్‌లీడర్ బాణాల శ్రీనివాసారావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ సారిపిల్లి గోవింద్ కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి, ఆళ్ల లీలావతి శ్రీనివాసరావు, పి ఉషశ్రీ, కె కామేశ్వరి, విప్రసాద్, రెయ్యి వెంకటరమణ, చల్లా రజిని ఈశ్వరరావు, కె వియన్ శశికళ, కోఆప్షన్ మెంబర్ సేనాపతి అప్పారావు, వార్డు అధ్యక్షులు జివి రమణ, పైడి రమణ, పీలా వెంకటలక్ష్మి, నీలి రవి, దుప్పలపూడి శ్రీనివాసరావు, కిరణ్, రాజు, యువజన విభాగం జోనల్ ఇంచార్జి యం సునీల్, డైరెక్టర్లు రాముడు, శ్రీను నూకరావు, ప్రసాద్, రవి, దిడ్డి రమేష్ పైడి శ్రీను, మధు, జిల్లా సంస్కృతిక విభాగం అధ్యక్షురాలు బి రాధ, సెసిఎస్ మండల ఇంచార్జి మరళీక్రిష్ణ రెడ్డి, బులుసు జగదీష్, వెంగళరావు, కృష్ణారావు, మాస్టర్ అమర్‌రెడ్డి, సీనియర్ నాయకులు, సచివాలయం కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## మొదటి త్రైమాసికంలో పన్ను తర్వాత లాభాలు సాధించగలదు

5వ పేజీ తరువాయి

కార్యకలాపాలను తిరిగి ప్రారంబించే దిశగా గణనీయమైన పురోగతిని సాధించగలిగింది అని ఆయన అన్నారు. ఇది రినైల్‌కి ముడిసరుకు భద్రతను అందించడమే కాకుండా డివిడెండ్ల రూపంలో ఆదాయాన్ని కూడా అందిస్తుంది అని అతుల్‌భట్ అన్నారు. అందుబాటులో ఉన్న వనరులతో ఉత్పత్తిని పెంచడం కోసం వర్క్స్ విభాగం కృషిని భట్ అభినందిస్తూ కార్యకలాపాల విషయంలో కంపెనీ చరిత్రలోనే అత్యంత కష్టతరమైన సంవత్సరంలో మేము విజయవంతంగా ప్రయాణించాము రోజుకు సుమారు 13000 టన్నుల సెలియాబెల్ ఉక్కు ఉత్పత్తిలో మేము ఫినిష్డ్ స్టీల్ ఉత్పత్తిని రోజుకు 12,500 టన్నులకు పెంచాము మొత్తం సంవత్సరానికి 2 బ్లాస్ట్ ఫర్నేస్‌ల నుంచి హాట్‌మెటల్ ఉత్పత్తి అన్ని ఎక్స్‌పాన్షన్ మిల్స్ నుంచి ఫినిష్డ్ స్టీల్ ఉత్పత్తి ప్రారంభమైనప్పటి నుంచి ఏ సంవత్సరానికైనా అత్యుత్తమ ఉత్పాదన సాధించినట్టు అతుల్ భట్ తెలిపారు. కష్టతరమైన పోటీ వ్యాపార వాతావరణం మధ్య మార్కెట్‌లో మా వాటాను పొందేందుకు కష్టమర్ల నుంచి ముందస్తు చెల్లింపులు మొదలైన వాటి బహుళ కార్యక్రమాలు చేపట్టి వాణిజ్య నైపుణ్యం చూపిన మార్కెటింగ్ సిబ్బందిని అతుల్‌భట్ అభినందించారు. కాష్ ఫ్లో మరియు ట్రెజరీ నిర్వహణలో ఆర్థిక చతురతను ప్రదర్శించిన ఫైనాన్స్ విభాగం యొక్క కృషిని కూడా ఆయన ప్రశంసించారు. డికె మహంతి డైరెక్టర్ (కమర్షియల్) ఎకె జనరల్ మేనేజర్ వివిధ విభాగాల అధిపతులు, సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు స్టీల్ ఎగ్జిక్యూటివ్స్ అసోసియేషన్ ప్రతినిధులు ట్రేడ్ యూనియన్‌ల సభ్యులు ఎస్సీ, ఎస్టీ ప్రతినిధులు మరియు ఓబిసి సంఘాలు, విప్స్ నుంచి ప్రతినిధులు కూడా సమావేశానికి హాజరయ్యారు.

## వైఎస్సార్ కళ్యాణమస్తు చెక్కుల పంపిణీ

అనకాపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



జివిఎంసి 80వ వార్డు అంబేడ్కర్ నగర్ 23వ సచివలయంలో శనివారం వైయస్సార్ కళ్యాణమస్తు పథకం ద్వారా 50 వేల రూపాయల చెక్కును అందచేసారు. ఇటీవల వివాహమైన వేల్పుల పుణ్యవతి ప్రశాంత్ నూతన దంపతులకు కార్పొరేటర్ కొణతాల నీలిమభాస్కర్ 50 వేల రూపాయల చెక్కును అందచేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఇటువంటి సంక్షేమ కార్యక్రమాలను చేయడం ద్వారా పేద ప్రజలకు ఎంతోఉపయోగపడుతుందని తద్వారా పేదవారు కూడా తమకు అన్న జగనన్న ఉన్నాడనే భరోసాతో ఉన్నారన్నారు. అలాగే వైఎస్సార్ కళ్యాణమస్తు పథకం ద్వారా నిరుపేదలైన కుటుంబాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ సెక్రటరీ జి.సతీష్, వెల్ఫేర్ సెక్రటరీ బి.ఈశ్వరరావు, విల్లూరి శేఖర్, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## లంకవానిపాలెంలో మూడో విడత వైఎస్ఆర్ ఆసరా రుణమాఫీ

5వ పేజీ తరువాయి

అభివృద్ధి మంత్రి బూడి ముత్యాలనాయుడుకు ఘన స్వాగతం పలికేందుకు భారీగా తరలివచ్చిన లంకవానిపాలెం గ్రామ అక్కచెల్లమ్మలు తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాసంగా నాట్స్ జానపద సంబరాలు

5వ పేజీ తరువాయి



పెదవీరరాజు, తెలుగు పదం తెలుగు పద్యం మీద మాట్లాడిన మాటలు అందరిని కట్టిపడేసింది. భాషే రమ్యం సేవే గమ్యం అనే నినాదంతో జన్మభూమికి కూడా సేవ చేయాలని తలంపుతో జానపద కళని విస్తృతంగా ముందుకు తీసుకువెళ్ళే భాగంగా వారికి గుర్తింపు నిచ్చి తగు పారితోషకము ద్వారా ఇటువంటి కలలను అంతరించి పోకుండా ముందుకు తీసుకెళ్లానేటువంటి ఆశయంతో ఈ కార్యక్రమం నిర్వహించామని అని ప్రవాస ఆంధ్రుడు నాట్స్ కన్వీనర్ అప్పసాని శ్రీధర్ తెలిపారు. సభాధ్యక్షులు రైటర్స్ అకాడమి చైర్మన్ వివి రమణమూర్తి మాట్లాడుతూ ఇటువంటి జానపద కళలను ప్రోత్సహిస్తున్నటువంటి సంస్థలు ఎంతో అభినందనీయమని అన్నారు. తెలుగు భాషా కోవిదులు మీగడ రామలింగస్వామి నాటకరంగంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎడ్ల గోపాలంలను సన్మానించారు. కళా హృదయులు ఇంతమంది వచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు గ్లో కార్యదర్శి వెంకన్న చైదరి, మాతా కళాపీఠం నిర్వాహకులు పల్లి నాగభూషనం బిఎన్ మూర్తి ఆనందం తెలిపారు.

## మదిని దోచిన స్వర రాగ గంగా ప్రవాహమే

### గాయకుల్ని సత్కరించిన ప్రముఖులు

విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



హైదరాబాద్‌కు చెందిన శ్రీ కృష్ణ స్వర రాగ స్రవంతి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం విశాఖ పౌర గ్రంధాల యంలో స్వరరగా గంగా ప్రవాహమే శీర్షికన సినీ సంగీత విభావరి నిర్వహించారు. వందర్ బుక్క్ ఆఫ్ వరల్డ్ రికార్డు గ్రహీత వైఎస్‌రామకృష్ణ పాడిన స్వరరాగడ గంగా ప్రవాహమే శైలజతో కనుపాప కారవైన సాయి మేఘనతో మురిపించే అందాలే శివరామకృష్ణ సాయి మేఘన పాడిన ఓహో మోహన రూపానూకల రామ నరసింహం మేఘన తుషార, నిలయ పాడిన జగదానంద కారకా గంటి రామకృష్ణ ఉమా గోపాల్ పాడిన హాలో హాలో ఓ అమ్మాయి. ఎన్.లలిత వ్యాఖ్యాతగా వ్యవహరించారు. రైటర్స్ అకాడమి చైర్మన్ వివి రమణమూర్తి సినీనటుడు ప్రసన్న కుమార్ కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం గాయకుల్ని అతిధులు ఘనంగా సన్మానించారు. ఎస్ ఫణి స్వామి సారధ్యం వహించిన కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు ఎన్ఎఎన్ మూర్తి విశాఖ సంగీత కళాకారులు గౌరవ అధ్యక్షులు కోణతాల రాజు అధ్యక్షులు మహ్మద్ ఖాన్, ఆత్రేయ స్మారక కళా పీఠం కార్యదర్శి గంటి మురళి, ఘంటసాల అసోసియేషన్ కార్యదర్శి చెన్నా తిరుమలరావు సోషల్ మీడియా అధ్యక్షులు సన్‌మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఆసరాతో మహిళలకు ఆర్థిక భరోసా

### -ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జగన్మోహనరెడ్డి

### : రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్



అనకాపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

వైయస్సాఆర్ ఆసరా పథకం మహిళల్లో ఆర్థిక భరోసా కల్పించిందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. తాను అధికారంలోకి వస్తే డ్వాక్రా మహిళలు తీసుకున్న రుణాలు తిరిగి చెల్లిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన వెంటనే వైయస్సార్ ఆసరా పథకాన్ని ప్రవేశపెట్టి ఇప్పటివరకు మూడు విడతల్లో రుణాలు తిరిగి చెల్లిస్తు వచ్చిన ఘనత సిఎం జగన్మోహనరెడ్డికి చెందుతుందన్నారు. అనకాపల్లి మండలంలో మూడవ విడత ఆసరా పథకం అమలులో భాగంగా సుమారు 19 వేల మంది మహిళలకు 13.92 కోట్ల రూపాయల విడుదల చేసే కార్యక్రమం శనివారం తుమ్మపాలలో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన అమర్నాథ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 78 మంది లక్షల మహిళలకు 6,500 కోట్ల డ్వాక్రా రుణాలను తిరిగి చెల్లించి మహిళలకు జగన్మోహనరెడ్డి ఎంతో మేలు చేసారని చెప్పారు.గత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తామని మహిళలను నమ్మించి మోసం చేశాడని మంత్రి అమర్నాథ్ విమర్శించారు. 2014లో అధికారంలోకి వచ్చినతర్వాత రుణమాఫీ చేస్తామని చెప్పలేదని బుకాయించి మహిళలను నిలువునా ముంచాడని ఆయన అన్నారు. అమ్మఒడి, వైయస్సార్ చేయూత తదితర పథకాల ద్వారా అర్హతగల వారందరికీ లబ్ది చేకూరుస్తూ, మహిళా పక్షపాతిగా నిలిచిన జగన్మోహనరెడ్డిని తిరిగి అధికారంలోకి తీసుకురావాల్సిన భాధ్యత మీపై ఉందని మంత్రి అమర్నాధ్ వేల సంఖ్యలో వచ్చిన మహిళలకువిజ్ఞప్తి చేసారు. నాడు-నేడు పథకం కింద పాఠశాలలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశామని, రైతు భరోసా కేంద్రాలు, వెల్నెస్ సెంటర్లను ఏర్పాటు చేసి అన్ని వర్గాల వారికి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మేలు చేకూర్చుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతనుప్రపంచ భ్యాంకు అధికారులు కొనియాడిన విషయాన్ని మంత్రి అమర్నాధ్ ఈ సందర్భంగా సభికులకు వివరించారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా 65లక్షల మందికి పెన్షన్‌లుఅందచేస్తున్నామని ఆయన చెప్పారు. వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుంటే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆసరా పథకం కింద మంజూరైన 13.92 కోట్లరూపాయల చెక్కును మంత్రి అమర్నాథ్ అందజేశారు. అంతకుముందు అనకాపల్లి ఎంపిపి గొర్లి సూరిబాబు మాట్లాడుతూ అనకాపల్లి నియోజకవర్గంలో అర్హతకల్గిన వారందరికి సంక్షేమ పథకాలను అందచేస్తున్న ఘనత అమర్నాధ్‌కు దక్కుతుందని వచ్చే ఎన్నికల్లోఆయనను తిరిగి గెలిపించాలని కోరారు. వైఎస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్‌కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం మహిళలను మభ్యపెట్టిఎన్నికల్లో ఓట్లువేయించుకుని ఆ తర్వాత వదిలేసిందన్నారు. జగన్మోహన్‌రెడ్డి మాటలు మనిషికాదు, చేతల మనిషని ఆయన ప్రశంసించారు. రానున్న ఎన్నికల్లో అమర్నాధ్‌ను అత్యధికమెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిచిత్రపటానికి పాలాభిషేకంచేసారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్‌వైస్‌చైర్మన్ భీశెట్టి వరాహ సత్యవతి, డాక్టర్ రామ్మూర్తి, జిల్లాపరిషత్ కోఆప్షన్ సభ్యుడు జోసఫ్, పార్టీ అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు, మండల పరిషత్ ఉపాధ్యాక్షురాలు విల్లూరి సూర్యకుమారి, సర్పంచ్ పెంటయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మనుషులంతా ఒక్కటే అనే కథాంశంతో తెరకెక్కిన చిత్రం 'దహనం'

జగదాంబ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



దేవుడికి మనుషులు అదరూ ఒకటేకాని మనుషులకే ఈ చిన్న, పెద్ద తేడాలు ఎందుకు అని, మనుషులంతా ఒక్కటే అనేకథాంశంతో తెరకెక్కిన చిత్రం దహనం. శివుడు శివాలయంలో ఉంటాడు, స్మశానంలోను ఉంటాడు. దేవునికి లేని భేదాలు మనుషులమైన మనకెందుకు, ఆ స్మశానంలో బూడిదే కదా విభూదిగా రాసుకుంటారు అలా పూజారికి, భూపతికి, అందరికి జ్ఞానోదయం చేసి మనమంతా ఒక్కటే అని తెలియచెప్పే చక్కని కథా చిత్రం దహనం. సినిమా దహనం, దర్శకుడు ఆదారి మూర్తిసాయి, నిర్మాత డా.సతీష్‌కుమార్, నటులు ఆదిత్యా ఓంకారు పూజారి, యఫ్ఎం బాబాయ్ కాటికాపరి, రాజీవ్ సాంబ క్యారెక్టర్ బైరాగి కొడుకు, శాంతి చంద్ర, భూపతి క్యారెక్టర్ గ్రామపెద్ద. సోనిరెడ్డి వైదేహి క్యారెక్టర్, పూజారి కూతురు. ఈ చిత్రం మార్చి 31న ఆంధ్ర, తెలంగాణ థియేటర్లలో విడుదలయ్యింది.


**పత్రికా ప్రకటన**

శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి నాయుడుతోట, విశాఖపట్నం, వారు తమ పేషెంట్స్ మెడికల్ రికార్డులను ఎలక్ట్రానిక్ మెడికల్ రికార్డు పద్ధతికి మార్చడం వలన 01-01-2019 తేదికి ముందు వచ్చిన పేషెంట్స్ మెడికల్ రికార్డులు అన్ని తొలగించబడుతున్నాయి. పేషెంట్స్ ఎవరైనా తమకు సంబంధించిన మెడికల్ రికార్డులు కావాల్సిన ఎడల దయచేసి తేదీ 10 ఏప్రియల్ 2023 లోగా కింద తెలిపిన నెంబరుకు కాల్ చేయవలసిందిగా కోరుకుంటున్నాము

7331130416

## పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి : ఛీఫ్ సూపరింటెండెంట్ రాణీ లలిత



నక్కపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

స్థానిక జిల్లా పరిషత్ హైస్కూలు కేంద్రంగా ఈనెల మూడు నుండి ప్రారంభంకానున్న పదోతరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఛీఫ్ సూపరింటెండెంట్ రాణీలలిత పరీక్షా విభాగాధిపతి బి.సత్తిబాబు తెలిపారు. పరీక్షలకు హాజరవుతున్న పలు పాఠశాలల విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వేసవిని దృష్టిలో ఉంచుకుని ప్రతీ హాల్ వద్ద మినరల్ వాటర్ (త్రాగునీరు) విద్యుత్ సౌకర్యం కల్పించారు. వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచామన్నారు. మండల మేజిస్ట్రేట్ వారి ఆదేశాలు మేరకు పాఠశాల ఆవరణ చుట్టూ 144 సెక్షను విధిస్తున్నట్లు ఆమె తెలిపారు. పటిష్టమైన పోలీసు బందోబస్తు నడుమ పరీక్షలను పకడ్బందీగా, పక్కాగా నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల మూడు నుండి 18 వరకు పరీక్షలు జరుగుతాయని, ఉదయం 9.30గం. నుండి 1245గం. వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. విద్యార్థులు అందరూ పరీక్షా సమయం కంటే కనీసం అరగంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. నిర్ణీత సమయానికి ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా అనుమతించే ప్రసక్తి లేదన్నారు.

**ఇన్విజిలేటర్లకు ప్రత్యేక శిక్షణ**

పదోతరగతి పరీక్షలకు హాజరయ్యే ఇన్విజిలేటర్లకు శనివారం ఆమె ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకున్నామన్నారు. బార్ కోడింగ్‌పై ఇన్విజిలేటర్లకు అవగాహన కల్పించామన్నారు. నక్కపల్లి హైస్కూలు కేంద్రంలో రెగ్యులర్ విద్యార్థులు 210 ప్రైవేటు విద్యార్థులు 47 వెరశి 257 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు ఆమె తెలిపారు. పాఠశాల ప్రాంగణంలో నో మొబైల్ జోన్‌గా ప్రకటించామన్నారు. ఉపాధ్యాయులు వద్ద వారి బంధువులు కాని, వారి పిల్లలు కానీ పరీక్షాహాలులో పరీక్షలు వ్రాయుటలేదని డిక్లరేషన్ తీసుకున్నామన్నారు.

## ఈనెల ఐదులోగా హౌసింగ్ టార్గెట్ పూర్తి చేయాలి

కోటవురట్ల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



కోటవురట్ల మండలంలో గల ప్రతి గ్రామంలో జగనన్న ఇళ్ల కాలనీల్లో గృహ నిర్మాణాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాన్ని ఈనెల 5వ తేదీ లోపు పూర్తి చేయాలని ఎంపీడీవో చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. కోటవురట్ల మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం పంచాయితీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణ లబ్ధిదారులకు వెలుగు ద్వారా ఇంకా 518 మందికి రుణాలు మంజూరు చేయాల్సి ఉందన్నారు.

## అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 5న ఛలో ఢిల్లీ



వి.ఆర్.పురం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 5న తలపెట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని అంగన్వాడీలు వర్కర్లు, ఆయలు జయప్రదం చేయాలని, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పూనెం సత్యనారాయణ, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు సున్నం రంగమ్మలు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రం రేఖపల్లిలోని ఆ సంఘం కార్యాలయంలో అంగన్వాడీల ఛలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడారు. అసంఘటిత రంగా ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో, ఉద్యోగ భద్రత లేకుండా ప్రభుత్వం సూచిస్తున్న అనేక విధులను నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వ కార్యక్రమాలన్నింటిలో వెట్టి చాకిరి చేస్తున్న అంగన్వాడీల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నాయని సత్యనారాయణ ఆరోపించారు. పోరాడితే తప్ప బానిస సంకెళ్ళ నుండి విముక్తి లేదన్నారు. అందుకే 5న ఛలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టటం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు సున్నం రంగమ్మ, జిల్లా కమిటీ సభ్యులు కనక లక్ష్మీ, డైలీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు పాయం లక్ష్మి, అశ వర్కర్ల యూనియన్ నాయకురాలు ఊయిక నూతన, అంగన్వాడీ జిల్లా కమిటీ సభ్యురాలుసుజాత పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో గర్భిణులకు రొట్టెలు, పాల ప్యాకెట్లు పంపిణీ

వి.ఆర్.పురం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



మండల కేంద్రం రేఖపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం స్థానిక వైద్యధికారి డా.ధనలక్ష్మి చేతుల మీదుగా, జనసేన పార్టీ ఆధ్వర్యంలో గర్భిణులకు పాల ప్యాకెట్లు రొట్టెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయి కృష్ణ ప్రభాతవార్తతో మాట్లాడారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో గర్భిణులకు ప్రతీ నెల రెండు, మూడు విడతలుగా, రేఖపల్లి పిహెచ్‌సిలో గర్భిణులకు పాలు, రొట్టెలు అందించే కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు సాయికృష్ణ తెలిపారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

### 334 మందికి వైద్య పరీక్షలు



పాడేరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

ప్రభుత్వ ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చొరవతో గాయత్రీ విద్యా పరిషత్ ఆసుపత్రి, డిగ్రీ కళాశాల, పిజి వైద్య కళాశాల (అటానమస్) సంయుక్తంగా శనివారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. బిపి, షుగర్, కంటి పరీక్షలు, ఇసిజి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. కలెక్టరేట్‌లో ఉన్న వివిధ విభాగాలు, ఐటిడిఎ, గిరిజన సంక్షేమశాఖ, సబ్ కలెక్టర్ కార్యాలయం, రెవెన్యూ, పశు సంవర్ధక శాఖ, ఉద్యాన వనశాఖ, డ్వామా, సమాచార పౌర సంబంధాల శాఖల నుండి అధికారులు, సిబ్బంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. 334 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. జనరల్ మెడిసిన్‌లో 150 మందికి, కార్డియాలజీ (చెస్ట్) 25, గైనిక్ 54, డెంటల్ 25, కంటి వైద్య సేవలు 35 మందికి వైద్యం అందించారు. స్థానిక గిరిజనులకు వైద్య శిబిరంలో వైద్య సేవలను అందించారు. గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న జి.మాడుగుల మండలం కుంబిడి సింగి గ్రామానికి చెందిన ఎస్.నీలవేణికి జిల్లా కలెక్టర్ స్వయంగా దగ్గర ఉండి వైద్యపరీక్షలు చేయించారు. విశాఖపట్నంలో మెరుగైన వైద్యం అందిస్తామని అన్నారు. వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్య నిపుణులు గాయత్రీ వైద్య విద్యా సంస్థలకు చెందిన పలువురు వైద్య నిపుణులు ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలు అందించారు. మెడికల్ సూపరిండెంట్ జనరల్ సర్జరీ డా.ఎ.రంగారావు, జనరల్ మెడిసిన్ డా.వి.ధర్మారావు, డా.అఖిలేష్, ముఖ్య పరిపాలనాధికారి (జనరల్ సర్జరీ) డా.అనిల్ చంద్ర, గుండె, క్షయ నివారణ వైద్య నిపుణులు డా.సి.రాఘవేంద్ర, దంత వైద్య నిపుణులు డా.ఎల్.చంద్ర శేఖర్, కంటి వైద్య నిపుణులు డా.నరసింహరావు, గైనకాలజిస్టులు కె.ఉమాదేవి, డా.సౌమ్య వైద్య సేవలు అందించారు. డిఆర్ఓ అంబేద్కర్, పాడేరు తాహశీల్దార్ వి.త్రినాధరావు నాయుడు, వైద్యాధికారులు ప్రొఫెసర్ కె.ఎస్.బోస్, డా.ఎ.సాయిరూప్, డా.జి.సూర్య ప్రకాష్, డా.డి.ఎస్. ఎస్.ఎన్.రాజు, డా.లక్ష్మి నారాయణ, బి.అశోక్ కుమార్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్‌పై దాడి వైసీపీ దాడిని ఖండిస్తూ

## పాడేరులో రాస్తా రోకో నిర్వహించిన బీజేపీ శ్రేణులు

పాడేరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



బీజేపీ జాతీయ కార్యదర్శి వై.సత్యకుమార్‌పై నిన్న అమరావతిలో వైసీపీ గూండల చేసిన దాడి వైసీపీ పిరికి బంద చర్య అని బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వరరావు అన్నారు. శనివారం పాడేరు బీజేపీ పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు పాడేరు మండలంలో రాస్తా రోకో నిర్వహించారు. పాడేరు ఐటీడీఏ ఎదురుగా ఉన్న మెయిన్ రోడ్డు వద్ద బీజేపీ శ్రేణులు మానవహారంగా నిలబడి వైస్సార్సిపి పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విషయం తెలుసు కున్న పాడేరు పోలీసులు బీజేపీ నేతలను అరెస్ట్ చేసేందుకు సిద్ధం అవగా పోలీసులకు బీజేపీ నేతలకు మధ్య తోపులట జరిగి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో బీజేపీ శ్రేణులు రోడ్డు మీద కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు మాట్లా డుతూ అమరావతిలో రైతులు నిర్వహిస్తున్న సమావేశానికి వెళ్తుండగా స్థానిక నందిగ్రామ్ ఎంపీ సురేష్ బాబుకు చెందిన గూండలు సత్యకుమార్ కాన్వాయిపై దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ ఘటనలో సత్యకుమార్, మరో ఎస్సీ నేత సురేష్ కుమార్‌కు గాయాలయ్యాయని అన్నారు. బీజేపీకి రోజురోజుకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి వైసీపీ పార్టీ ఓర్వలేకున్నదని అన్నారు. దాడి జరుగుతున్న స్థలంలో పోలీస్ సిబ్బంది ఉన్న కనీసం దాడి చేస్తున్నా వైసీపీ గూండాలను ఆపే ప్రయత్నం వారు చెయ్యలేద న్నారు. తక్షణమే సత్యకుమార్‌పై దాడికి ప్రోత్సహించిన నందిగ్రామ్ ఎంపీ సురేష్ బాబుని, దాడికి పాల్పడిన వైసీపీ నాయకులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మఠం శాంత కుమారి, పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కూడా కృష్ణరావు, బీజేపీ ఎస్టీ మోర్చా జోనల్ ఇన్‌చార్జి కురుసా రాజారావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు సల్ల రామకృష్ణ, కే రాఘవేంద్ర రావు, జిల్లా ఉపాధ్యక్షులు శరబ వేమన, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల పాత్రుడు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు లకే భాస్కర్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి మత్స్య కొండబాబు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు తాంగుల సత్యవతి, జిల్లా కార్యదర్శి జన్ని సత్య వతి,పార్వతమ్మ, పాడేరు మండల అధ్యక్షులు పాంగి రవిచంద్ర, గెమ్మెలి కొండబాబు, సుధాకర్, కృష్ణ, సురేష్, సత్తి బాబు తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

### ఈనెల 3వ తేదీ నుండి 18 వరకు పరీక్షలు -63 పరీక్షా కేంద్రాలు -పరీక్షలకు హాజరు కానున్న 11522 మంది బాల బాలికలు -ఉదయం 9.30గం.ల నుండి మ.12.45 వరకు జిల్లా స్థాయి పరిశీలకులు, అదనపు సంచాలకులు ఎ.సుబ్బారెడ్డి

పాడేరు ఏప్రిల్ 1, ప్రభాతవార్త



ఈనెల 3 నుండి 18వ తేదీ వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షలకు పకడ్భంధీ ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా స్థాయి పరిశీలకులు, మధ్యాహ్నం భోజన పథకం అదనపు సంచాలకులు ఎ.సుబ్బారెడ్డి స్పష్టం చేశారు. శనివారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ను కలిసి పదిపరీక్షల ఏర్పాట్లపై వివరించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 63 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా బాలికలు 5105 మంది బాలురు 5870 మంది హాజరవుతున్నారని చెప్పారు. రెగ్యులర్ విద్యార్థులు 10,975 మంది, ప్రైవేటు విద్యార్థులు బాలికలు 278 మంది బాలురు 269 మంది పరీక్షలు రాస్తారని చెప్పారు. ఉదయం 9.30గం.ల నుండి మ.12.45 వరకు పరీక్షలు జరుగుతాయని అన్నారు. పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్షలకు నియమించబడిన డిపార్టుమెంటు అధికారులు, ఇన్విజిలేటర్లు, సిబ్బంది మొబైల్ ఫోన్లను వెంట తీసుకుని రాకూడదన్నారు. విద్యార్థుల మొబైల్ ఫోన్లను తీసుకుని రాకూడదని అన్నారు. నిబంధనలు అతిక్రమించి మొబైల్ ఫోన్లను వెంట తీసుకుని వస్తే క్రమ శిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్షలో మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కట్టుదిట్టమైన పోలీస్ భద్రతా చర్యలు ఏర్పాటు చేశామని అన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యుత్తు, తాగునీటి సదుపాయాలు, వైద్య సేవలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆరు పశ్నాపత్రాలు ఉంటాయని చెప్పారు. సైన్సు పేపరుకు మాత్రం జీవ శాస్త్రానికి, భౌతిక శాస్త్రానికి వేరువేరుగా జవాబు పత్రాలు రాయాలని అన్నారు. విద్యార్థులు పరీక్షలు రాయడానికి అవసరమై బల్లలను సమకూర్చా మన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎస్కె సలీం భాషా తదితరులు పాల్గొన్నారు.

## ఛలో ఢిల్లీ కార్యక్రమం పోస్టర్ విడుదల

పాడేరు, ఏప్రిల్1, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు సిఐటియు కార్యాలయంలో ఛలో ఢిల్లీ కార్యక్రమం పోస్టర్ని సిఐటియు జిల్లా కోశాధికారి శెట్టి నాగరాజు ఆధ్వర్యంలో ఐటిడి రేకులు కాలనీ చిన్నారుల ద్వారా పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన నాగరాజు విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక నిర్ణయాలు ప్రజల జీవనానికి తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయని, ప్రజల జీవన మనగడుకు చాలా ఇబ్బందికరంగా ఉంటుందని, కాబట్టి ప్రజలు యావత్ మంది ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసన తెలిపే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాగరాజు పిలుపునిచ్చారు.

## కిండలంగిలో మృతుల కుటుంబాలకు మాజీ మంత్రి కిడారి పరామర్శ

### ఏజెన్సీలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి -మృతుల కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ : మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు, ఏప్రిల్ 1,ప్రభాతవార్త

పెదబయలు మండలం కుంతుర్ల పంచాయితీ కిండలం, కందులగుంట గ్రామాలలో అనారోగ్యంతో మృతి చెందిన 7గురు కుటుంబ సభ్యులను కిముడు చిన్నమ్మి, కీముడు బొడంనాయుడు, కినుదు కృష్ణం నాయుడు, వంచరంగి రామన్న దొర, కునిబెరి ఈశ్వరమ్మ, కిముడు రామ్ నాయుడు కుటుంబాలను పరామర్శించి నిత్యావసర సరుకులను మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ అందించారు. అనంతరం మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ మాట్లాడు తూ ప్రభుత్వ అసమర్థత వల్లే గిరిజన ప్రాంతాల్లో మరణాలు సంభవిస్తున్నాయని ప్రజా ఆరోగ్యం పట్ల వైఎస్సార్సీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని గిరిజన మరణాలపై నైతిక బాధ్యత వైఎస్సార్సీపీ ప్రభుత్వందే అని ఇప్పటికైనా మెరుగైన వైద్యం గిరిజనులకు అందించాలని ఏజెన్సీలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి తెల్ల రేషన్ కార్డులు ఉన్న ప్రతి కుటుంభానికి నిత్యావసర సరుకుల ఉచితంగా పంపిణీ చేసే విధంగా అందించాలని ప్రభుత్వానికి మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. అలాగే అకడమిక్ సీజన్ కావడంతో వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున ప్రజారోగ్యంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ వెంట మండల ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ త్రినాధ్ మహిళ అధ్యక్షురాలు మహేశ్వరి వార్డు సభ్యులు తిరుపతి తెలుగు యువత కార్యదర్శి అచ్చిబాబు గ్రామ తెలుగు యువత అధ్యక్షుడు కొర్ర శేషు పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ప్రసాద్ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు రవికుమార్ దరేలా సర్పంచ్ పాండు రంగ స్వామి టీడీపీ నాయకులు కిషోర్ లెయికొన్ నాగేంద్ర తిరుపతి తదితరులున్నారు.

## పదవతరగతి రెగ్యులర్, ఓపెన్, పదవతరగతి, ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### ఏప్రిల్ 3 నుండి రెగ్యులర్ పదవ తరగతి, ఓపెన్ పదవ తరగతి, ఓపెన్ ఇంటర్ పరీక్షలు -ఒక్క నిమిషం ఆలస్యం నిబంధన అమలులో ఉంటుంది : విద్యాశాఖ అధికారి పనసల ప్రసాద్



చింతపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

ఏప్రిల్ 3 నుండి రెగ్యులర్ పదవ తరగతి, ఓపెన్ పదవ తరగతి, ఓపెన్ ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశామని మండల విద్యాశాఖ అధికారి పనసల ప్రసాద్ తెలిపారు. ఇప్పటికే రెగ్యులర్ ఇంటర్ విద్యార్థులకు పరీక్షలు పూర్తి కాగా రెగ్యులర్ పది, ఓపెన్ పది, ఓపెన్ ఇంటర్ విద్యార్థులకు ఏప్రిల్ 3నుండి ఏప్రిల్ 18 వరకు పరీక్షలు జరుగనున్నామని ఆయన తెలిపారు. రెగ్యులర్ పది పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఉదయం 9:30నుండి మధ్యాహ్నం 12:45 వరకు పరీక్షలు జరుగుతాయని, ఓపెన్ పది పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5:30 వరకు, ఓపెన్ ఇంటర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5:30 వరకు పరీక్షలు నిర్వహించబడనున్నాయని అన్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశామన్నారు. ఒక్క నిమిషం నిబంధన అమలులో ఉంటుందని, అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు గంట ముందుగా చేరుకొనే విధంగా సిద్ధపడాలన్నారు. పది పరీక్షలు రాస్తున్న రెగ్యులర్ విద్యార్థులకు ఏప్రిల్ 3 నుండి ఏప్రిల్ 18 వరకు, ఓపెన్ పది ఓపెన్ ఇంటర్ విద్యార్థులకు ఏప్రిల్ 3నుండి ఏప్రిల్ 18 వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. రెగ్యులర్ విద్యార్థుల కొరకు జెడ్పిహెచ్ పాఠశాల, సిహెచ్ స్కూల్, గర్ల్స్ స్కూల్‌లను సెంటర్లగా కేటాయించడం జరిగిందని, పది పరీక్షలు రాస్తున్న ఓపెన్ విద్యార్థులకు జెడ్పిహెచ్ పాఠశాల, గర్ల్స్ పాఠశాల సెంటర్లుగా కేటాయించడం జరిగిందని, ఓపెన్ ఇంటర్ విద్యార్థుల కొరకు ప్రభుత్వ జూనియర్ కాలేజ్, సీఎహెచ్ స్కూల్ కేటాయించడం జరిగిందన్నారు. మొత్తంగా రెగ్యులర్ పది విద్యార్థులు 613, ఓపెన్ పది విద్యార్థులు 502, ఓపెన్ ఇంటర్ విద్యార్థులు 456 మంది ఈ ఏడాది పరీక్షలు రాయనున్నారని తెలిపారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమమే లక్ష్యం

### నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎన్నికైన రామకృష్ణ, లోవ



చింతపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా తనవంతు కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు దూరి రామకృష్ణ అన్నారు. ప్రతినెల ఒకటో తారీఖున సమావేశం అయ్యే శ్రీ వినాయక భవన నిర్మాణ కార్మికుల సంఘం నూతన కమిటీ ఎన్నిక నిర్వహించింది. నూతన అధ్యక్షులగా దూరి రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా సిరిసిపల్లి లోవలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా బండారు మణికంఠ, గౌరవ అధ్యక్షులుగా సిరసపల్లి పాపారావు, గోకాడ సత్యనారాయణ, కలిసేట్టి చిన్నబ్బాయి, గడ్డం చిన్నారి, కోశాధికారిగా నల్లల అప్పారావు, అయ్యంకల చిన్నరాజు, జాయింట్ సెక్రటరీలుగా పడిమి శివ శంకరు, మామిడి చిన్న తల్లిలను ఎన్నుకున్నారు. సభ్యులుగా మాతే లక్ష్మణరావు, మాదాబత్తుల శేఖర్, తగరంపూడి తాతారావు, కర్రీ ముత్యాలరావు, పాంగి బలబద్రం, సిరిసిపల్లి అచ్చిబాబు, సిరికట్ల దారబాబు, కడుపు నాగేశ్వరరావు, నల్ల శ్రీను, బట్ట వరలక్ష్మి, ఎస్.కె సెంటమ్మలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా నియమితులైన రామకృష్ణ, లోవలు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. 27 విభాగాలకు చెందిన కార్మికులు తమ సంఘంలో సభ్యులుగా చేరే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే చింతపల్లి జికే వీధి మండలాలకు సంబంధించి భవన నిర్మాణ కార్మికులు వంద మంది ఉన్నారన్నారు. గత ప్రభుత్వాల హయాంలో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ నిధి ఉండేదని తద్వారా కార్మికులకు సకాలంలో ఆ నిధులు ఉపయోగపడేవన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి తమ సంక్షేమ నిధి నుండి కార్మికులకు ఒక్క పైసా ఉపయోగపడకపోగా, తమ సంక్షేమ నిధిలోని సొమ్ము సుమారు ఎనిమిది వందల కోట్ల రూపాయలను ఈ ప్రభుత్వం ఇతర సంక్షేమ పథకాలకు మళ్ళించిందని, అటువంటి సమస్యల పరిష్కారంకై తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## మిషన్ వాత్సల్య పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



### నర్సీపట్నం జనసేన కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య

నర్సీపట్నం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ మిషన్ వాత్సల్య పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జనసేన పార్టీ నర్సీపట్నం మున్సిపాలిటీ 9వవార్డు కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య కోరారు. శనివారం ఆమె మాట్లాడుతూ అనాధలుగా ఉన్న బాలబాలికలకు, వితంతువులు పిల్లలు కానీ, విడాకులు పొందిన తల్లిదండ్రులు పిల్లల కానీ, ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న పిల్లలు గాని, ఆర్థికంగా శారీరకంగా ఎటువంటి సహాయ సహకారాలు పొందని బాలబాలికలు, అంగవైకల్య బాలబాలికలకు కేంద్ర ప్రభు త్వం రూ.4వేలు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఎంపికైన బాలబాలికలకు నెలకు రూ.4 వేలు చొప్పున కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని చెప్పారు. ఈ పథకం కోసం ఏప్రిల్ 15వ తేదీ లోపు అంగన్వాడీ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## విద్యార్థులకు ఎస్ఎస్‌సీ పరీక్షల హాల్ టికెట్స్ పంపిణీ



మాధవధార, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

జీవీఎంసీ ఉన్నత పాఠశాల, కే.కాలనీలో పదో తరగతి విద్యార్థుల ఫేర్వెల్ కార్యక్రమం, ఎస్ఎస్‌సీ పరీక్షల హాల్ టికెట్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు ఏఎస్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల విద్య అనంతరం లభించే ఒక ప్రామాణిక పత్రం ఎస్ఎస్‌సీ పాస్ సర్టిఫికెట్ అవుతుందని, అనంతరం అనేక రకాల సర్టిఫికెట్లు జీవితంలో సంపాదించుకోవాల్సి ఉంటుందని, ఈ ప్రమాణ పత్రం ప్రాథమిక ప్రమాణ పత్రం అవుతుందని అందువలన విద్యార్థులు ఈ పాఠశాలలో చదివిన 10సం.ల చదువుకు సార్ధకత చేకూర్చే విధంగా పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత సాధించాలని, ఉత్తీర్ణతలో కూడా మెరుగైన మార్కులను సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు మంచి మార్కులు సంపాదించుకోవడం ద్వారా తమ తల్లిదండ్రులకు, తమ పాఠశాలకు, తన గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయి లక్ష్మి, ఉపాధ్యాయులు కిరణ్ కుమార్ శ్రీనివాసరావు, ప్రశాంతి, దేవుడు, త్రినాధరావు, మీనా కుమారి, స్వరూపారాణి, నర్సింగరావు, కృష్ణారావు, లక్ష్మి, నిర్మల, పద్మ, కమాండర్ నారాయణ, కమల, తదితరులు పాల్గొని విద్యార్థులకు తమ ఆశీస్సులను అందించడం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థులకు కావలసిన పరీక్షా సామగ్రిని వాణి ఆర్థిక సహాయం చేయగా ప్రధానోపాధ్యాయని, పూర్వ ప్రధానోపాధ్యాయులు, శ్రీధర్ తదితరులు విద్యార్థులకు అందించారు.

### జి-20 పేరుతో తొలగించిన బడ్డీలను అధికారులు

## రాజకీయ నాయకులు ఇచ్చిన హామీ మేరకు తిరిగి అక్కడే ఏర్పాటు చేయాలి

### స్ట్రీట్ వెండర్స్ హక్కులను కాపాడాలి : ప్రజా సంఘాల డిమాండ్

మాధవధార, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



జి-20 పేరుతో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమావేశ సందర్భంగా వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేసే సందర్భంలో ఆర్ అండ్ బి వద్దనున్న వాటర్ ట్యాంక్ నుండి చుట్టుపక్కల ప్రాంతాల వారికి 24గం.ల నీటి సరఫరా చేసే పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఆ సందర్భంలో ఆ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ప్రధానమంత్రి వస్తున్నారని తెలిపారు. అందువలన భద్రత దృష్ట్యా అక్కడ ఉన్నటువంటి బడ్డీలను జాగ్రత్తగా ట్రాలీ క్రేన్ల సహాయంతో ఎత్తి ఆర్టిఏ ఆఫీస్ ఆవరణలోకి తరలిస్తామని చిరు వ్యాపారులకు తెలిపారు. దానిని నమ్మి చిరు వ్యాపారులు తాత్కాలిక తరలింపుకు అంగీకరించారు. వెంటనే జివిఎంసి అధికారులు ట్రాలీ క్రేన్లను ఉపయోగించి బడ్డీలను తరలించారు. ఏప్రిల్ ఒకటవ తేదీ కల్లా తిరిగి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కానీ దానికి విరుద్ధంగా జియో లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారులు నిన్న బడ్డీలు ఏర్పాటు చేసిన ప్రాంతంలో సుందరీకరణ పేరుతో ఫెన్సింగ్ ఏర్పాటు చేసే ప్రయత్నం చేశారు. దానిని చిరు వ్యాపారులందరూ నివారించడంతో వివాదం ఏర్పడింది. ఆ సందర్భంగా పోలీసు అధికారులు ఆనాడు బడ్డీలు తీసేటప్పుడు ఎవరైతే అధికారులు ఉన్నారో వారిని సంప్రదించి సమస్య పరిష్కారం చేసుకోమని తెలిపారు. ఆ మేరకు ఈరోజు ఉదయం అధికారులకు తెలియజేయడానికి అధికార పార్టీ ప్రతినిధికి తెలియజేయడానికి పిఓడబ్ల్యు లక్ష్మీ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులందరూ ప్రయత్నించారు. అదేవిధంగా మీడియా సమావేశం నిర్వహించి మీడియాకి ఈ విషయాన్ని తెలిపారు. ఉన్నతాధికారులు మంత్రులు ఎమ్మెల్యేలు అధికార పార్టీ ప్రతినిధులు ఈ విషయంలో జోక్యం చేసుకొని బాధిత చిరు వ్యాపారులకు న్యాయం చేయాలని కోరారు. వెంటనే వారికి ముందస్తుగా ఇచ్చిన హామీని అమలు చేసి వారి వారి వ్యాపారాలు నిర్వహించుకునే విధంగా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

## నర్సీపట్నం న్యాయస్థానాలను సందర్శించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోపి



నర్సీపట్నం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

నర్సీపట్నం న్యాయస్థానాలను శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుత్తల గోపి సందర్శించారు. ఆయనకు న్యాయమూర్తులు లీలావతి, రెడ్డి ప్రసన్న, మధుసూధన రావు, పలువురు న్యాయవాదులు స్వాగతం పలికారు. నర్సీపట్నం బార్ అసోసియేషన్ సభ్యులు నర్సీ పట్నంలో అదనపు జిల్లా న్యాయస్థానం అవశ్యకతతో పాటు వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి గణేష్

### నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

ఈ నెల 7వ తేదీ జరిగే జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పిలుపునిచ్చారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సచివాలయ కన్వీనర్లు, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిపిలు, జెడ్పీటీసీలు, సర్పంచ్లు, కౌన్సిలర్లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గృహసారథుల సహకారంతో ప్రతీ ఒక్కరూ ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై వారి అభిప్రాయాలను తెలుసుకోవాలన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేనిఫెస్టోలో 98 శాతం హామీలు నెరవేర్చిన విషయాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని చెప్పారు. జగనన్నే మా భవిష్యత్ అనే కార్యక్రమం విజయవంతం చేయడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్నాయుడు, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆది లక్ష్మి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, ఎంపిపిలు, జెడ్పీటీసీలు, ఎంపిటిసిలు, సర్పంచ్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు కనీస వసతులు కరువు : మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకం కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం కనీస వసతులు కల్పించడం లేదని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆరోపించారు. శుక్రవారం ఆయన మీడియాకు ఒక వీడియోను విడుదల చేశారు. ఉపాధి కూలీలకు కనీస మౌళిక సదుపాయాలు కల్పించడం లేదన్నారు. రాష్ట్రంలో సుమారు 98 లక్షల మందికి ఉపాధి హామీ పథకం జాబ్ కార్డులు ఉన్నాయని, అందులో రోజు పనులకు వెళ్లే వారు సుమారు 55 లక్షల మంది వరకూ ఉంటారన్నారు. విశాఖపట్నం, అనకాపల్లి జిల్లా చూసుకుంటే సుమారు 6 లక్షల మంది జాబ్ కార్డు కలిగి ఉన్నారన్నారు. వీళ్ళు ప్రతి రోజు ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకూ పనికి వెళుతుంటారన్నారు. ఇది వేసవి కాలంలో పని లేని సమయాల్లో పని కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకం ప్రవేశపెట్టిందన్నారు. కూలీలకు వేసవి కాలంలో ఎండలకు వడదెబ్బ తగలకుండా, వాళ్ళకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో టెంట్లు, మజ్జిగ ప్యాకెట్లు, వాటర్ ప్యాకెట్లు అందించేవారన్నారు. అంతేకాకుండా ఎమర్జెన్సీ మెడికల్ కిట్లు కూడా అందుబాటులో ఉండేవని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. కానీ, వైసీపీ ప్రభుత్వం. వచ్చిన తర్వాత టెంట్లు, మజ్జిగ ప్యాకెట్లు, కనీసం వాటర్ ప్యాకెట్లు కూడా ఇవ్వడం లేదన్నారు. అత్యవసర సమయాల్లో ఎమర్జెన్సీ మెడికల్ కిట్లు కూడా అందుబాటులో ఉండడం లేదన్నారు. ఏప్రిల్ నెల వచ్చిన ఇంకా టెండర్ దశలో ఉండడమేమిటి? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. జిల్లా అధికారులు, డ్వామా పిడ్, మండల అధికారులు, ఎపిఒ వంటి అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదన్నారు. స్థానిక రాజకీయ నాయకులు కూడా పార్టీలకు అతీతంగా, ఉపాధి హామీ కూలీలు పని చేసుకునే ప్రదేశాలు వద్ద తగిన ఏర్పాట్లు చూసుకోవాలన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సమ్మర్ ఎలివెన్స్ కింద ఫిబ్రవరి నెలలో 20 శాతం, మార్చి నెలలో 25 శాతం, ఏప్రిల్, మే నెలల్లో 30 శాతం, జూన్ నెలలో 20 శాతం అధికంగా డబ్బులు ఇచ్చేవారన్నారు. ఇప్పుడు అది కూడా ఆపేశారన్నారు. ఉపాధి హామీ పథకంలో మౌళిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

## ప్రతి నిర్వాసితుడికి ఆర్ అండ్ ఆర్ చట్ట ప్రకారం న్యాయం జరుగుతుంది

### స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వరదాసు సుబ్బారావు -పోలవరం నిర్వాసిత గ్రామాల్లో ముగిసిన గ్రామసభలు

కూనవరం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



ప్రతి నిర్వాసిత కుటుంబానికి ఆర్ అండ్ ఆర్ చట్ట ప్రకారం పరిహారం అందుతుందని, 18సం.లు నిండిన వారందరిని పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ సేకరణ) వరదా సుబ్బారావు అన్నారు. కూనవరంలో శనివారం జరిగిన ఆర్ అండ్ ఆర్ గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ కాంటూరుతో సంబంధం లేకుండా విలీన మండలాల్లోని 17 గ్రామాలను తొలి ప్రాధాన్యత క్రింద గుర్తించడం జరిగిందని అన్నారు. అందుకు గానూ వేగవంతంగా పనులు జరుగుతున్నాయని అన్నారు. కూనవరం మండలంలోని ఏడు గ్రామాలలో ఆర్ అండ్ ఆర్ గ్రామ సభలు ముగిశాయి. 2022 సెప్టెంబర్ నెల నుండి కటాఫ్ డే తీసుకోవడం జరిగిందని కుటుంబంలో ఎంతోమంది 18సం.లు నిండిన వారున్న వారందరినీ పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని అన్నారు. గిరిజన నిర్వాసిత కుటుంబాలకు ఎటపాక మండలంలో ఇళ్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందని, గిరిజనేతర కుటుం బాలకు తాడ్వాయి గ్రామంలో ఇంటి స్థలం ఇచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. గిరిజ నేతరులకు ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి డబ్బు ఇవ్వడం జరుగుతుందని, ఇంటి స్థలం వద్దన్న వారికి స్థలానికి, ఇంటి నిర్మాణానికి అయ్యే సొమ్మును ఇవ్వడం జరుగుతుందని అన్నీ కూడా చట్ట ప్రకారం జరుగుతాయని అన్నారు. అలాగే తల్లిదండ్రులు చనిపోయిన అనాథలకు కూడా పరిహారం అందుతుందని వాలంటీర్లు వారిని కూడా గుర్తించాలని అన్నారు. గుర్తించిన నిర్వాసితుల కుటుం బాలలో వివరాలు ఏ తప్పులు ఉన్న సరి చేసుకోవచ్చునని ఆయన అన్నారు. ఈ గ్రామ సభలో తహ శీల్దార్ అనసూయ, ఎంపీపీ అధ్యక్షురాలు పాయం రంగమ్మ, జడ్పిటిసి సభ్యురాలు గుజ్జా విజయ, వీఆర్వో పిట్టా వెంకన్న, గ్రామ కార్యదర్శి సురేష్, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు. రెండవ కస్టర్కు చెందిన నిర్వాసితులు గ్రామ సభకు హాజరయ్యారు.

02-04Pg5exHMNWJQE:Layout 1 4/2/23 11:58 PM Page 1





# ఢిల్లీకి వస్తే..ఎకె-47తో కాల్చేస్తామన్నారు: సంజయ్ రౌత్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:** ఎంపీ సంజయ్ రౌత్‌కు గ్యాంగ్‌స్టర్ల నుంచి బెదిరింపులు వచ్చాయి. దీంతో ఆయన ముంబై పోలీసులకు ఫిర్యాదు చేశారు. జైల్లో ఉన్న గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి తనకు ఈ బెదిరింపులు వచ్చా యని ఆయన ఆరోపించారు. పంజాబ్ గాయకుడు సిద్దూ మూసేవాలా మాదిరిగానే తననూ చంపేస్తామని వారు హెచ్చరించారని రౌత్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పేరుతో కొందరు నాకు ఫోన్ చేసి బెదిరించారు. ఢిల్లీకి వస్తే ఏకే 47 తుపాకీతో కాల్చి చంపేస్తామని వారు హెచ్చరించారు. మూసేవాలాకు పట్టిన గతే నాకూ పడుతుందన్నారు. దీనిపై నేను పోలీసులకు ఫిర్యాదు చేశాను' అని సంజయ్ రౌత్ మీడియాకు వెల్లడించారు. అయితే ఈ విషయంపై తాను ఫిర్యాదు చేసినా, రాష్ట్ర ప్రభుత్వం దీన్ని తీవ్రంగా పరిగణించట్లేదని ఆయన ఆరోపించారు. గతంతోనూ నాకు ఇలాగే బెదిరింపులు వచ్చాయి. కానీ రాష్ట్ర హోంమంత్రి ఇది కేవలం స్టంట్ అని కొట్టిపారేస్తున్నారు. ప్రతిపక్ష నేతల భద్రతను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు అని రౌత్ దుయ్యబట్టారు. కాగా రౌత్ ఫిర్యాదుపై ముంబై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బెదిరింపులు వచ్చిన ఫోన్ నంబరును ట్రేస్ చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ఓ అనుమానితుడిని అరెస్టు చేసి విచారిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా ఇటీవల మరో గ్యాంగ్‌స్టర్ గోల్డీ బ్రార్ నుంచి బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌కు బెదిరింపులు వచ్చిన విషయం విదితమే.

# రూ.150.95 లక్షలకోట్లకు చేరిన రుణభారం

## ప్రభుత్వ రుణనిర్వహణ నివేదిక ప్రకటించిన ఆర్థికశాఖ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:** ఆర్థికసంవత్సరం ముగియడంతో భారత్ ఆస్తిఅప్పుల పట్టీని సిద్ధంచేసింది. సెప్టెంబరు చివరినాటికి భారత్ అప్పులు 147.19 లక్షలకోట్లుగా ఉన్నాయి. అవి ఆర్థికసంవత్సరంముగిసేనాటికి 150.95 లక్షలకోట్లకు పెరిగినట్లు తేలింది. అక్టోబరు డిసెంబరుత్రైమాసికాల్లో చూస్తే ప్రతి మూడునెలలకు 2.6శాతంచొప్పున రుణభారం పెరుగుతున్నది. మొత్తం అప్పులు ప్రభుత్వ పద్దులో డిసెంబరు చివరినాటికి 1,50,95,970.8 కోట్లకు పెరిగినట్లు ప్రభుత్వ రుణ నిర్వహణ నివేదికలో పొందుపరిచింది. అదే గత సెపెన్టెంబరునాటికి మొత్తం అప్పులు 1,47,19,572.2కోట్లుగా ఉన్నాయి. శనివారం ఆర్థికశాఖ ఈమేరకు మొత్తం నివేదికప్రకటించింది. మొత్తం అప్పుల్లో ప్రభుత్వ రుణాలు 89శాతం వాటాతో ఉన్నాయి. సుమారు 29.29శాతం సెక్యూరిటీలు మెచూరిటీ ఐదేళ్లలోపే ఉంది. మూడో త్రైమాసికంలో కేంద్రం 3.51 లక్షలకోట్లను సెక్యూరిటీలద్వారా సమీకరించింది. వాస్తవానికి ప్రభుత్వం నోటిఫైచేసిన మొత్తం ఒక కేలండర్ సంవత్సరంలో 3.18 లక్షలకోట్లు కాగా అంతకుమించే సేకరించింది. మూడో త్రైమాసికంలో సెక్యూరిటీల మెచూరిటీలపై చెల్లించాల్సిన మొత్తం 85,377.9 కోట్లుగా ఉంది. ఈ మొత్తం చెల్లించినట్లు వెల్లడించింది. సెక్యూరిటీల జారీలో రాబడులు 7.38శాతంగామూడో త్రైమాసికంలో ఉంటే రెండోత్రైమాసికం కంటే స్వల్పంగా రాబడులు పెరిగాయి. కొత్తగా జారీచేసే సెక్యూరిటీల మెచూరిటీలు 16.56 సంవత్సరాలుగా ఉంది. అదే



రెండోత్రైమాసికంలో 15.62 సంవత్సరాలకుమెచూరిటీ పరిమితిగా నిర్ణయించింది. అలాగేనగదు నిర్వహణ బిల్లులరూపంలో ప్రభుత్వం ఎలాంటి నిధులను సేకరించలేదని ఆర్థికశాఖప్రకటించింది. ఈ త్రైమాసికంలో రిజర్వుబాంకు ప్రభుత్వంకోసం ఎలాంటి ఓపెన్‌మార్కెట్ లావాదేవీలు నిర్వహిం చలేదని తెల్పింది. నగదు సర్దుబాటు సౌకర్యం కింద రోజువారి సగటు నగదు నిర్వహణ 39,604 కోట్లుగా ఉంది. ఇక సెక్యూరిటీలపరంగా చూస్తే పదేళ్ల బెంచ్‌మార్క్ సెక్యూరిటీలపై 7.40శాతంగా సెప్టెంబరుచివరినాటికి ఉంది. అదే డిసెంబరు చివరినాటికి 7.33శాతంగా ఉంది. ఏడు బేసిస్ పాయింట్లు రాబడులు తగ్గాయి. గత ఏడాదిడిసెంబరు ఏడో తేదీ ఆర్‌బిఐ నిర్వహించిన మానిటరీ పాలసీ సమీక్షలో కమిటీ రెపోరేట్లను 35 బేసిస్‌పాయింట్లను పెంచింది. దీనితో రెపోరేట్లు 5.9శాతంనుంచి 6.25శాతంగా ఉన్నాయి. ద్రవ్యోల్బణం కట్టడిచేసేందుకే ఈ చర్యలుచేపట్టినట్లు అప్పట్లో ఆర్‌బిఐ ప్రకటించింది. ఇక ఈ ఏడాది ఫిబ్రవరి ఎనిమిదవ తేదీ రిజర్వుబ్యాంకు బెంచ్ మార్క్ రెపోరేట్లను మరో 25 బేసిస్ పాయింట్లు ఎంచింది.ద్రవ్యోల్బణ కట్టడిచర్యల్లో భాగంగా ఈపెంపు చేసామని చెప్పడంతో రెపోరేట్లు 6.5శాతానికి పెరిగాయి.

# రికార్డుస్థాయిలో జిఎస్టీ వసూళ్లు: మార్చిలో 1.60 లక్షలకోట్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:** జిఎస్టీ వసూళ్ల మరోసారి లక్షన్నరకోట్లను దాటేసాయి. మార్చినెలలో జిఎస్టీ వసూళ్ల 13శాతంపెరిగి 1.60 లక్షలకోట్లుగా ఉన్నట్లు ఆర్థిక శాఖప్రకటించింది. ఈ ఆర్థికసంవత్సరంలో వరుసగా నాలుగోసారి లక్షన్నరకోట్లు దాటిందని ఆర్థికశాఖ వివరించింది. మార్చినెలలో 1,60,122కోట్ల మేర జిఎస్టీ వసూళ్ల జరిగితే ఆ మొత్తంలో సిజిఎస్టి 29,546 కొఓట్లు, ఎస్‌జిఎస్టీ 37,314కోట్లు, ఐజిఎస్‌టి 82,907 కోట్లరూ పాయలుగా ఉంది. ఈ మొత్తం 42,503 కోట్ల రూపాయలు దిగుమతి వస్తువులపై వేసిన సుంకంగా పేర్కొంది. అలాగే అదనపు సెస్‌రూపంలో 10,355 కోట్లు వసూలుచేసింది. ఈ మొత్తంలో కూడా 960 కోట్లు దిగుమతులద్వారా సమకూరిందని ఆర్థికశాఖ ప్రకటించింది. ఐజిఎస్టీ వసూళ్ల ఈసారి అత్యధికంగా రాబట్టినట్లు స్పష్టంఅవుతోంది. ప్రభుత్వం 33,408 కోట్లు సిజిఎస్‌టి, 28,187 కోట్లు ఎస్‌జిఎస్‌టిని నిరంతర సెటిల్‌మెంట్‌కింద రాష్ట్రాలకు కేటాయించింది. కేంద్ర, రాష్ట్రాలకు మొత్తం రాబడులు మార్చినెలలో ఐజిఎస్‌టి సెటిల్‌మెంట్ తర్వాత 62,954 కోట్లుగా సిజిఎస్‌టికి ఉంటే, 65,501 కోట్లు ఎస్‌జిఎస్‌టికి ఉన్నట్లు తేలింది. గత ఏడాది ఇదేనెల రాబడులకంటే జిఎస్టీ 13శాతం అధికంగా ఈ ఏడాది రాబట్టింది. దిగుమతులపై విధించిన సుంకాలు,పన్నులు కూడా 8శాతంపెరిగింది. దేశీయ లావాదేవీలు కూడా 14శాతం గత ఏడాది మార్చికంటేపెరిగినట్లు తేలింది. అలాగే మార్చినెలలో రిటర్నులు కూడా 93.2శాతంపెరిగాయి. జిఎస్‌టిఆర్‌వన్‌లో భారీ వృద్ధినమోదుకాగా జిఎస్‌టి ఆర్3బిలు కూడా పెరిగాయి. 91.4శాతం రిటర్నులు దాఖలయినట్లు ఆర్థికశాఖ వివరించింది. 2022:23 సంవత్సరానికిగాను స్థూల జీఎస్టీ రాబడులు 18.10 లక్షలకోట్లుగా ఉంది. నెలసరి సగటు వసూళ్ల పూర్తి సంవత్సరంలో 1.51 లక్షలకోట్లుగా ఉన్నాయి. 2022:23 లో స్థూల రాబడులు గత ఏడాదికంటే 22శాతంపెరిగాయి. సగటు స్థూల రాబడులు చివరి త్రైమాసికంలో 1.55 లక్షలకోట్లుగా ఉంది. అంతకుముందు త్రైమాసికాల్లో వరుసగా 1.51 లక్షలు, 1.46 లక్షలు, 1.49 లక్షలకోట్లుగా ఉన్నాయి.




# విదేశీ పర్యటన కోసం రూ.4 కోట్లు

## రిషి సునాక్‌పై విమర్శలు



**లండన్, ఏప్రిల్ 1:** బ్రిటన్ ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రిషి సునాక్‌ను విమర్శలు, వివాదాలు వెంటాడుతూనే ఉన్నాయి. తాజాగా ఆయన మరోసారి వివాదాస్పద వార్తల్లో నిలిచారు. ఇటీవల రిషి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఓ కొత్త పాలసీపై విపక్షాలు మండిపడుతున్నాయి. ఈ మేరకు యూకే ప్రధాని రిషి సునాక్ విదేశీ పర్యటనల కోసం కేవలం ప్రైవేట్ జెట్ల కోసమే సుమారు రూ.4 కోట్ల ఖర్చు పెట్టినట్లు నివేదిక వెల్లడించింది. ఈజిప్టులో జరిగిన కాప్ 27సదస్సుకు హాజరయ్యేందుకు ప్రభుత్వం ప్రైవేట్ జెట్లకు దాదాపు రూ.96 లక్షలు ఖర్చు చేసింది. తన భార్య అక్షతా మూర్తి వ్యాపార ప్రయోజనాల కోసమే ఆ నూతన విధానాన్ని తీసుకొచ్చారంటూ రిషిపై విమర్శలు గుప్పిస్తున్నాయి. మార్చి ఆరంభంలో యుకే ప్రభుత్వం స్ప్రింగ్ బడ్జెట్‌ను ప్రవేశపె ట్టింది. అందులో చిన్నారుల సంరక్షణను ఆయాల సేవలను అందించే కంపెనీలకు ప్రోత్సాహకాలు కల్పించేలా నూతన పైలట్ పథకాన్ని ప్రకటించారు. కాగా ఇలాంటి సేవలనే అందించే కోరు కిడ్స్ లిమిటెడ్ అనే కంపెనీలో రిషి సతీమణి అక్షతా మూర్తి వాటాదారుగా ఉన్నారు. దీంతో భార్య వ్యాపార ప్రయోజనాల కోసమే ప్రధాని ఈ పైలట్ ప్రాజెక్టును ప్రవేశపెట్టారంటూ ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.' ఈ స్కీమ్‌ను తీసుకురావడం వెనుక ప్రత్యేక ఆసక్తి ఏమైనా ఉందా? సొంత ప్రభుత్వ విధానాల నుంచి రిషి కుటుంబం అదనపు ఆదాయాన్ని పొందాలనుకుంటుందా? ఈ ప్రశ్నలకు సునాక్ సమాధానం చెప్పాల్సిందే' అని ప్రతిపక్ష లిబరల్ డెమోక్రాట్ చీఫ్ విప్ వెండీ ఛాంబెర్లేన్ ఆరోపించారు. ఈ ఆరోపణలపై దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. అయితే ఈ ఆరోపణలను 10 డౌనింగ్ స్ట్రీట్ ఖండించింది. కాగా రిషి సునాక్ ప్రధాని కాకముందు కూడా తన భార్య పన్నుల వ్యవహారం తీవ్ర దుమారం రేపిన విషయం విదితమే.

# చుక్కలనంటిన పాకిస్థాన్ ద్రవ్యోల్బణం



## గతనెలలో 35.37%గా నమోదు

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 1:** పాకిస్థాన్‌లో ఏటికేడాది చూస్తే ద్రవ్యోల్బణం ఆకాశాన్ని తాకుతోంది. మార్చి నెలలో ద్రవ్యోల్బణం 35.37శాతంగా ఉన్నట్లు ప్రభుత్వమే ప్రకటించింది. ఐదు దశాబ్దాల నాటి గరిష్టానికి చేరుకుంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి షరతులను అమలుచపరిచేందుకు పాకిస్థాన్‌ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుండటంతో అన్ని రంగాలు కుదేలయ్యాయి. ఫలితంగా నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలనంటుతున్నాయి. నెలవారీగాచూస్తే సగటున 3.72శాతంగా పెరిగింది. గత ఏడాది ద్రవ్యోల్బణం 27.26శాతంగా ఉంది. ఆర్థికరంగపరంగా క్రమశిక్షణా రాహిత్యంవల్లనే ఈపరిస్థితులు దాపురించాయి. రాజకీయ అనిశ్చితి ఇందుకు తోడయింది. పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్త కుప్పకూలడానికి ఈరెండే కారణాలని నిపుణులు అంచనావేసారు. అంతేకాకుండా అంతర్జాతీయంగా నెలకొన్న ఇందన సంక్షోభం, మరోపక్క వరదల భీభత్సంతో మరింతకుదేలయింది. దేశంలోని మూడోవంతుభాగాన్ని గత ఏడాది వరదలు అతలాకుతలంచేసాయి. ప్రస్తుతం ఉన్న రుణభారం అధిగమించాలంటే పాక్‌కు బిలియన్లకొద్దీ డాలర్ల ఆర్థికసాయం అవసరం అవుతుంది. దీనికితోడు విదేశీ కరెన్సీ రిజర్వులు కూడా తగ్గిపోయాయి. పాకిస్థాన్‌రూపాయి అత్యంత కనిష్టస్థాయికి చేరింది. రంజాన్‌మాసంలో ముస్లిం సోదరులు పవిత్ర ప్రార్థనల సమయంలో కూడా ఆహార ఉత్పత్తులకోసం ఏర్పడిన రద్దీలో కనీసం 20 మందికిపైగా చనిపోయారు. ఆహార పంపిణీ కేంద్రాల వద్దజరిగిన తొక్కిసలాటలోనే ఈ మరణాలు సంభవించాయి. కరాచిలో ముందు రోజు జరిగిన తొక్కిసలాటలోనే 12 మంది చనిపోయారు. 2.20 కోట్ల జనాభా ఉన్న ఈ దక్షిణాసియా దేశం అత్యంతతీవ్రస్థాయి రుణభారంతో సతమతం అవుతోంది. ఇందుకోసం పన్ను సంస్కరణలు కూడా తీసుకురావాలి. ఐఎంఎఫ్ అందించే మలివిడత 6.5 బిలియన్ డాలర్ల బెయిలౌట్ ప్యాకేజికి ఐఎంఎఫ్ ఆదేశాలు తూచా తప్పకుండా పాటించాల్సిన అవసరం వచ్చింది.

# తగ్గిన వాణిజ్య సిలిండర్ ధర

**ముంబై, ఏప్రిల్ 1:** గ్యాస్ ధరలపై కేంద్ర ప్రభు త్వం శుభవార్త అందించింది. 2023-24 ఆర్థిక సంవత్సరం మొదటి రోజునే ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ల ధరలను సవరించింది. ఏప్రిల్ 1 వంట గ్యాస్ ధరలు దాదాపు రూ.92 తగ్గించింది. అయితే రేట్ల తగ్గింపు కేవలం వాణిజ్య గ్యాస్ సిలిండర్ వినియోగదారులకు మాత్రమే. గృహోపయోగానికి వినియోగించే డొమెస్టిక్ ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ ధరల్లో మాత్రం ఎలాంటి తగ్గింపు లేదు. 14.2 కిలోల డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల ధరలను ప్రభుత్వం గత నెలలోనే రూ.50 పెంచిన విషయం విదితమే. అలాగే వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలను రూ.350 పెంచింది. సాధారణంగా కొత్త ఆర్థిక సంవత్సరం మొదటి రోజున పెట్రోలియం కంపెనీలు ఎల్‌పిజి సిలిండర్ల ధరలను సవరి స్తుంటాయి.డాలర్‌తో రూపాయి మారకం విలువ, అంతర్జాతీయ బెంచ్‌మార్క్ రేటు భారతదేశంలో ఎల్‌పిజి సిలిండర్ ధరలను ప్రభావితం చేసే రెండు కీలక అంశాలు. సవరించిన తర్వాత 19 కేజీలవాణిజ్య సిలిండర్ ధర ఢిల్లీలో రూ. 2,028, కోల్‌కతాలో రూ.2,132, ముంబైలో రూ.1,980,చెన్నైలో రూ,.2,192.50 చొప్పున ఉంది. కాగా ప్రధాన మంత్రి ఉజ్జ్వల యోజన పథకం లబ్ధిదారులకు ప్రభుత్వం గృహ ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్‌లపై సబ్సిడీని ప్రకటించింది. ఈ పథకంకింద 9.59కోట్ల మంది లబ్ధిదారులకు ప్రతిఎల్‌పిజి గ్యాస్‌సిలిండర్‌పైనారూ.200 సబ్సి డీ అందిస్తున్నట్లు సమాచార,ప్రసారశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ గతనెలలో ప్రకటించారు.

# రూ.15,920 కోట్లకుపెరిగిన రక్షణరంగ ఎగుమతులు

## కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:** భారత రక్షణరంగ ఎగుమతులు ఆల్‌టైమ్ రికార్డుస్థాయికి చేరినట్లు రక్షణ మంత్రిరాజ్‌నాథ్‌సింగ్ వెల్లడించారు. ఇదొక అనూహ్య లక్ష్య సాధన అని సంబంధిత విభాగాలనుప్రశంసించారు. ఈ ఆర్థికసంవత్సరంలో 15,920 కోట్ల ఎగుమతులు జరిగాయని, గత ఏడాది 12,814 కోట్లవరకూ జరిగిన ఎగుమతులు ఈ సంవత్సరంలో మరింతపెరిగాయని ఆయన అన్నారు. ఎగుమతులపై ఆయన తన ట్విట్టర్‌ఖాతాలో వివరాలు వెల్లడిస్తూ మిలిటరీ హార్డ్‌వేర్‌ను 8434 కోట్లరూపాయలు గత ఏడాది ఎగుమతి చేసామని, అంతకుముందు ఏడాది 9115 కోట్లు, 2018:19 సంవత్సరంలో 10,745కోట్లు ఎగుమతులుజరిగాయన్నారు. 2017:18 సంవత్సరంలో 4682 కోట్లు, 2016:17ల్లో 1521కోట్లు ఉన్నట్లు తెలిపారు. ఇక రక్షణరంగ హార్డ్‌వేర్ తయారీలో 1.75 లక్షలకోట్లు విలువైన ఉత్పత్తులుజరగాలని ప్రభుత్వం లక్ష్యం విదించిందన్నారు. దీనితో రక్షణరంగ ఎగుమతులు 2024:25 నాటికి 35వేలకోట్లకుపెరుగుతాయని అన్నారు. గడచిన కొన్నేళ్లుగాప్రభుత్వం దేశీయ రక్షణరంగ ఉత్పత్తులనుప్రోత్సహించేందుక అనేక సంస్కరణలు తెచ్చిందని ఆయన పేర్కొన్నారు.

# కులగణన జరపాల్సిందేనని ఎన్‌డిఎపై కాంగ్రెస్ ఒత్తిడి

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 1:** కులగణనకోసం కాంగ్రెస్‌పార్టీ ఇతర ప్రతిపక్ష పార్టీలన్నింటితోకలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నిర్ణయించింది. ఇప్పటివరకూ కుల గణన అనేది నిర్దిష్టంగా జరగలేదు. 1931లో జరిగిన కుల గణన ఆధారంగా మాత్రమే ఇపుడు ప్రభుత్వ విధివిధానాలు నడుస్తున్నాయి. ఒబిసి వ్యతిరేకకాంగ్రెస్ అని ప్రచారాన్ని ముమ్మరంచేస్తున్న బిజెపిని కట్టడిచేసేందుకు అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్ల అయినా ఇప్పటికీ కులగణన ఎందుకు చేపట్టలేదన్న వాదనతో ఇపుడు కాంగ్రెస్ పార్టీ మరో కొత్త వాదనను తెరపైకి తెచ్చింది. తానుమాత్రమే కాకుండా తనతోపాటు కలిసివచ్చే అన్ని ప్రతిపక్ష పార్టీలను కలుపుకుని అధికార బిజెపి విమర్శలకు కౌంటర్ ఇవ్వడంతోపాటు ఎప్పుడో 92 ఏళ్లకిందట జరిగిన కులగణన ఆధారంగానే ఇప్పటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని, దీనివల్ల అనేక మంది అర్హులు ప్రయోజనాలు కోల్పోతున్నారని కాంగ్రెస్ పార్టీ వాదిస్తోంది. సమాజ్‌వాది పార్టీ, రాష్ట్రీయ జనతాదళ్, జనతాదళ్‌యునైటెడ్ పార్టీలతో ఇప్పటికే ఈ చర్చలుజరిగాయి. ఇతర ప్రతిపక్ష పార్టీల నాయకుల తోకూడా కాంగ్రెస్ చర్చలుజరుపుతోంది. అన్నీ సజావుగా సాగితే సత్వ రమే ఇక కులగణన చేపట్టాలని డిమాండ్‌చేస్తూ ఎన్‌డిఎ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ కృషిచేస్తోంది. మోడీ ఇంటిపేరును కించరపరిచిన రాహుల్‌గాంధీ దేశంలో మొత్తం ఒబిసి కులాన్నే కించపరి చారంటూ బిజెపి కాంగ్రెస్ పార్టీపై విమర్శల దాడిని పెంచిన సంగతి తెలిసిందే.ఇపుడు ఈ విమర్శలను తిప్పికొట్టేందుకు అసలైన అస్త్రం సిద్ధంచేయాలని నిర్ణయించిన కాంగ్రెస్ కులగణన సర్వేను తెరపైకి తెచ్చింది.

# మా ఇంటికి రండి..మా ఇల్లే మీఇల్లు

## రాహుల్‌గాంధీకి నెటిజన్లు, కాంగ్రెస్ నేతల ట్వీట్లు



**బెంగళూరు, ఏప్రిల్ 1:** మోడీ ఇంటిపేరును కించపరిచారన్న అభియోగాలపై రెండేళ్ల జైలుశిక్ష, ఆపై లోక్‌సభలో అనర్హత వేటుపడిన రాహుల్‌గాంధీని ఆయన నివసి స్తున్న అధికారిక భవంతిని ఖాళీచేయాలని లోక్‌సభ సెక్రటేరియట్ ఉత్తర్వులు జారీ చేయడంతో ఇపుడు ఎఐసిసి మాజీ అధ్యక్షుడికి సానుభూతి విపరీతంగా పెరిగిపోయింది. గడచిన రెండురోజులుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇతరులు కూడా ' మేరా ఘర్ ఆప్‌కా ఘర్' అంటూ ట్వీట్లు వెల్లువెత్తిస్తూ ఆయన్ను ఆహ్వానిస్తున్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ నాయకులు ప్రత్యేకించి ఈ ప్రచారం కూడా ప్రారంభించారు. రాహుల్‌ను తమ నివాసానికి రావాలని ఆహ్వానాలు పంపిస్తున్నారు. మాజీ మంత్రులు కెజె జార్జి, దినేష్ గూండూరావు, జమీర్ అహ్మద్, ఎమ్మెల్యే రిజ్వాన్ అర్షద్ ఇతరులు కూడా ఒక పోస్టరును చేతబట్టుకుని మా ఇల్లే మీ ఇల్లు అన్న నినాదాలతో ఉన్న బ్యానర్లను వారి ఇంటిముందు వేలాడదీసారు. రాహుల్‌గాంధీ లాంటి వ్యక్తికి ప్రభుత్వ భవనం అవసరం లేదని, తమనాయకుడు మా గుండెల్లోనే ఉంటాడని, మా ఇంట్లోనే ఉండాలని ఆహ్వానించడం మాకర్తవ్యమని రిజ్వాన్ ట్వీట్‌చేసారు. మేమంతా మీవెంటే. మాఇంటికి రండి అంటూ ట్వీట్లు వెల్లువెత్తించారు. ఈ కుట్రల తుపానులో మిమ్మల్ని నిరాశ్రయులని ఎవరుఅంటారు. మేమంతామీవెంటే అన్న ట్వీట్లు సోషల్‌మీడియాలో వెల్లువెత్తాయి.

# ప్రాణాలకు తెగించి ముగ్గురు స్నేహితులను కాపాడిన పదేళ్ల బాలుడు

## రూ.లక్ష చెక్కు ఇచ్చి అభినందించిన గోవా ప్రభుత్వం

**పనాజీ, ఏప్రిల్ 1:** గోవాలో పదేళ్ల బాలుడు తనతో ఆడుకునే ముగ్గురు చిన్నారులను ప్రాణాపాయం నుంచి కాపాడి అందరి ప్రశంసలూ అందుకుంటున్నాడు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.. గోవా రాజధాని పనాజీ నుంచి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుంబార్జువాలో గ్రామ దేవత ఉత్సవాలు జరుగుతుండగా, వాటిని తిలకించేందుకు నలుగురు చిన్నారులు అక్కడికి వెళ్లారు. రంగులు చల్లుకొని ఆడుకున్నారు. అనంతరం దగ్గరలోని నది వద్దకు వెళ్లారు. స్నానం చేసేందుకు నదిలోకి దిగిన ముగ్గురు చిన్నారులు నీటిలో జారి పడిపోయారు. వారికి ఈతరాక మునిగిపోయారు. అదంతా చూసిన అంకుర్‌కుమార్ సంజయ్‌ప్రసాద్ అనే పదేళ్ల బాలుడు వారిని కాపాడేందుకు నదిలోకి దూకాడు. ఒకరి తర్వాత ఒకరిని ఒడ్డుకు చేర్చాడు. సిపిఆర్ చేయడంతో వారు స్పృహలోకి వచ్చారు. అనంతరం స్థానికుల సాయంతో అంబులెన్స్‌కు ఫోన్ చేశాడు. తన స్నేహితులను కాపాడేందుకు ధైర్యసాహసాలు ప్రదర్శించిన సంజయ్ పేరు గోవాలో మార్మోగుతోంది. బాలుడి సాహసాన్ని గుర్తించిన ఆ రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష బహుమతితో సత్కరించింది. సిఎం ప్రమోద్‌సావంత్ స్వయంగా చెక్కు అందించి బాలుడిని అభినందించారు. ' చిన్న వయసులో ధైర్యసాహసాలు ప్రదర్శించి తన స్నేహితులను కాపాడిన బాలుడిని కలవడం ఎంతో ఆనందంగా ఉంది. అంకుర్ సరైన సమయంలో తన సమయస్ఫూర్తితో తోటి పిల్లల జీవితాలను కాపాడాడు. అతణ్ని చూసి గోవా గర్విస్తోంది. అతణ్ని ప్రోత్సహించేందుకు రూ.లక్ష చెక్కు అందజేశాం. తనకు ఉజ్వల భవిష్యత్ ఉండాలని ఆశిస్తున్నాన్ను అని ప్రమోద్ సావంత్ ట్వీట్ చేశారు. బాలుడితో దిగిన ఫోటోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.



# చెన్నైలోని కళాక్షేత్రలో లైంగిక వేధింపులు విద్యార్థినుల ఆందోళన



**చెన్నై, ఏప్రిల్ 1:** చెన్నైలోని కళాక్షేత్ర ఫౌండేషన్‌కు చెందిన ఓ కళాశాలలో విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపణలొచ్చాయి. రుక్మిణీదేవి కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్‌లో హరిపద్మన్ అనే అసిస్టెంట్ ప్రొఫెసర్ మరో ముగ్గురు ఆర్టిస్టులపై కేసు నమోదైంది. ఓ పూర్వ విద్యార్థిని ఫిర్యాదుమేరకు ఈ కేసు నమోదైంది. లైంగిక వేధింపులు, బాడీ షేమింగ్, తదితర వేధింపులకు గురవుతున్నామని కొన్నిరోజులుగా 200మంది విద్యార్థినులు ఆందోళన చేపట్టారు. 90మంది విద్యార్థినులు రాష్ట్ర మహిళా కమిషన్‌కు ఫిర్యాదుచేశారు. ముఖ్యమంత్రి స్టాలిన్‌కు లేఖ రాశారు. దోషులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. కేంద్ర సాంస్కృతికశాఖ మంత్రి కిషన్‌రెడ్డికి కూడా లేఖరాశారు. యేళ్లుగా వేధింపులు, కుల వివక్ష ఎదుర్కొంటున్నామని, తమ ఫిర్యాదులపై అధికా రులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. కళాక్షేత్ర డైరెక్టర్ రేవతి రామచంద్రన్‌ను పదవి నుంచి తొలగించాలని కోరారు. కురుక్షేత్ర ఫౌండేషన్‌ను1936లో రుక్మిణీదేవి అరుండలే స్థాపించారు. అక్కడ భరతనాట్యంలాంటి సంప్రదాయిక కళలను నేర్పే కోర్సులు అంది స్తారు. ఉన్నత ప్రమాణాలకు మారుపేరుగా ఉన్న సంస్థ ఇప్పుడు వివాదాల్లో చిక్కుకుంది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 2993, మృతి ఏడు

## దేశంలో మొత్తం బాధితులు 4,47,18,781

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్1:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2993 కేసులు నమోదయ్యాయి. మృతి ఏడుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,18,781కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,71,551 మంది కోలుకోగా 16,354 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,876కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,44,111కి చేరగా,79,92,580 మందివరకు కోలుకున్నారు.1,48,441 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,36,683కి చేరింది.అందులో 67,60,686మంది కోలుకున్నారు.71,622 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,77,389కి చేరింది.అందులో 40,35,957 మంది కోలుకున్నారు.40,324 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,96,790కి చేరింది.అందులో 35,57,963 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

# శ్రీశైలం ఘాట్‌లో రోడ్డు ప్రమాదం

## బొలెరో వాహనం, స్కూటర్ ఢీ

## ఇద్దరు మృతి, పలువురికి గాయాలు

**పెద్దదోర్నాల, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** పెద్దదోర్నాల మండల పరిధి శ్రీశైలం ఘాట్ రోడ్డు శిఖరేశ్వర సమీపంలో బొలెరో వాహనం - స్కూటర్ ఢీకొని రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతిచెందారు. ఈ సంఘటన శనివారం జరిగింది. ఈ సంఘటనలో నంద్యాల జిల్లా శ్రీశైలం దైవస్థానాకి చెందిన అర్చకుడు చిలిమికోట శివనాగ ప్రసాద్(47) పల్నాడు జిల్లా మాచర్ల ముదిరాజట్ సొసైటీ కాలనీకి చెందిన వాలంటీర్ కొరట వెంకటేష్(36) అక్కడికక్కడే మృతి చెందారు. బొలెరో వాహనంలో ఉన్న వెంకటేష్‌కు రోడ్డు పక్కన ఉన్న ఇనుప రాడ్డు పొట్టలో గుచ్చుకొని అక్కడికక్కడే మృతిచెందగా స్కూటర్‌పై వెళ్తున్న అర్చకుడు చిలిమికోట శివ నాగ ప్రసాద్ కూడా సంఘటన స్థలంలోనే మృతిచెందాడు. డ్రైవర్ నల్లబోలు సుధీర్, ఉన్నం మహేష్‌కుమార్, దుర్గ హరిప్రసాద్, బెల్లంకొండ హరిబాబులకు గాయాలయ్యాయి. వీరు సున్నిపెంట ప్రభుత్వ వైద్యశాలలో చికిత్సలు పొందుతున్నారు. సమాచారం అందుకున్న పెద్దదోర్నాల ఎస్సై ఎం.శ్రీనివాసరావు తన సిబ్బందితో హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చిలిమికోట శివనాగప్రసాద్, కొరట వెంకటేశ్వర్లు మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు.





# ప్రపంచదేశాల్లో 68.39 కోట్ల వైరస్‌కేసులు

## 68.31 లక్షల మరణాలు



**జెనీవా,ఏప్రిల్ 1:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కొత్తకేసులతో మరింత ఆందోళన పెరుగుతోంది. శనివారం నాటికిప్రపంచ వ్యాప్తంగా 68.39 కోట్లకుపైగా కేసులు నమోదుకాగా 68.31 లక్షలమందిచనిపోయారు. మరో 39,911 మంది పరిస్థితి విషమించింది. రికవరీలు 65.69కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో 24.78 కోట్లమందికివైరస్‌సోకి 20.30 లక్షలమందిచనిపోయారు. మరో 6436 మందిపరిస్థితి విషమంగా ఉంద.ఇ రికవరీలు 24.35 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.59 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.57 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా 16.22 లక్షలమంది చనిపోయారు. మరో 7148 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.12 కోట్లకుపైగా నమోదుకాగా మరో 27.91 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.52 కోట్లకుపైగా బాధితు లుంటే వారిలో 15.40 లక్షలమందిచనిపోయారు. మరో 15,558 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.98 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికాదేశాల్లో 6.83 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వాటిలో 13.52 మరణాలునమోదయ్యాయి. మరో 10,160 కేసులు విషమపరిస్థితిలో ఉన్నట్లు తేలింది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,73,924 మంది పరిస్థితి ఆందో ళనగా ఉన్నట్లు ఆదేశాలుప్రకటించాయి. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 2,58,662 మందిచని పోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,71, 412 మంది పరిస్థితి అయోమయంగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.40 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 26,702 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైబడ్డాయి. మరో 1,51,707 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతూ వైరస్‌తో సతమతం అవుతున్నారు.

# వడోదరలో అల్లర్లపై దర్యాప్తునకు సిట్

## 23మంది అరెస్ట్, 500మందిపై ఎఫ్ఐఆర్

**గాంధీనగర్, ఏప్రిల్ 1:** శ్రీరామనవమి శోభాయాత్ర సందర్భంగా వడోదరలో చెలరేగిన అల్లర్లపై దర్యాప్తునకు ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఏర్పాటు చేసినట్లు గుజరాత్ ప్రభుత్వం తెలిపింది. క్రైం విభాగం డిసిపి నేతృత్వంలోని ఐదుగురు సభ్యులతో కూడిన పోలీస్ బృందం ఈ సిట్‌లో ఉంటుంది. వడోదరలోని కుంభద్వార..హాథీఖానా ప్రాంతంలో మార్చి 30న శోభాయాత్ర సందర్భంగా రాళ్లు రువ్విన ఘటన జరిగి, ఉద్రిక్తతలకు దారితీసింది. అల్లర్లను ప్రేరేపించేందుకు యత్నించినట్లు అనుమానమున్న 23మందిని వడోదర పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో ఐదుగురు మహిళలు కూడా ఉన్నారు. అల్లర్లు జరిగినపుడు తీసిన వీడియో ఫుటేజ్ ఆధారంగా ఈ అరెస్టులు చేశామని పోలీసులు పేర్కొన్నారు.

వడోదరలోని స్థానిక కోర్టులో నిందితుల్ని హాజరు పరచగా, వారిలో ఐదుగురిని ఐదురోజుల పోలీస్ కస్టడీకి అనుమతించింది. మిగతా 18మందిని జ్యుడిషియల్ కస్టడీకి తరలించాలని ఆదేశించింది. ఈ ఘటనకు సంబంధించి మరో 500మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని పోలీసులు తెలిపారు. మైనారిటీలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో శోభాయాత్ర వెళ్తున్నపుడు అల్లర్లు జరిగాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

# స్టార్ హీరోలతో 'ఆస్కార్' విజేత



ఇటీవల మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా ప్రముఖ దర్శకుడు ఎస్ఎస్ రాజ మౌళి, కీరవాణి టీమ్‌ను ఆహ్వానించి ఆస్కార్ అవార్డు వచ్చిన సందర్భంగా ఘనంగా సత్కరిం చారు. ఈ తర్వాత కూడ కీరవాణికి , నాటు నాటు టీమ్‌కు ప్రశంసలు సత్కారాలు అందుతూనే ఉన్నాయి. తాజాగా ఆస్కార్ విజేత కీరవాణిని బాలీవుడ్ స్టార్ హీరోలు వెంకటేష్, నాగార్జునకలిశారు. ఇద్దరు స్టార్ హీరోల మధ్య ఆస్కార్ సార్ అంటూ కామెంట్లు విన్పిస్తన్నారు.. ప్రస్తుతం ఈ ఫొటో వైరల్ అవుతోంది.

# దసరా విజయదరహాసం



నాచురల్ స్టార్ నాని నటించిన తాజా చిత్రం దసరా విజయం పట్ల యూనిట్‌చాలా సంతోషంగా ఉంది.. మరోవైపు ఈచిత్రం విజయంతో కీర్తి సురేష్ ముఖంలో విజయానందం కన్పిస్తోంది.. దసరా సక్సెస్ వేడుకల్లో భాగంగా హైదరా బాద్‌లో యూనిట్ సభ ఓయలతో కలిసి కీర్తి సురేష్ సందడిచేశారు. ఈసందర ్భంగా జరిగిన ఈవెంట్ ఆమె చాలా సంతోషంగా కన్పించిందని యూనిట్ తెలిపింది.. ఇందులోని పాత్ర కేవలం కీర్తి సురేష్ మాత్రమే చేయగలదు.. దసరా సినిమా ఈస్థాయిలో విజయాన్ని సొంతం చేసుకునేది కాదు అంటూ కొందరు కామెంట్లు చేస్తున్నారు.

# రాజేంద్రప్రసాద్, అర్చన 'షష్టిపూర్తి'

నటకిరీటి డాక్టర్ రాజేంద్రప్రసాద్, నటి అర్చన. ఈజోడీ పేర్లు వింటే లేడీస్ టైలర్ గుర్తుకొస్తుంది.. సుజాతా మై మయర్ జాతా డైలాగును, ఆసన్నివేశాన్ని, ఆసినిమాను అంత త్వరగా ఎవరుమర్చిపోతారు.. చెప్పండి.. తెలుగులో ట్రెండ్ సెట్ చేసిన బ్లాక్‌బస్టర్ సినిమాల్లో అదొకటి.. ఆసినిమా వచ్చిన 37ఏళ్లకు మళ్లీ కాంబినేషన్ రిపీట్ అవుతుంది.. ఓ కొత్త సినిమాలో సూపర్‌హిట్ జోడీ నటిస్తోంది.. రాజేంద్రప్రసాద్, అరచన ప్రధాన పాత్రల్లో మా,., ఎఎ1 ప్రొడక్షన్‌స సంస్థ నిర్మిస్తున్న సినిమా షష్టిపూర్తి, రూపేష్ కుమార్ చౌదరి, ఆకాంక్షాసింగ్ జంటగా నటిస్తున్న



ఈచిత్రానికి పవన్ ప్రభ దర్శకుడు. .రూపేష్‌కుమార్ చౌదరి నిర్మాత. చెన్నైలోని ఇసైజ్ఞానిఇళయరాజా స్టూడియోస్‌లో శనివారం ఈచిత్రంపూజా కార్యక్రమాలతోప్రారంభమైంది. తొలి సన్నివేశానికి ఇసైజ్ఞాని ఇళయరాజా కెమెరా స్విచ్చాన్‌చేశారు.. సూపర్‌గుడ్ ఫిల్మ్స్ అధినేత ఆర్‌బిచౌదరి క్లాప్ ఇచ్చారు.. సినిమా హీరో, నిర్మాత రూపేష్‌కుమార్ చౌదరి మాట్లాడారు.. రాజేంద్రప్రసాద్ ఇళయరాజా వంటి లెజెండ్స్‌తో సినిమాచేసే అవకాశం రావటం సంతోషంగా ఉందన్నారు. లేడీస్ టైలర్ తర్వాత రాజేంద్రప్రసాద్ , అర్చన చేస్తున్నచిత్రమన్నారు. చాలా సంవత్సరాల తర్వాత వాళ్ల కాంబినేషన్ కూడ రిలీజ్ అవుతుందన్నారు. సినిమాలో మొత్తం నాలుగు పాటలున్నాయని తెలిపారు. న్యూఏజ్ ఫ్యామిలీ డ్రామా అనానరు. ఈనెలలో రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ అవుతుందనానరు. జూలైలో సినిమాను విడుదల చేయటానికి సన్నాహాలుచేస్తున్నామన్నారు. త్వరలోమరిన్ని వివరాలు వెల్లడిస్తామన్నారు.

# 'తెలుగు ఇండియన్ ఐడల్ 2'

సంగీతానికి ఎల్లలు లేని ఒక ప్రపంచ స్థాయి భాష.. అదే నేడు తెలుగు ఇండియన్‌ఐడల్ అనే విశ్వవేదికపై యువగాయకులు తమ ప్రతిభను చాటేందుకు దోహదపడుతోంది.. తెలుగు పాట ప్రపంచం నలుమూలల ఉన్న తెలుగువారి చెవికి చేరుతుంది.. షోలో ప్రస్తుతం ఉన్న టాప్ 11 కంటెస్టెంట్స్ తమ మధురగానంతో ప్రేక్షకుల మదిని దోచుకుంటున్నారు. సామాన్య ప్రేక్షకులే కాక ఎంతో మంది సినీసంగీత ప్రముఖులు వీరి గానానికి మంత్రముగ్ధులువుతున్నారు.. పోటీలో భాగంగా నిర్వహించిన గాలా విత్ బాలా ఎపిసోడ్‌లో సౌజన్య భాగవతుల అనే కంటెస్టెంట్ ఆలపించిన




గౌతమీపుత్ర శాతకర్ణి చిత్రంలోని ఎంకిమీడ నా జతవిడి.. సాంగ్ విన్న ప్రముఖ నేపథ్యం గాయని శ్రేయాఘోషల్ సంతోషం వ్యక్తం చేశారు. సౌజన్య గాత్రం అత్యంత మధురంగా ఉందంటూ కితాబునిచ్చారు.. ఈ చిత్రంలో ఒకరిజినల్ పాటను ఆమె శ్రేయానే ఆపలించారు.. అలాగేప్రముఖ బాలీవుడ్ సంగీతకారులు విశాల్ దద్గాని, మరియు హిమేష్ రేపిమియా షోకు వస్తున్న ఆదరణను ప్రశంసించారు. ఈ షో ఇలాగే దిగ్విజయంగా సాగాలని ఆకాంక్షించి, కంటెస్టెంట్స్‌కు ఆల్‌ది బెస్ట్ తెలిపారు. షో గురించి మార్కెటింగ్ హెడ్ కార్తీక్ కనుమూరు మాట్లాడారు.. తెలుగు ఇండియన్ ఐడల్ కంటెసె ంట్స్ తమ గాత్రంతో యూవత్ తెలుగు ప్రేక్షకుల అభిమానాన్ని పొందటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆహా ఓటిటి ఈ షో ద్వారా ప్రతిభావంతులైన గాయకులను ప్రపంచానికి పరిచయంచేయటంలో విజయవంతమవుతుందన్నారు.



# సూపర్‌స్టార్ ఫ్యాన్స్‌కు తీపి కబురు

సూపర్‌స్టార్ మహేష్‌బాబు ప్రస్తుతం కెరీర్ పరంగా వరుసగా సూపర్ సక్సెస్‌లతో దూసుకుపోతున్నారు. వరుసగా భరత్ అనే నేను మహర్షి, సరిలేరు నీకెవ్వరు సినిమాలతో హ్యాట్రిక్ కొట్టిన మహేష్‌బాబు, ఆ తర్వాత వచ్చిన సర్కారువారి పాటతో కూడ సక్సెస్‌న సొంతం చేసుకుని



సెకండ్ హ్యాట్రిక్‌కి శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం త్రివిక్రమ్‌తో తన కెరీర్ 28వ సినిమా చేస్తున్నా రు.. సూపర్‌స్టార్ మహేష్‌బాబు, హారికా హాసిని క్రియేషన్స్ సంస్థపై ఎంతో భారీస్థాయిలో నిర్మితం అవుతున్న ఈ మూవీకి ధమన్ సంగీతం అందిస్తున్నారు.. పూజాహెగ్డే, శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటిం గ్ జరుపుకుంట్ను ఈ మూవీని వచ్చే ఏడాది జనవరి 13న విడుదల చేయనున్నట్టు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. అలాగే మే 31న సూపర్‌స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా తమ మూవీ నుంచి నెక్ట్స్ అప్‌డేట్ రానుందని అని కూడ మేకర్స్ తెలిపారు. కాగా మే 31న మూవీ నుంచి సూపర్ అప్‌డేట్ ఖాయం అంటూ తమన్ ట్వీట్టర్ అకౌంట్‌లో డ్రమ్ స ఎమోజీ పోస్ట్ చేవారు. దీంతో అదే రోజున టైటిల్‌తోపాటు ఫస్ట్ లుక్ టీజర్ కూడ వచ్చే అవకాశం ఉందని అంటున్నారు.. పూర్తివివరాలు తెలియాల్సి ఉంది.




# కుందనపు బొమ్మలా భలే ముద్దుగా...

సంస్కృతి సంప్రదాయాలను ప్రతిభింబించేలా పాటలను, సినిమాలను ప్రేక్షకులు ఎపుడూ గౌరవిస్తారు. ప్రాంతీయ సంస్కృతికి పెద్దపీటవేస్తూ రూపొందుతున్న చిత్రాలకు భారీ విజయాలు అందిస్తున్నారు. తెలుగు సినిమాల్లో తెలంగాణ పండుగ బతుకమ్మ నేపథ్యంలో పాటలు అప్పుడపుడూ వినబడుతున్నాయి.. ప్రేక్షకులను అలరిస్తున్నాయి.. అందులో కొత్తేమీ లేదు.. బాలీవుడ్ సినిమాలో బతుకమ్మ పాట వినబడితే. విశేషమే.. కదా.. బాలీవుడ్ బాయిజాన్ సల్మాన్‌ఖాన్ హీరోగా నటించిన బాలీవుడ్ సినిమా కిసీ కా బాయ్ కిసీ కీ జాన్ ఆయన సరసన బుట్టబొమ్మగా తెలుగు ప్రేక్షకుల హృదయాలు కొల్లగొట్టిన పాన్‌ఇండియాస్టార్ హీరోయిన్ పూజా హెగ్డే హీరోయిన్.. ఈసినిమాలో తెలంగాణ సంస్కృతిలో భాగమైన ఆడబిడ్డల మనసుకు దగ్గరైన బతుకమ్మ పండుగ నేపథ్యంలో పాటను రూపొందించారు. కిసీ కా బాయ్ కిసీకీ జాన్‌లో బతుకమ్మ పాటనునేడు విడుదల చేశారు.. అందులో భలేముద్దు ముద్దుగా పూజా హెగ్డే నృత్యం చేశారు. తెలంగాణ పల్లె సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపట్టేవిధంగా పాటను చిత్రీకరించారు. లంగా ఓణి వేసి , కొప్పులో మల్లెపూలు పెట్టి, మెడ నిడా నగలతో బతుకమ్మ పాటలో పూజా హెగ్డే తెలంగాణ పడుచులా పూజా నృత్యం చేస్తుంటే అలా అలా చూస్తూ ఉండిపోవాలనిపిస్తుంది.. ఫ్యామిలీ స్టార్ విక్టరీ వెంకటేష్, సల్మాన్‌ఖాన్ సాంప్రదాయ దుస్తుల్లో కన్పించటం ఈ పాట ప్రత్యేకత.

### వారితో ఈ పాటలో కన్పించటం ఆనందంగా చాలా ఆనందంగా ఉంది

బతుకమ్మ పాట గురించి బుట్ట బొమ్మ పూజాహెగ్డే మాట్లా డారు.. బతుకమ్మ పర్వదినం గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. భారతీయ సంస్కృతిలో పువ్వులను పూజించే గొప్ప పండుగ ఇది.. తెలంగాణ అమ్మాయిలు సంబరంగా చేసుకునే ఎంతో విశిష్టత ఉన్న బతుకమ్మ పండుగ పాటలో నేను కన్పించటం ఆనందంగా ఉంది.. సల్మాన్‌ఖాన్ గారు, వెంకటేష్‌గారు, భూమిక గారితోపాటలో సందడి చేయటం చాలా ఆనందాన్ని ఇచ్చింది.. తెలంగాణ బతుకమ్మ పండగకు మా టీం నుంచి భక్తితో సమర్పించిన కానుక ఇది.. కిసీ కాబాయ్ కిసీ కాజాన్ తెలుగు ప్రేక్షకులు అందిరికీ తప్పక నచ్చుతుందన్నారు.

# ఆగస్టు 16,1947

ప్రముఖ దర్శకుడు ఏఆర్ మురుగదాస్ సమర్పణలో గౌతమ్ కార్తీక్ హీరోగా, ఎస్ఎస్ ఫోన్‌కుమార్ దర్శకత్వంలో రూపొందిన పీరియాడికల్ మూవీ ఆగస్టు 16,1947. ఏఆర్ మురుగదాస్ ప్రొడక్షన్ బ్యానర్‌పై ఏఆర్ మురుగదాస్, ఓం ప్రకాష్ భట్, నర్సిరామ్ చౌదరి భారీ బడ్జెట్, అత్యున్నత నిర్మాణ విలువలతో నిర్మించిన ఈచిత్రానికి అదిత్య జోషి సహనిర్మాత.. ప్రుమఖ నిర్మాత ఎన్వీ ప్రసాద్ ఈ చిత్రాన్నితెలుగులో విడుదలచేస్తున్నారు.. ఏప్రిల్ 14న చిత్రం విడుదల కాబోతున్న నేపథ్యంలో యూనిట్ మీడియాతో మాట్లాడింది. మురుగదాస్ మాట్లాడుతూ, ఆగస్టు16,1947 కథ



చదువుతున్న పుడు చాలా అద్భుతంగాఅన్పించిందన్నారు. కథ చదివినపుడే ఈసినిమానునిర్మించాలని అనుకున్నానని అన్నారు. ఇది చాలా స్పెషల్ మూవీ అన్నారు.. ఆగస్టు 15 దేశచరి త్రలో చాలా ముఖ్యమైన రోజని, ఆగస్టు 14,15,16 ఈ మూడు రోజుల్లో ఓ మార్మూల పల్లెలో జరిగే కథ అన్నారు. చుట్టూ అడవి కొడ ఉన్న ఊరు అన్నారు. ఈచిత్రం అందరికీ నచ్చుతుందని అన్నారు.. ఈసినిమాను విడుదల చేస్తున్న మధు, ప్రసాద్ గార్లకు ధన్యవాదాలు అన్నారు. కార్యక్రమంలో గౌతమ్ కార్తీక్, దర్శకుడు ఫోన్‌కుమార్, మధు తదితరులుమాట్లాడారు.

# ఓటిటిలోకి వచ్చిన అమిగోస్




నందమూరి టాలెంటెడ్ హీరో నందమూరి కళ్యాణ్‌రామ్ హీరోగా ఆశికా రంగనాథ్ హీరోయిన్‌గా దర్శకుడు రాజేంద్రరెడ్డి తెరకెక్కించిన చిత్రం ఇంట్రెస్టింగ్ థ్రిల్లర్ అమిగోస్ తెలిసింది. ఈసినిమాను చూసినవారికి చాలా బాగా నచ్చింది.. ఇక ఈసినిమా ఓటిటి స్ట్రీమింగ్‌కు చాలా సమయం తీసుకుందని చెప్పాలి... ఈసినిమా స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటిటి సంస్థ నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకోగా, ఇందులో ఈచిత్రం శనివారం నుంచి అందుబాటులోకి వచ్చింది.. ఈ సాలిడ్ సినిమాకు జిబ్రాన్ సంగీతం అందించారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణం వహించారు.

# త్వరలో రాబోతున్న 'హలో మీరా'

ఒక సినిమా అంటే ఎన్నో రకాలు పాత్రలు, ఎన్నో విభిన్న క్యారెక్టర్లుంటాయి.అలా ఉంటేనే ఆసినిమాను ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారని, రెండుననర గంటలుఎంటర్‌టైన్ చేయొచ్చని అంతా అనుకుంటారు.. కానీ పరిమితిమైన పాత్రలతోనూ అద్భు తాలు చేయొచ్చని ఇది వరకు ఎన్నోసార్లు నిరూపిత మైంది.. అయితే ఇపుడు తెలుగు లో మరోప్రయత్నంగా గార్గేయి యల్లాప్రగడ ప్రధానపాత్రలో హలోమీరా అనే సినిమా రాబో తోంది.. ఒకే ఒకపాత్రో సినిమాను తెరకెక్కించటం సాహసమనే చెప్పాలి. ఆ సాహసాన్ని హలో మీరా అంటూ ముందుకు తీసుకొస్తున్నారు.. డైరెక్టర్ కాకర్ల శ్రీని వాసు, ప్రముఖ దర్శకుడు బాపుగారితో పలు సినిమాలకు సహదర్శకుడిగా పనిచేసిన అనుభవాన్ని రంగరించి ఈ హలోమీరా సినిమాతో ప్రేక్షకులకు పరిచయం కాబోతున్నారు.. కార్ల శ్రీనివాస్, లూమియర్ సినిమా బ్యానర్‌పై జీవన్ కాకర్ల సమర్పణలో డాక్టర్ లక్ష్మణరావు దిక్కల, వరప్రసాద రావు,దుంపల, పద్మ కాకర్ల నిర్మించారు..





న్యూఈవెంట్ పిక్: తాజాగా సిటీలో జరిగిన కార్యక్రమంలో యంగ్ హీరోయిన్ పూజిత పొన్నాడ

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## ఎంపిపి, జెడ్పీటీసీలను కలిసిన జోనల్ ఇన్‌చార్జ్‌లు

రణస్థలం, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)



నూతనంగా నియమితులైన శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు మూడు జిల్లాల వైసీపీ భ్యాటరీ, సేవాదళ్‌విభాగాల ఇన్‌చార్జ్‌లు వద్దాది పాణికుమార్, పిన్నింటి గౌరినాయుడు శనివారం రణస్థలం ఎంపిపి ప్రతినిధి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ టొంపల సీతారాములను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఎంపిపి, జెడ్పీటీసీలను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపిపి, జెడ్పీటీసీలు మాట్లాడుతూ పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ విజయానికి కృషి చేయాలని జోనల్ ఇన్‌చార్జ్‌లకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రాయపురెడ్డి భుజంగరావు (బుజ్జి) జెఇపీపురం సర్పంచ్ బవిరి రమణ, జెఇపీపురం, రావాడ ఎంపిటీసీ ప్రతినిధులు పచ్చిగుళ్ల సాయిరాం, కిల్లారి సూర్యనారాయణ, మండల జెసిఎస్ ఇంచార్జ్ చిల్ల వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు మహంతి పెద్ద రామునాయుడు, ఆదర్శ పాఠశాల చైర్మన్ లక్ష్మణరావు, వార్డు మెంబర్ ముద్దాడ రాజశేఖర్, నాయకులు మహంతి సత్యనారాయణ, బవిరి ప్రదీప్, పిట్ట రమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీకి ఓటమి భయం

రణస్థలం, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)



2024లో జరుగనున్న ఎన్నికల్లో ప్రధాని నరేంద్రమోదీకి ఓటమి భయమని అందుకే ఆయన కక్షపూరిత రాజకీయాలను చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఎచ్చెర్ల ఇన్‌చార్జ్ కొత్తకోట సింహాద్రినాయుడు విమర్శించారు. ఆయన శనివారం మండల కేంద్రంలో స్థానిక విలేకర్లసమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ జోడో యాత్రతో కాంగ్రెస్ పార్టీకీ, రాహుల్‌గాంధీకిప్రజాదరణ పెరగడంతో ఓర్వలేని మోదీ కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. సామాన్యులకు అందాల్సిన సంక్షేమఫలాలపై, మోదీ, అదానీల సంబంధాల అక్రమాలపైన రాహుల్‌గాంధీ ప్రశ్నిస్తుండడంతో మోదీ ఉద్దేశపూర్వకమైన కేసులబనాయించి పార్లమెంటులో అనర్హత వేటు వేయడం మోదీ ఓటమి భయానికి నిదర్శనమన్నారు. ఈ సమావేశంలో పీసీసీ డెలిగేట్స్ s లక్ష్మీ, నాయకులు కె జోగినాయుడు, వై సూర్యనారాయణ, ఎమ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు గౌరవాన్ని తెచ్చింది జగన్

గార, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)



రాష్ట్రంలో మహిళలకు గౌరవాన్ని తెచ్చింది ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని రాష్ట్ర మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శనివారం గార మండలం దీపావళి పంచాయతీ పరిధిలో సాంఘిక సంక్షేమ స్కూల్లో జరిగిన వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీలో పాల్గొన్నారు. తొలుత అంపోలులో మాజీ ఎం.ఎల్.సి గొండు నర్సింగరావు ద్వితీయ వర్థంతిలో పాల్గొన్నారు. ఆ తర్వాత నర్సింగరావు సేవలను కొనియాడారు. ఆసరా చెక్కుల పంపిణీలో ఆయన మాట్లాడుతూ మహిళలకు ఆర్థికాభివృద్ధి సాధించాలని అందుకే జగన్ ప్రతీ పథకం మహిళలకే అందించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి గొండు రఘురాం, గొండు కృష్ణమూర్తి, గొండు జయరాం, పీస శ్రీహరి, పీస గోపి, గోలివి వెంకటరమణ, అధికారులు పాల్గొన్నారు.

## కొత్తూరు రామాలయంలో లోతుగెడ్డ ఆధ్వర్యంలో సీతారామ కళ్యాణం

కొత్తూరు, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)



కొత్తూరు రామాలయం (మఠం)లో శ్రీసీతారామ కళ్యాణాన్ని లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ మేరకు శనివారం రామాలయంలో శాస్త్రోక్తంగా మంగళవాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా లోతుగెడ్డ జరిపించారు. కార్యక్రమంలో కొత్తూరు వైస్ ఎంపీపీ మరియు పాతపట్నం నియోజకవర్గానికి లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు శ్రీదేవి దంపతులు ఆలయ కమిటీ సభ్యులతో సహా గ్రామానికి చెందిన పలు కుటుంబాలు భక్తులు పెద్దఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు జరిపి తీర్థప్రసాదాలు స్వీకరించినట్లు ఆలయ కమిటీ సభ్యులు స్థానిక విలేకర్లకు తెలిపారు.

## 10 పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం!

పాతపట్నం, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)

ఏప్రిల్ 3 నుంచి 18 వరకు జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా బస్సులను నడుపుతున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి ఎ.విజయకుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల ఇంటి వద్ద నుంచి పరీక్ష కేంద్రం వరకున్న పల్లెవెలుగు బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతిస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు కేవలం హాల్ టికెట్‌ను చూపించి ఉచితంగా ప్రయాణం చేయవచ్చని ఆయన అన్నారు. విద్యార్థులుసకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకుని పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబర్చి ఉత్తీర్ణులు కావాలని ఆయన ఆకాంక్షించారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు జిల్లా ప్రజా రవాణా అధికారి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం 1, 2 డిపోల మేనేజర్లు మాధవ్, శర్మ పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)



మండలం చాకిపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నూతన భవనాన్ని ఎమ్మెల్యే రెడ్డి శాంతి ప్రారంభించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇక్కడ ఎంతో కాలంగా విద్యార్థులకు పాఠశాల సమస్య ఉండేదని ఈ భవనం ప్రారంభించిన తర్వాత విద్యార్థుల సమస్య తీరుతుందని అన్నారు. ప్రారంభించిన ఎమ్మెల్యేకు గ్రామస్థులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు ఎం.శ్యామ్‌సుందరరావు, ఎఎంసి చైర్మన్ కొండాల అర్జునరావు, ఎంపిపి దొర సావిత్రమ్మ, సీనియర్ నాయకులు సవ్వాన ఉమామహేశ్వరరావు, సర్పంచ్ రామ్ బుక్కరామ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధి ధ్యేయంగా జగనన్న పాలనకు హ్యాట్సాఫ్

మెళియాపుట్టి, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)



మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన సాగుతోందని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. శనివారం మెళియాపుట్టి మండల కేంద్రంలోని దుక్క రాజేందర్‌రెడ్డి కళాశాల ఆవరణలో వైఎస్సార్ ఆసరా సంబరాలు నిర్వహించారు. మూడో విడత వైఎస్సార్ ఆసరా కింద మండలంలోని సుమారు 143మంది మహిళా సంఘాలకు సుమారు పైబలం మహిళలకు ఐదు కోట్ల రూపాయల లబ్ధిని వారి యొక్క ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలియజేశారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందాలనే ఆశయంతో ప్రతి సంక్షేమ పథకాన్ని మహిళల పేరున సిఎం జగన్మోహన్‌రెడ్డి జమ చేస్తున్నారని అన్నారు. గతంలో మహిళా సంఘాలు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు మహిళలకు అన్యాయం చేశారని మాఫీ చేయకుండా మాయమాటలు చెప్పారని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు తెలుగుదేశం హయంలో అప్పుల్లో కూరుకుపోయారని ఈ విషయాన్ని జగన్మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్ర ద్వారా తెలుసుకుని మహిళలకు ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని నెరవేర్చుకుంటూ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆసరా ద్వారా వారి కలలను నెరవేర్చారని తెలిపారు. సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను తెలుగుదేశం పార్టీ సభ్యులు జీర్ణించుకోలేకపోవడంతో కోర్టులో కేసులు వేసి నిలిపివేస్తున్నారని అన్నారు. గ్రామాల్లో తెలుగుదేశం నేతలు ఇంటింటికి వచ్చి మాయమాటలు చెబితే మహిళలు నమ్మరాదని తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అన్ని సంక్షేమ పథకాలు మళ్లీ అమలు కావాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని ప్రతి మహిళా గెలిపించాలని తెలిపారు. మహిళలు ఎవరి మాట వినకుండా వైఎస్సార్ సీపీ పార్టీకి ఓట్లు వేసే దిశగా ముందడుగు వేయాలని జగన్మోహన్‌రెడ్డి అందించిన సహకారాన్ని మర్చిపోవద్దని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి ఈశ్వరమ్మ, జెడ్పీటీసీ ఎండయ్య, ఎంపిడిఓ చంద్రకుమారి, తహశీల్దార్ సరోజిని, ఎటిఎం లలిత, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## సంతబొమ్మాళి సొసైటీలో సర్వసభ్య సమావేశం

సంతబొమ్మాళి, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)



సంతబొమ్మాళిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు అధ్యక్షతన జరిగింది. 2022-23 ఆర్థిక సంవత్సరం జమ, ఖర్చు, రైతుల రుణాలు ఇతర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు మాట్లాడుతూ చిన్న సన్నకారు రైతులకు సహకార సంఘాలతో ఎంతో మేలు జరుగుతుందని వాటి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలతో కృషి చేస్తుందని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు ఉత్తమ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం నుంచి బంగారు ఆభరణాలపై తక్కువ వడ్డీకి వ్యవసాయ రుణాలు అందిస్తామన్నారు. రాబోన్న ఖరీఫ్‌లో రైతులకు కావల్సిన ఎరువులను సకాలంలో అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ కమిటీ సభ్యులు పిలక రవికుమార్‌రెడ్డి, మర్రు నాగభూషణరావు, సంఘం సీఈఓ మాధురి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రుంకు గ్రామం కుర్రోడుకి బ్యాంక్‌లో కొలువు

సంతబొమ్మాళి, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)



మండలంలోని అరిపెంటపురం పంచాయతీ రుంకు గ్రామానికి చెందిన టంకాల మధు బ్యాంక్ పిఒ (ప్రొబెషనరీ ఆఫీసర్) ఉద్యోగానికి ఎంపికయ్యారు. టంకాల నాగభూషణరావు కుమారుడైన మధు కాంపిటీషన్ పరీక్షలకు పోటీ పడి పదవగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో పిఒకు ఎంపికయ్యారు. ఈ మేరకు ఆ పంచాయతీ సర్పంచ్ ఎన్ని మన్మధరావుతోపాటు గ్రామస్తులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

## వైఎస్సార్ ఆసరా మూడో విడత సాయం రూ.11.41 కోట్లు

నరసన్నపేట, ఏప్రిల్ 1



నరసన్నపేట మండలం ఉర్లాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వైఎస్సార్ ఆసరా మూడోవిడత కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ డిప్యూటీ సిఎం, సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ పాల్గొని నరసన్నపేట మండలంలోని 34 పంచాయతీల పరిధిలో 47 గ్రామ సంఘాల ద్వారా మొత్తం 1572 సంఘాలలోని 22696 మంది సభ్యులకు ప్రభుత్వం విడుదల చేసిన ఆసరా మొత్తం 11.41 కోట్లు చెక్కును అందజేశారు. ఇప్పటి వరకు మూడు విడతల్లో కలిపి ఒక్క నరసన్నపేట మండలానికి రూ.45.66 కోట్లు లబ్ధి. అనంతరం నరసన్నపేట మండలం ఉర్లాం గ్రామంలో రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి, డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపిపి ఆరంగి మురళి, జెడ్పీటీసీ చింతు అన్నపూర్ణ రామారావు, పొందర కార్పొరేషన్ చైర్మన్ రాజాపు అప్పన్న, హైమావతి, స్థానిక సర్పంచ్ పోలాకి నరసింహమూర్తి, బార్ల వేణు, పిఎసిఎస్ చైర్మన్ సాగోటి ప్రభాకర్, టెక్కలి మాజీ ఎంపిపి సత్తారు ఉమ, సురంగి నరసింగరావు, బొబ్బాది ఈశ్వరరావు, గంప బావాజీనాయుడు, పుట్ట ఆదిలక్ష్మి, పతివాడ రామనాయుడు, లుకలాపు రవి, కనపల శేఖరరావు, తదితరులు పాల్గొన్నారు.

## నైతికవిలువలు మరియు పర్యావరణ కాలుష్యంపై అవగాహన

ఆమదాలవలస, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)



చిట్టివలస గ్రామంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక సేవాశిబిరం 5వ రోజు కార్యక్రమంలో భాగంగా జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ జలుమూరు బాబు ఆధ్వర్యంలో నైతిక విలువలు మరియు పర్యావరణ కాలుష్యం అనే అంశంపై డాక్టర్, సంఘసంస్కర్త, రోటేరియన్, మంత్రి వెంకటస్వామి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి విజయవంతమైన వ్యక్తిగా కాకుండా విలువలైన వ్యక్తిగా మారడానికి ప్రయత్నించాలని, అంతే గాకుండా వ్యక్తి యొక్క ప్రవర్తన, విశ్వాసం, నమ్మకం, సమాజం గుర్తించదని, సమాజంపై గౌరవం కలిగి నడుచుకోవాలని సూచించారు. పర్యావరణ కాలుష్యంపై ఆయన స్పందిస్తూ పర్యావరణం మన ఉమ్మడి ఆస్తి దాని పరిరక్షణకు మనందరం తోడ్పడాలని ప్రకృతి వనరులైన నీరు, విద్యుత్, ఇంధనం, భూములు, చెట్లను కాపాడుకోవాలని తద్వారా కాలుష్యం నియంత్రించవచ్చని తెలిపారు. అనంతరం వాలంటీర్లతో కలిసి పర్యావరణాన్ని కాపాడుకోవాలని పలు నినాదాలు చేస్తూ ప్రకృతి వనరులను కాపాడుకుంటామని భావి భారతదేశానికి ప్రతినిధులుగా నిలుస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మత్స్యకారులు ఐక్యతతో ఉండాలి

మందస, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)



మత్స్యకారులు ఐక్యతతో ఉండి ఎస్టీ సాధనకై కృషి చేయాలని మత్స్యకార మేధావి కూటమి అధ్యక్షుడు బట్టి రాజు ఆంధ్రప్రదేశ్ మత్స్యకార సంఘం సమావేశంలో మత్స్యకారులకు పిలుపునిచ్చారు. వెనుకబడిన శ్రీకాకుళం జిల్లాలో జెట్టీలు నిర్మించడానికి రాజకీయాలకు అతీతంగా మనమంతా కృషి చేయాలని తెలిపారు. మత్స్యకార విద్యార్థులకు రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని రాజు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకార సంఘం అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది చింతపల్లి సూర్యనారాయణతో పాటు మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.

## వీరగున్నమ్మ 83వ వర్ధంతి

మందస, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)



మండల కేంద్రంలో బస్టాప్ వద్ద విప్లవ సేనాని వీరనారి వీరగున్నమ్మ 83వ వర్ధంతి బహిరంగ సభ విజయవంతంగా జరిగింది. మందస జమీందారీ వ్యతిరేక పోరాట స్ఫూర్తితో మరోపోరాటానికి సిద్ధం కండి అని రైతు కూలీ సంఘం అధ్యక్షులు సంగారు లక్ష్మీనారాయణ తెలిపారు. ఈబహిరంగ సభలో గిరిజన సంఘాలు, సిఐటియు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు మందస మండలం కమిటీలు పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాలని పలువురు వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, జగేశ్వరరావు, ధర్మారావు, బాలమ్మ, వివిధ సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇళ్లు నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయండి : ఎంపీడీఓ

సంతబొమ్మాళి, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)



జగనన్న కాలనీ ఇల్లు నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని లబ్ధిదారులకు ఎంపీడీఓ ఉమాసుందరి సూచించారు. మండల కే ఆర్ల సంతబొమ్మాళి పంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం కొండ వద్ద జగనన్న లేఅవుట్ ఇల్లు నిర్మాణాలను ఎంపిడిఓ శనివారం పరిశీలించారు. ముందుగా లబ్ధిదారులతో నిర్మాణాలలో ఎందుకు జాప్యం జరుగుతుందని అడిగి తెలుసుకున్నారు. అలాగే లేఅవుట్‌లో సౌకర్యాలు ఎలా ఉన్నాయని లబ్ధిదారులను అడిగారు. కరెంట్ లేదని దీనితో చాలా ఇబ్బంది పడుతున్నామని లబ్ధిదారులు ఎంపిడిఓకు తెలిపారు. లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎంపిడిఓ సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ జెఇ విష్ణుప్రియ, వెలుగు ఎపిఎం సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరరావు, ఈసీ మునీంద్ర, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ వాసు, విద్యుత్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## టీకాలు సకాలంలో వేయించాలి

జలుమూరు, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)



మండలంలోని తమ్మయ్యపేట, తాళ్లవలస అంగన్వాడీ సెంటర్ నంద మొదటి బుధవారం, మొదటి, రెండవ శనివారంలో గర్భిణీ స్త్రీలకు టిడి ఒకటి రెండు ఇంజక్షన్లు వేయబడును. మరల అవ్వడే పుట్టిన శిశువు, సంవత్సరంన్నర వయస్సు వరకు వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో వేయించుకోవలెనని వైద్యాధికారి తాడేల శ్రీకాంత్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ టీకా వలన వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. క్షయ, పోలియో, కంఠసర్పి, కోరింతదగ్గు, ధనుర్వాతము, పచ్చకామెర్లు, మెదడువాపు వ్యాధులను నివారించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎస్ చిన్నారావు, లక్ష్మిబాయి, స్వప్న, ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమానికే అధిక ప్రాధాన్యత

కోటబొమ్మాళి, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో పేద ప్రజల సంక్షేమానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని కొత్తపేట సచివాలయం పరిధి అక్కయ్యవలస గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో ప్రతి గృహానికి వెళ్లి అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వపరంగా ఎంత లబ్ధి చేకూరింది అన్న విషయాన్ని ఆయన తెలియజేశారు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమాలు అందిస్తున్న ప్రభుత్వం ఒక జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వమేనన్నారు. సమస్యలు తెలుసుకోవడానికే మీ గ్రామానికి వచ్చానని సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని అక్కడి ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతో వెంట టెక్కలి జెడ్పీటీసీ సభ్యురాలు దువ్వాడ వాణి, మండల ఉపాధ్యక్షులు దుక్క రోజా రామకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ సూర సత్తారావు, కోఆప్షన్ సభ్యులు ఎస్.కె.రంజాన్ రాజుబాబు, జెసిఎస్ కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, సర్పంచ్ సుంకరి సుశన్న, జనార్ధనరావు, అక్కురాడ సురేష్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన సర్పంచ్‌లు, ఎంపిటిసీలు, సీనియర్ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహసారధులు, అభిమానులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## బ్యాంకు కొలువుల్లో ప్రకాష్

సోంపేట, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)



మండలంలోని సిరిమామిడి పంచాయతీ పరిధిలో గల ఎర్రముక్కాం గ్రామానికి చెందిన దొంక ప్రకాష్ ఐబీపీఎస్ ద్వారా యూనియన్ బ్యాంక్ క్లర్క్‌గా ఉద్యోగం సాధించారు. సుమారు రెండు నెలల క్రితం రూరల్ బ్యాంక్ ద్వారా గ్రామీణ వికాస్ బ్యాంకులో క్లర్క్‌గా ఉద్యోగం సాధించిన ప్రకాష్ ప్రస్తుతం నరసన్నపేట సర్కిల్‌లో పని చేస్తున్నారు. వరుస బ్యాంకు కొలువుల్లో విజయాలుసాధించిన ప్రకాష్‌కి నేతాజీ యువజన సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ప్రకాష్ మాట్లాడుతూ కష్టపడి, ఇష్టపడి చదివితే ఎవరైనా విజయం సాధిస్తారని ప్రకాష్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న యువకులు బ్యాంకు ఉద్యోగాలు పట్ల అవగాహన కల్పిస్తానని తెలిపారు. గ్రామీణ కుటుంబ నేపథ్యంలో సీట్లు పొందడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ప్రకాష్ తమ్ముడు షణ్ముఖరావు కూడా గ్రామీణ ప్రగతి బ్యాంకులో ఉద్యోగం చేస్తున్నారు. గ్రామస్తులు మరియు మిత్రులు ప్రకాష్‌కి అభినందనలు తెలిపారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం

కోటబొమ్మాళి, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)



మండలం గంగారం గ్రామంలోని శ్రీఆంజనేయ సహిత సీతారామాలయంలో శనివారం ఆలయ ధర్మకర్త మరియు ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా సీతారాముల కళ్యాణం నిర్వహించారు. మార్చి నెల 30న ప్రారంభమైన ఈ కార్యక్రమంలో అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మూడు రోజుల పాటు గ్రామస్తులతో పాటు పరిసర ప్రాంత ప్రజలు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. శనివారం రాత్రి 7 గంటల నుంచి కళ్యాణోత్సవ విందు భక్తులకు అందజేశారు. వందలాది మంది భక్తులు ఈ విందులో పాల్గొన్నారు.

## శంకరరావుకు అండగా మాతృమూర్తియువజన సంఘం

కవిటి, ఏప్రిల్1(ప్రభాతవార్త):



కవిటిమండలకేంద్రంలో గౌంతుక్యాన్సర్‌తో బాధపడుతున్న మూలి శంకరరావుకు అండగా కుసుంపురం గ్రామానికి చెందిన మాతృమూర్తి యువజనసేవా సంఘం అండగా నిలిచిన సంఘటన శనివారంనాడు చోటుచేసుకుంది. కవిటిమండలం కుసుంపురం గ్రామానికి చెందిన మాతృమూర్తియువజన సేవాసంఘం ముఖ్యప్రత్యేక గ్రామాల్లో గత పదేళ్లుగా వివిధ సేవాకార్యక్రమాలు చేపడుతుంది. అందులో భాగంగా జడేవల కవిటి గ్రామానికి చెందిన మూలి శంకరరావు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతు ఆర్థిక లేమితో ఇబ్బందుతున్న విషయం వెలుగులోకి వచ్చింది. సమాచారం తెలుసుకున్న మాతృమూర్తి యువజనసేవాసంఘం శనివారంనాడు శంకరరావు కుటుంబాన్ని పరామర్శించి ఆదుకుంటామని 5వేల రూపాయల ఆర్థిక సహకారం అందించారు. ఈ కార్యక్రమములో అధ్యక్షుడు నాగు, కార్యదర్శి సురేష్, సభ్యులు రామకృష్ణ, చలపతి, శేఖర, రమేష్, సోమేష్, కూర్మారావు, గ్రామస్తుల నెయ్యిల క్రిష్టారావుతోపాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## జనసేన నేత లోళ్ళ రాజేష్

కవిటి, ఏప్రిల్1(ప్రభాతవార్త):



కవిటిమండలంలో నాటు సారా ఏరులై పారుతుందని ఇద్దాపురం జనసేన నేత లోళ్ళ రాజేష్ అన్నారు. ఈమేరకు శనివారంనాడు కవిటిమండలకేంద్రంలోగల కవిటి పోలీస్‌స్టేషన్‌లో జనసేన నేత లోళ్ళ రాజేష్ హెడ్‌కానిస్టేబుల్ రూప్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. కవిటిమండలంలో నాటుసారా ఏరులై పారుతుందని తక్షణమే దీనిని అరికట్టాలంటూ కోరారు. ఈ కార్యక్రమములో జనసేన సైనికులు పొల్లాయి ఉమాపతి, పలువురు జనసైనికులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్ణభారతి ఫేర్‌వెల్‌డే వేడుకలు

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)





స్థానిక స్వర్ణభారతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థుల ఫేర్‌వెల్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. గత ఏడాది 578 మార్కులు అత్యధికం కాగా ఈ ఏడాది అంతకుమించిన మార్కులతో మండలంలో మొదటి స్థానంలో నిలవాలని విద్యార్థులను కోరారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ సుజాతారెడ్డి, నవీన, భవానీ, లీలా, జ్యోతి, విజయలక్ష్మి, జగదీష్, రమేష్, సందీప్, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల కోసం నిధులు మంజూరు చేయండి

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)



భవన నిర్మాణ కార్మికుల కోసం నూతన సంఘ భవనం నిర్మాణం నిమిత్తం నిధులు మంజూరు చేయాలని భవన నిర్మాణకార్మికులు కోరారు. ఈ మేరకు ఎంపి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే బెందాళం అశోక్‌లకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ ఆశి లీలారాణి, అధ్యక్షులు జగన్నాధ్ బిసాయి, ఈశ్వరరావు, పూర్ణచంద్రపాడి, భోగేశ్వరరావు, దుక్క రామారావు, జగన్నాథ బిసాయి, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మానతో ఆదిరెడ్డి మర్యాదపూర్వక భేటీ

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)



జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాసును ఆ పార్టీ జిల్లా పబ్లిసిటీ సెల్ అధ్యక్షులు, 20వ వార్డు కౌన్సిలర్ తాడి ఆదిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా వెళ్లి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పార్టీ తనకు కేటాయించిన బాధ్యతలను బాధ్యతతో నిర్వహించి పార్టీని బలోపేతం చేస్తామని చెప్పారు. తనకు పదవి ఇప్పించేందుకు కృషి చేసిన ఇతర పార్టీ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న స్పీకర్ తమ్మినేని

ఆమదాలవలస, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)



గుంటూరు జిల్లా మంగళగిరిలో వెలసియున్న శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని మరియు పానకాల నరసింహస్వామి వారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ సభాపతి తమ్మినేని సీతారాం దంపతులు. ముందుగా ఆలయ ఈఓ, స్పీకర్ తమ్మినేని దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనాలు అందజేశారు.

## మహిళల ఆర్థిక ప్రగతికి నాంది ఆసరా

ఆమదాలవలస, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)



మహిళల ఆర్థిక ప్రగతికి నాంది ఆసరా పథకమని, ఇందులో భాగంగా ఆ రోజు బ్యాంకులకు ద్వాక్రా సంఘాలు బకాయి పడ్డ రుణాలను నాలుగు విడతలుగా తీర్చేందుకు సిఎం నిర్ణయించారని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన వైఎస్సార్ ఆసరా పథకం మూడో విడత కార్యక్రమం సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే మూడు విడతల్లో చెల్లింపులు పూర్తయ్యాయని చెప్పారు. మహిళల ఆర్థిక అభివృద్ధి, వారి సంక్షేమానికి నిరంతరం పాటు పడుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కోరారు. బాధ్యత గల అక్కలకి అన్నగా అక్కాచెల్లెమ్మలకు మేనమామగా జగన్మోహన్‌రెడ్డి అన్ని పథకాలను వారికే వర్తింపజేస్తున్నారన్నారు. ఇప్పటికే మూడు విడతల్లో బకాయిల చెల్లింపు కూడా పూర్తయిన సంగతి మీ అందరికీ తెల్సిందేనని, ఒక వేళ ఈ అధికారం లేకపోతే ఇన్ని పథకాలు చేయగలరా అని ప్రశ్నించారు. ఏదైనా ఇప్పుడు చెప్పినవే అధికారంలోకి వస్తే ఇస్తారని నమ్మొద్దన్నారు. అలానే విద్య, వైద్యం విషయమై తమ మాతృమూర్తుల కలల విషయమై ఆ రోజు నుంచి ఈ రోజు వరకు కృషి చేస్తూ ఉన్నామని అన్నారు. ఇకపై ఆలోచించి వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ, ఎంపిపి కె.వి.జి.సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు బెవర మల్లేశ్వరరావు, వైస్ ఎంపీపీ లావేటి అనిల్‌కుమార్, మార్కెట్ కమిటీ అధ్యక్షులు బెవర కృష్ణవేణి, పిఎసిఎస్ అధ్యక్షులు కొవిలాపు వంద్రశేఖర్, మండల మహిళా అధ్యక్షురాలు బొడ్డేపల్లి దామయమ్మ, స్థానిక వైఎస్సార్ సీపీ ముఖ్యనేతలు, సంబంధిత అధికారులు, ద్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం తినడం ద్వారానేమంచి ఆరోగ్యం

హిరమండలం, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)



ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా మంచి ఆరోగ్యం పంతులుగా జీవించగలుగుతారని హిరమండలం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సిహెచ్.సాయిగీత అన్నారు. శనివారం హిరమండలం 2 సచివాలయం పరిధిలోని చిన్న కొరాడ పాఠశాలలో 104 మొబైల్ వ్యాన్ ద్వారా ఫ్యామిలీ ఫిజీషియన్ నిర్వహించి 76 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి నెలకు సరిపడా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయిగీత మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని వ్యక్తిగత పరిశుభ్రత పాటించి రోగాలకు దూరంగా ఉండాలని కోరారు. బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని, టీనేజ్ గర్భాలు అధిక రక్తపోటు, రక్తహీనత వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి నెలా గర్భిణీ స్త్రీలు పరీక్షలు చేయించుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రతి నెలకు సరిపడా మందులను ఇవ్వడంతోపాటు బిపి, మధుమేహం, రక్తహీనత పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎఎన్ఎం రాధాబాయి, ఆశా కార్యకర్తలు బూర కృష్ణవేణి, కె.పద్మావతి, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వాణిజ్యం

## మలేసియా ట్రేడింగ్‌లోనూ భారత్ రూపాయి!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:** అంతర్జాతీయ వాణిజ్యంలో దేశీయ కరెన్సీ రూపాయికి ఆదరణ పెరుగుతోంది. భారత్‌తో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రూపాయల్లో చేయడానికి చాలా దేశాలు ఆసక్తి కనబరుస్తున్నాయి. ఇప్పటికే రష్యా మారిషస్, శ్రీలంకలతో ఎగుమతి-దిగుమతి లావాదేవీలు రూపాయల్లో చేస్తుండగా, తాజాగా ఈ జాబితాలో మలేసియా కూడా చేరింది. ఇక భారత్, మలేసియా మధ్య ట్రేడ్ సెటిల్‌మెంట్‌లు ఇతర కరెన్సీలతో పాటు రూపాయాల్లోనూ జరుగుతాయని కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేసింది. అంతర్జాతీయ చెల్లింపులను రూపాయల్లో చేసేందుకు వీలుగా గతేడాది జులైలో ఆర్‌బిఐ అనుమతులిచ్చింది. అందుకు అనుగుణంగా ఇప్పుడు మలేసియాతో వాణిజ్యం ప్రస్తుతమున్న కరెన్సీలతో పాటు రూపాయల్లోనూ జరగనుంది. ఇందుకోసం కౌలాలంపూర్‌లోని ఇండియా ఇంటర్నేషనల్ బ్యాంకు ఆఫ్ మలేసియా, భారత్‌లోని యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాతో కలిసి ప్రత్యేక రూపీ వోస్ట్రో ఖాతాలను అందుబాటులోకి తెచ్చింది అని విదేశాంగ శాఖ వెల్లడించింది. దీంతో ఇరు దేశాల మధ్య ఇకపై ఎగుమతులు, దిగుమతుల ఇన్‌వాయిసింగ్, చెల్లింపులు, సెటిల్‌మెంట్ మన రూపాయాల్లోనూ జరగనున్నాయి. దేశీయ కరెన్సీలో క్రాస్-బోర్డర్ వాణిజ్య లావాదేవీలకు సంబంధించిన సవివర మార్గదర్శకాలను ఆర్‌బిఐ గతేడాది జులైలో జారీచేసిన విషయం విదితమే. రూపాయల్లో వాణిజ్య లావాదేవీల సెటిల్‌మెంట్ కోసం, భాగస్వామి వాణిజ్య దేశానికి చెందిన బ్యాంకుల్లో రూపీ వోస్ట్రో ఖాతాలతో ప్రత్యేక వ్యవస్థను తీసుకొస్తారు. దేశీయ దిగుమతిదార్లు ఈ వ్యవస్థ ద్వారా చేసుకునే దిగుమతుల కోసం, వోస్ట్రో ఖాతాలకు రూపాయల్లో చెల్లింపు చేస్తారు. ఎగుమతిదార్లు విదేశాలకు ఎగుమతి చేసిన వస్తువులు, సేవలకు కూడా ఈ వ్యవస్థలో వోస్ట్రో ఖాతాల నుంచి రూపాయల్లోనే నిధులు అందుకుంటారు.



## ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకులో వాట్సాప్ సేవలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:** ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు వాట్సాప్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు ప్రైవేట్ టెలికం దిగ్గజం ఎయిర్‌టెల్‌తో కలిసి బ్యాంకింగ్ సేవలను ప్రారంభించింది. ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు వినియోగదారులు స్మార్ట్‌ఫోన్‌లో వాట్సాప్ బ్యాంకింగ్ సేవలు పొందవచ్చు. పలు బ్యాంకు సర్వీసులతో పాటు ఇంటి వద్ద సేవల కోసం వినతి, సమీపంలోని పోస్ట్ ఆఫీస్ శాఖ ఎక్కడ ఉంది వంటివి వాట్సాప్ ద్వారా ఖాతాదారులు తెలుసుకోవచ్చని సంబంధిత అధికారులు తెలిపారు. భారత్‌లో డిజిటల్, ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్‌ను ప్రోత్సహించడానికి భారతీ ఎయిర్‌టెల్‌తో భాగస్వామ్యం కావడానికి సంతోషిస్తున్నామని ఇండియాపోస్ట్ పేమెంట్స్ బ్యాంకు (ఐపిపిబి) సిజిఎం అండ్ సిఎస్ఎంఒ, గురుశరణ్ రాయ్ బన్సాల్ చెప్పారు. డిజిటల్ ఇండియా మిషన్‌లో భాగస్వామిగా దేశంలోని గ్రామీణ ప్రాంతాలకు బ్యాంకింగ్ సేవలను అందించడానికి ఐపిపిబి చాలా కాలంగా అవిశ్రాంతంగా కృషి చేస్తోందన్నారు. సాంతికతతో నడిచే ఆర్థిక రంగంలో అపారమైన అవకాశం ఉందని ఎయిర్ టెల్ ఐక్యూ బిజినెస్ హెడ్ అభిషేక్ బిస్వాల్ అన్నారు. దేశంలోని మారుమూల ప్రాంతాలకు అత్యుత్తమ ఆర్థిక ఉత్పత్తులను తీసుకెళ్తామని చెప్పారు. ఎయిర్‌టెల్ ఐక్యూ ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు కస్టమర్లు బలమైన, సులభమైన, సురక్షిత క్లౌడ్ కమ్యూనికేషన్ అందిస్తుందని చెప్పారు. ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకునకు 4.51 లక్షల పైచిలుకు కస్టమర్లు ఉన్నారు. లైఫ్ ఇంటెరాక్టివ్ కస్టమర్ సపోర్ట్‌ఏజెంట్‌ను కూడా వాట్సాప్‌లో పరిచయం చేయనున్నారు.




## మైక్రోసాఫ్ట్ ఉద్యోగులకు మరోసారి ఉద్వాసన

**వాషింగ్టన్, ఏప్రిల్ 1:** టెక్ కంపెనీల తొలగింపులు కొనసాగుతున్నాయి. ఆర్థిక సంక్షోభం కారణంగా చాలా ఐటి కంపెనీలు తమ ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఎక్కువగా మైక్రోసాఫ్ట్ తన ఉద్యోగులను తొలగించింది. మైక్రోసాఫ్ట్ బెల్లేవ్, రెడ్‌మండ్‌లో 559 మంది ఉద్యోగులను తొలగించింది. దీనితో పాటు మైక్రోసాఫ్ట్ సీటెల్‌ప్రాంతంలో కంపెనీ నుంచి మొత్తం 2,743 ఉద్యోగులను తొలగించింది. ఈ యేడాది ప్రారంభంలో దిగ్గజ ఐటి కంపెనీలు చేసిన అతిపెద్ద ప్రకటనఇదే. ఇదిగతంలో తన కంపెనీలలో 10వేల మందిని పావు వంతు కంటే ఎక్కువ మందిని తొలగించింది. వాషింగ్టన్‌లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్ సెక్యూరిటీలో తాజా తొలగింపులు అధికారికంగా ప్రకటించబడ్డాయి. మైక్రోసాఫ్ట్ సెక్యూరిటీఆపరేషన్స్ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని ఈ ఉద్యోగాల కోత విధించినట్లు ఒక నివేదిక నివేదించింది. ఫిబ్రవరిలో మైక్రోసాఫ్ట్ తన మొదటిరౌండ్ ఉద్యోగులనుతొలగించింది. ఇందులో రెడ్‌మండ్, బెల్లేవ్, ఇస్సాక్వాలో 617 మంది ఉద్యోగులను తొలగించినట్లు నివేదించింది. 2021లో మైక్రోసాఫ్ట్‌లో చేరిన అమెజాన్ వెబ్ సర్వీసెస్ మాజీ ఎగ్జిక్యూటివ్ చార్లీ బెల్ ఆధ్వర్యంలో వందలాది మంది ఉద్యోగులను తొలగించినట్లు తెలిపింది.

## రూ.5.86 లక్షల కోట్లు ఇన్వెస్టర్ల సంపద ఆవిరి!

**ముంబై, ఏప్రిల్ 1:** అధిక ద్రవ్యోల్బణం, భౌగోళిక రాజకీయ సమస్యలు, అధిక వడ్డీ రేట్ల వంటి ప్రతికూల పరిస్థితుల మధ్య 2022-23 ఆర్థిక సంవత్సరంలో స్టాక్‌మార్కెట్ల ఇన్వెస్టర్లు రూ.5.86 లక్షల కోట్లను కోల్పోయారు. మార్చి 31తో ముగిసిన 2022-23 ఆర్థిక సంవత్సరంలో పెట్టుబడదారులు అనేక సవాళ్లను ఎదుర్కొన్నారు. ముఖ్యంగా అధిక ద్రవ్యోల్బణం, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, అధిక వడ్డీరేట్లు, విదేశీ నిధులు వెనక్కి వెళ్లిపోవడం, ఇటీవల ప్రపంచ బ్యాంకింగ్ రంగం సంక్షోభం వంటి అంశాలు ఎక్కువ ఒత్తిడి కలిగించాయి. దాంతో గత ఆర్థిక సంవత్సరంలో బిఎస్ఇ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువ రూ.5.86 లక్షల కోట్లు తగ్గి రూ.258 లక్షల కోట్లకు పడిపోయింది. ద్రవ్యోల్బణం వల్ల ప్రపంచవ్యాప్తంగా అనేక సెంట్రల్ బ్యాంకులు కీలక రేట్లను పెంచాయి. దాంతో పాటు మాంద్యం, ప్రపంచ బ్యాంకింగ్ వ్యవస్థలో నెలకొన్న సమస్యలపై ఆందోళనతో మార్కెట్లను బలహీనపరిచాయని ట్రేడింగ్ వ్యవస్థాపకుడు పార్థ్‌న్యాతి అన్నారు. 2022-23లో బిఎస్ఇ సెన్సెక్స్ అంతకుముందు ఆర్థిక సంవత్సరం నుంచి 423.01 పాయింట్లు లేదా 0.72శాతం పెరిగింది. ముఖ్యంగా మార్చి 31తో ముగిసిన చివరి రోజు సెన్సెక్స్ 1,031,43 పాయింట్లు పెరగడం విశేషం. గతేడాది డిసెంబరు 14 ఇన్వెస్టర్ల సంపదగా భావించే బిఎస్ఇ మార్కెట్ విలువ రికార్డుస్థాయిలో రూ.291.25 లక్షల కోట్లను చేరింది. అలాగే 2022 జూన్ 17న సెన్సెక్స్ యేడాది కనిష్టం 50,921.22ని నమోదు చేసింది. అదేవిధంగా 2022 డిసెంబరు 1న ఆల్‌టైమ్ గరిష్టం 63,583.07కి చేరింది. రూ.15.77 లక్షల కోట్లతో రిలయన్స్ దేశంలోనే అత్యంత విలువైన సంస్థగా ఉంది. తర్వాత టిసిఎస్ రూ.11.73 లక్షల కోట్లు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు రూ.8.98లక్షలకోట్లు, ఐసిఐసిఐబ్యాంకు 5.62 లక్షల కోట్లు, హిందుస్థాన్ యూనిలీవర్ రూ.6.01 లక్షల కోట్లతో మొదటి ఐదు స్థానాల్లో ఉన్నాయి.



## విదేశీ ఇన్వెస్టర్లలో బేరిష్ ధోరణులు




**ముంబై, ఏప్రిల్ 1:** విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్లు భారత మార్కెట్ల పట్ల తీవ్ర బేరిష్ ధోరణిని ప్రదర్శిస్తున్నారు. దీనికి నిదర్శనంగా గత ఐదేళ్లలో ఎన్నడూ లేనంత నికర షార్ట్ పొజిషన్లను వారు కొనసాగిస్తున్నారు. యుఎస్ ఫెడ్ అదే పనిగా వడ్డీరేట్లు పెంచుతూ వెళుతుండడం, దీంతో అమెరికాలో బాండ్ ఈల్డ్స్ ఆకర్షణీయంగా మారడం, పెరిగిపోతున్న ద్రవ్యోల్బణం, తాజాగా తోడైన అమెరికా బ్యాంకింగ్ సంక్షోభం, ఇవన్నీ కలిసి ప్రతికూల ధోరణిని బలోపేతం చేస్తున్నాయి. ఈ పరిణామాల ఫలితంగా విదేశీ ఇన్వెస్టర్లు కొన్ని నెలలుగా భారత మార్కెట్లపై ప్రతికూల వైఖరితోనే కొనసాగుతున్నారు. భారత ఈక్విటీ మార్కెట్లలో అమ్మకాలు సాగిస్తూనే ఉన్నారు. అదే సమయంలో మన దేశీయ మ్యూచువల్ ఫండ్స్ సంస్థలు, బీమా సంస్థలు, ఇతర ఇనిస్టిట్యూషన్స్, హెచ్ఎన్ఐలు కొనుగోళ్లు చేస్తుండడం మార్కెట్లు భారీగా పడిపోకుండా ఆదుకుంటోంది. నిఫ్టీ ఇండెక్స్ ఫ్యూచర్లలో ఎఫ్‌పిఐల ఓపెన్ షార్ట్ కాంట్రాక్టులు 2,16,000కు పెరిగాయి. కానీ గత ఐదేళ్లలో సగటున ఈ షార్ట్ కాంట్రాక్టులు లక్షగానే ఉండేవి. దాంతో పోలిస్తే రెట్టింపైనట్లు తెలుస్తోంది. గత ఐదేళ్లలో నెట్‌షార్ట్ పొజిషన్లు 2,00,000 కాంట్రాక్టులను దాటిపోయింది. కేవలం 6శాతం ట్రేడింగ్ రోజుల్లోనే నమోదైంది. నికర షార్ట్ పొజిషన్లు పెరగడం అనేది సమీప కాలానికి మార్కెట్ల పట్ల ఎఫ్‌పిఐలు బేరిష్ వైఖరితో ఉన్నారని తెలియచేస్తోందని, ఇక్కడి నుంచి మార్కెట్లు పడిపోతాయనే అంచనాతో ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు. ఇండెక్స్ ఫ్యూచర్, ఆప్షన్లలో షార్ట్ చేసి, పడిపోయిన తర్వాత కొనుగోలు చేయడం వల్ల లాభాలు సమకూరతాయి.

## స్మాల్ సేవింగ్స్‌పై వడ్డీరేట్ల పెంపు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:** కేంద్ర ప్రభుత్వం ప్రజలకు కొత్త 2023-24 ఆర్థిక సంవత్సరంలో గుడ్‌న్యూస్ అందించింది. చిన్న మొత్తాల పొదుపు పథకాలపై వడ్డీరేట్లను 70 బేసిస్ పాయింట్లు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ పెంపు 2023, ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో వర్తిస్తుంది. ఈ మేరకు ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీచేసింది. దీంతో సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్, మంత్లీ ఇన్‌కమ్ సేవింగ్స్‌స్కీమ్, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్, కిసాన్ వికాస్‌పత్ర, అన్ని పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్లు, సుకన్య సమృద్ధి యోజన పథకాలపై వడ్డీరేట్లు పెరిగాయి. గత 9 నెలల్లో చిన్న మొత్తాల పొదుపు పథకాలపై వడ్డీరేట్లను కేంద్రం పెంచడం ఇది మూడోసారి. ప్రస్తుతం వీటి వడ్డీరేట్లు 4శాతం నుంచి 8.2శాతం మధ్య ఉన్నాయి. అయితే పోస్టాఫీస్ సేవింగ్స్ ఖాతా, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌ల వడ్డీరేటులో ఎటువంటి మార్పు లేదు. అదే యేడాది పోస్ట్ ఆఫీస్ టైమ్ డిపాజిట్‌పై వడ్డీరేటును 6.6 శాతం నుంచి 6.8శాతానికి, 2యేళ్ల పోస్ట్ ఆఫీస్ టైమ్ డిపాజిట్‌పై వడ్డీని 6.8శాతం నుంచి 6.9శాతం శాతానికి పెంచారు. మూడేళ్లకు 7శాతం, ఐదేళ్లకు 7.5శాతం, 5యేళ్ల రికరింగ్ డిపాజిట్‌కు 6.2 శాతం, సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్‌కు అధికంగా 8.2శాతం, మంత్లీ ఇన్‌కమ్ సేవింగ్స్ స్కీమ్‌కు 7.4శాతం, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్‌కు 7.7శాతం, కిసాన్ వికాస్ పత్రకు 7.5 శాతం, సుకన్య సమృద్ధి యోజన పథకానికి 8శాతం వడ్డీ అమలవుతుంది.




కాగా ప్రభుత్వం త్రైమాసిక ప్రాతిపదికన చిన్న మొత్తాల పొదుపు పథకాలపై వడ్డీరేట్లను సవరిస్తుందనే విషయం విదితమే.

# మొహాలీమ్యాచ్‌కు వర్షం అంతరాయం

## డక్‌వర్త్‌లూయిస్ పద్ధతిలో పంజాబ్ జట్టు విజయం



**మొహాలి:** ఐపిఎల్‌సీజన్‌లో రెండో మ్యాచ్‌లో పంజాబ్‌కింగ్స్ బోణీ కొట్టింది. కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తోజరిగిన మ్యాచ్‌లో పంజాబ్ డక్‌వర్త్ లూయిస్ ప్రకారం ఏడు పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన కోల్‌కత్తా నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్లనష్టానికి 191 పరుగుల భారీ స్కోరుచేసింది. ఈ భారీ లక్ష్యఛేదనలో కోల్‌కత్తా తడబడింది. 16 ఓవర్లకు ఏడు వికెట్లు నష్టపోయి 146 పరుగులుచేసింది. తర్వాత భారీ వర్షం కురవడంతో ఆటను నిలిపివేసారు. తిరిగి మ్యాచ్‌నిర్వహణ సాధ్యం కాకపోవడంతో డక్‌వర్త్‌లూయిస్ పద్ధతిలో పంజాబ్‌ను విజేతగా ప్రకటించారు.

192 పరుగుల లక్ష్యంతోబరిలోకి దిగిన కోల్‌కత్తాకు ఇన్నింగ్స్ రెండో ఓవర్‌లోనే భారీ షాక్ తగిలింది. అర్ష్‌దీప్‌బౌలింగ్‌లో మన్‌దీప్‌సింగ్ రెండు, అనుకుల్‌రాయ్ నాలుగుపరుగులకే ఔట్ అయ్యారు. నిలకడగా ఆడుతున్న రెహ్మానుల్లా 22ను నాథన్ ఎల్లిస్ క్లీన్‌బౌల్డ్‌చేసాడు. ఆంద్రూ రస్సెల్ 19 బంతుల్లో 35 పరుగులుచేయగా వెంకటేశ్ అయ్యర్ 34పరుగులుచేసాడు. నితీష్‌రాణా 24 పరుగులతో స్కోరును ముందుకు నడిపారు. పంజాబ్‌బౌలర్లలో అర్ష్‌దీప్‌సింగ్ మూడు, సామ్‌కరన్, నాథన్ ఎల్లిస్, సికిందర్‌రజా, రాహుల్‌చాహర్‌లు తలో వికెట్ తీసారు.

తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌చేసినపంజాబ్ జట్టులో భానుక రాజపక్స 50 పరుగులుచేసాడు. 32 బంతుల్లో ఐదుఫోర్లు, రెండు సిక్స్‌లు కూడా రాబట్టాడు. శిఖర్‌ధావన్ 29 బంతుల్లో ఆరుఫోర్లతో 40 పరుగులుచేసి రాణించారు. జితేశ్‌శర్మ 21, ప్రభ్‌సిమ్రాన్‌సింగ్ 23 పరుగులతో పర్వాలేదనిపించారు. చివరిలో శామ్‌కరన్17 బంతుల్లో 26 పరుగులుచేసారు. షారూక్‌ఖాన్ 11పరుగులతో పర్వాలేదనిపించాడు. కోల్‌కత్తా బౌలర్లలో టిమ్‌సౌథీ రెండు వికెట్లు తీస్తే ఉమేష్‌యాదవ్, వరుణ్‌చక్రవర్తి, సునీల్‌నరైన్ తలో వికెట్‌తీసారు.



## కోహ్లీ రికార్డు సమంచేసిన గబ్బర్

**మొహాలి:** ఐపిఎల్ 16వసీజన్‌లో రెండో మ్యాచ్‌గా జరిగిన పంజాబ్‌కింగ్స్ వర్సస్ కెకెఆర్ మ్యాచ్‌లో పంజాబ్‌కింగ్స్ కెప్టెన్ శిఖర్‌ధావన్ ఆకట్టుకున్నాడు. 40 పరుగులతో ధావన్ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. పంజాబ్ 191 పరుగుల భారీ స్కోరుచేయడంలో తన వంతుపాత్రపోషించాడు. భానుక రాజపక్సతో కలిసి రెండో వికెట్‌కు 86 పరుగులు జోడించాడు. ఈనేపథ్యంలో శిఖర్‌ధావన్ తన పేరిట అరుదైన రికార్డును లిఖించుకున్నాడు. ఐపిఎల్ చరిత్రలో అత్యధికసార్లు 50 ప్లస్ భాగస్వామ్యాలుసాధించిన క్రికెటర్‌గా ధావన్‌నిలిచాడు. ఐపిఎల్‌లో ధావన్‌కు ఇది 94వ అర్ధశతకం భాగస్వామ్యం. ఈ క్రమంలో కోహ్లీరికార్డును ధావన్ సమంచేసాడు. ఆర్సీబీ తరపున కోహ్లీకూడా 94 అర్ధశతక భాగస్వామ్యాలు అందించాడు. ఇక అత్యధిక 50 ప్లస్ భాగస్వామ్యాయలలో ఈ ఇద్దరు తొలిరెండు స్థానాల్లో ఉంటే మూడోస్థానంలో సురేష్‌రైనా 83 అర్ధశతక భాగస్వామ్యాలు తెచ్చాడు. డేవిడ్‌వార్నర్ 82.50ప్లస్ భాగస్వామ్యంతో నాలుగోస్థానంలో ఉన్నాడు. ఇక 29 బంతుల్లో 40 పరుగులుచేసి ధావన్ ఇన్నింగ్స్‌లో ఆరుఫోర్లున్నాయి.

## ఇంపాక్ట్ ప్లేయర్‌పై అవగాహన నిల్!



**మొహాలి:** ఐపిఎల్ సీజన్‌నుంచే బిసిసిఐ కొత్తగాప్రవేశపెట్టిన ఇంపాక్ట్‌ప్లేయర్‌నిబంధనను అర్థంచేసుకోవడంలో రెండు జట్లు విఫలం అయ్యాయి. మొహాలి మ్యాచ్‌లో కోల్‌కత్తా నైట్‌రైడర్స్, పంజాబ్‌కింగ్స్ జట్లకు ఈ నిబంధన అర్థంకాలేదు. ఈ మ్యాచ్‌లో ఆడే ప్లేయింగ్ 11తో పాటు ఐదుగురు ప్రత్యామ్నాయ ప్లేయర్ల జాబితానుకూడా రెండుజట్ల కెప్టెన్లు అందచేసారు. ఇక్కడే పంజాబ్, కోల్‌కత్తా జట్లు తప్పు చేసాయి. ఇంపాక్ట్‌ప్లేయర్ పేరు కచ్చితంగా ఈ జాబితాలో ఉండాలి. విదేశీ ప్లేయర్‌ఉన్నా ఆతడిని ఇంపాక్ట్‌ప్లేయర్‌గా తీసుకునే వీల్లేదు. ఈ విషయం మరిచిన కోల్‌కత్తా,పంజాబ్‌జట్లు ప్లేయింగ్ 11లో నలుగురు విదేశీ ప్లేయర్లను తీసుకున్నప్పటికీ ఐదురు జాబితాలో ఓ విదేశీ ప్లేయర్‌ను చేర్చాయి. దాంతో ఇరుజట్లు ఆ విదేశీ ప్లేయర్‌నే ఇంపాక్ట్‌గా తీసుకోడానికి ఛాన్స్‌లేకుండా పోయింది. కోల్‌కత్తా తుదిజట్టులోకి రహ్మతుల్లా గుర్బాజ్, ఆండ్రీ రసెల్, సునీల్‌ణరైన్, టిమ్‌సౌథీ రూపంలో విదేశీ ప్లేయర్లున్నారు. అయినా ఇంపాక్ట్‌ప్లేయర్‌గా తీసుకునే ఛాన్స్ లిస్టులో డేవిడ్ వైస్‌ని చేర్చింది. అలాగే పంజాబ్‌జట్టు కూడా భానుక రాజపక్సె, సికందర్‌రజా, శామ్‌కరన్; నాథన్ ఎలిస్ రూపంలో నలుగురు విదేశీ ప్లేయర్లకు చోటిచ్చింది. అలాగే ఐదుగురు సబ్‌స్టిట్యూట్ జాబితాలో మాథ్యూ షార్ట్‌నిచేర్చింది. దాంతో డేవిడ్‌వైస్, మాథ్యూషార్ట్‌ను ఇంపాక్ట్‌ప్లేయర్‌గా తీసుకునే ఛాన్స్ రెండుజట్లు కోల్పోయాయి. ఇంపాక్ట్‌ప్లేయర్ రూపంలో విదేశీ ఆటగాడి స్థానంలోమరో విదేశీ క్రికెటర్‌ను తీసుకోడానికి వీల్లేదు. ఇకవేళ తీసుకుంటే అప్పుడు ఐదుగురు విదేశీ ప్లేయర్లని ఆడించినట్లు అవుతుంది. ఇది ఐపిఎల్ బేసిక్‌రూల్‌కు విరుద్ధం.



## 15 యేళ్లనాటి దూకుడు ఇప్పుడు ఉంటుందా?

### ధోనీ పట్ల విషప్రచారం అన్న కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్

**ముంబయి:** ఐపిఎల్ సీజన్‌ను చెన్నై ఓటమితో షురూచేసింది. మ్యాచ్‌లో కెప్టెన్‌ధోనీ బ్యాటింగ్‌లో దూకుడుగా ఉన్నప్పటికీ కీపింగ్‌లో గతంలో వేగం కొంత తగ్గిందన్న ప్రచారం వెలుగులోకి రావడంతో సీఎస్కేకోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ స్పందించాడు. 15 ఏళ్లకిందట ఉన్న సత్తా ఇప్పటికీ కొనసాగదు కదా అంటూ ధోనీ నిరంతరం ఆడుతూనే ఉంటాడు. అయితే ఆతడిలో వేగం లేదనే వార్తలు ఎక్కడినుంచి వస్తున్నాయో అర్థం కావడంలేదు 15 ఏళ్లకిందట ఉన్న దూకుడు ఇప్పుడు ఎలా ఉంటుందని ప్రశ్నించాడు. ఈసీజన్‌ప్రారంభానికి ముందు వరకూ మోకాలి నొప్పితో భాధపడ్డాడు. కానీ ఈ మ్యాచ్‌లో కాలు తిమ్మిరి ఎక్కింది. మోకాలు నొప్పికాదు. ఆతడు 15 ఏళ్లకిందట ఎంత వేగంగా ఉన్నాడో ఇప్పుడు కూడా అలాగే ఉండడం కష్టమే. అయితే ఇప్పటికీ ధోనీ గొప్ప లీడర్, బ్యాటింగ్‌లో తన దూకుడు చూపించాడు. తనపరిస్థితిపై ఆతడికి ఒక అవగాహన ఉంటుంది. మైదానంలో చాలా కీలకమైన ఆటగాడు. అతడొక దిగ్గజ క్రికెటర్ కాదని ఎవరైనా చెప్పగలరా అని ఫ్లెమింగ్ ఎదురుప్రశ్నలువేసాడు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.